తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కడప fb.com/vaartha
PUBLISHED FROM KADAPA, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 204, పేజీలు : 8+4 వెల : 6.50

తాజాలిక్ గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

మహాపంచాయత్‌పై ఢిల్లీ పోలీసులు ఉక్కుపాదం 5లో
బిజెపి ముందు తలవంచబోను: సిసోడియా

# పోల'వరం'ఇవ్వండి

●ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సహకరించండి ●ఖర్చు చేసిన రూ. 900 కోట్ల నిధులు రీయింబర్స్ చేయండి ●రిసోర్స్ గ్యాప్ కింద రావాల్సిన రూ. 32,625.25 కోట్లు మంజూరు చేయండి ●తెలంగాణ డిస్కంల నుంచి రావాల్సిన రూ. 6,756 కోట్లు బకాయిలు చెల్లించాలి ●ప్రత్యేక హోదాతో సహా ఎపికి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి ●ప్రధానికి వినతిపత్రం ఇచ్చిన సిఎం జగన్


సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు22 ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రం పోలవరం ప్రాజెక్ట్ సత్వర నిర్మాణానికి ఏపీ ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా సహకరించాలని, రీఎంబర్ నిధులను వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీని కోరారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి తీవ్రంగా దెబ్బతిందని, ఆ ప్రభావం నుంచి రాష్ట్రం ఇంకా కొలుకోలేదని ప్రధానికి సిఎం జగన్ వివరించారు. విభజన వలన ఏపీకి కలిగిన నష్టాన్ని, రాష్ట్రం ఆయా రంగాల్లో ఎదుర్కోంటున్న ఇబ్బందులను ఆయన ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు. ఎపికి ప్రత్యేక హోదాఇవ్వడం ద్వారా రాష్ట్ర అభ్యున్నతికి సహకరించాలన్నారు. అనేక సమస్యలకు ప్రత్యేక హోదా శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. సోమవారం ఉదయం సిఎం జగన్ ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు. ప్రధానితో ఆయన పోలవరం, రీసోర్స్ గ్యాప్ కింద నిధులు, విభజన హామీలు, ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై ప్రధానితో చర్చలో సిఎం జగన్ ప్రస్తావించారు. ఈ సందర్భంలో సిఎం జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్రంలో పరిష్కరించాల్సిన అంశాలు, సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేసారు. ఈ వినతి పత్రం ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ. 2900కోట్లు ఖర్చు చేసామని, వాటిని రీయింబర్స్ చేయమని సిఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని ≫2


సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కె సింగ్‌ను కలుసుకుని జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

# తెలంగాణ బకాయిలు ఇప్పించేందుకు కృషి

## సిఎం జగన్‌కు హామీ ఇచ్చిన కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన కరెంటు బకాయిల విషయంలో సమస్యను పరిష్కరించే దిశలో స్పందిస్తామని కేంద్ర విద్యుత్తు శాఖా మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేసారు. ఢిల్లీ పర్యటనల్లో ఉన్న సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో బేటి అనంతరం కేంద్ర విద్యుత్తుశాఖా మంత్రి ఆర్కేసింగ్‌ను కలుసుకున్నారు. ప్రధాని దృష్టిలో పెట్టినట్లుగానే తెలంగాణా డిస్కంల నుంచి ఏపీకి రావాల్సిన రూ. ఆరువేల కోట్లకుపైగా బకాయిల గురించి వివరించారు. తెలంగాణా పెద్ద ఎత్తున బకాయిలను చెల్లించాల్సిన ఉన్నందున కేంద్రం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ కేంద్రమంత్రి ఆర్కే సింగ్‌ను కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి లేవనెత్తిన అంశాన్ని పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం ఈ అంశం సోలిసిటర్ జనరల్ దగ్గర ఉందని కేంద్రమంత్రి సింగ్ ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు. త్వరలోనే ఈ అంశంపై ఒక నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ నిచ్చారు. చట్ట ప్రకారం ప్రాథమికంగా ఎవరు బకాయిలు చెల్లించాలనే దానిని పరిష్కారం చేస్తామన్నారు. పవర్ ఎక్స్ఛేంజ్‌లలో కొనుగోళ్ళు బకాయిలపై రాష్ట్రం చెల్లించిన బకాయిలను గురించి సీఎం జగన్ కేంద్రమంత్రికి వివరించారు. చెల్లింపులు చేసిన వారికి కేంద్రం ప్రకటించిన నిషేదం వర్తించదని కేంద్రమంత్రి ఆర్కేసింగ్ తెలిపారు. బకాయిలు చెల్లించని రాష్ట్రాలపై విద్యుత్తు కొనుగోలు చేసే అవకాశాన్ని కోల్పోతారని, ఇందుకు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు 75రోజులు గడువు ఇచ్చినట్లు తెలిపారు. విద్యుత్తు సమస్యల విషయంలో ఏపీకి కేంద్ర సహకారం అన్ని వేళలా ఉంటుందని ఆయన స్పష్టం చేసారు.

# బ్యాగ్‌ల మోత తగ్గినట్లే!

## స్కూలు పిల్లలకు విద్యాశాఖ వరం!

## అమల్లోకి స్కూల్ బ్యాగ్ పాలసీ-2020

## పుస్తకాల బరువు గరిష్టంగా 4.732 కిలోలు



**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఇక నుంచి స్కూల్ పిల్లలకు బ్యాగ్‌ల బరువు తగ్గనుందా అంటే...! అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రతి రోజూ పాఠశాలకు పుస్తకాలన్నీ మోసుకెళ్లే పద్ధతికి పాలన విద్యాశాఖ స్వస్తి పలకనుంది. ఏరోజుకారోజు సబ్జెక్టుల వారీగా అవసరమైన పుస్తకాలు మాత్రమే విద్యార్థులు తెచ్చుకునే విధానం స్కూల్ బ్యాగ్ పాలసీ-2020 అమలుకు ఏపి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ విద్యా విధానం, మానవ వనరుల మంత్రిత్వ శాఖ సుచనలకు అనుగుణంగా పిల్లల స్కూల్ బ్యాగ్ ఎంత బరువు ఉండాలి అనే దానిపై నిబంధనలు రూపొందించారు.
తాజా నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల...వీలైనంత మేర పుస్తకాల బరువు తగ్గించేలా, టైం టేబుల్ తయారు చేసుకోవాలి. అదే విధంగా పిల్లలకు చదువు చెప్పే గంటల నిడివి తగ్గించి, సులభరీతిలో పాఠ్యాంశాలు నేర్చుకోనేలా ఎక్స్‌పీరియన్సియల్ లెర్నింగ్ అమలు చేయాలి. పుస్తకాలతో అవసరం లేకుండా అందుబాటులో ఉండే మెటీరియల్‌తోనే ప్రాజెక్టు వర్కులు చేయించాలి. ఒకటి, రెండు తరగతులకు అసలు హోం వర్క్ ఇవ్వకూడదు. 3,4,5 తరగతుల పిల్లలకు నేరుగా వర్క్‌బుక్స్‌లోనే హోం వర్క్‌రాసి, స్కూల్లోనే టీచర్స్‌కి ఇవ్వాలి. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు కూడా ఇదే విధంగా అమలు చేయాలి. విద్యార్థులకు రోజువారీ నిర్దేశించిన సబ్జెక్టులకు మాత్రమే హోం వర్క్ ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు రోజూ ఒక గణిత పుస్తకం, ఇతర సబ్జెక్టుల్లో ఏదో ఒక పుస్తకం మాత్రమే తెచ్చుకునే విధానం అమలు చేయాలి. టీచర్లు ఏ సబ్జెక్టు బోధిస్తారో ముందుగానే నిర్ణయించి, విద్యార్థులు ఆ రోజు అదే పుస్తకాలు తెచ్చుకునేవిధంగా అలవాటు చేయాలి. విద్యార్థులు పాఠశాలలకు సెమిస్టర్ల వారీగానే పుస్తకాలు తెచ్చుకోవాలి.
వీలైతే వర్క్ బుక్స్, అసైన్మెంట్స్, డిక్షనరీలు, రిఫరెన్స్ బుక్స్, ప్రాక్టీస్ మెటీరియల్ స్కూల్స్‌లోనే ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ మార్గదర్శకాలు రూపొందించింది. విద్యార్థుల నోట్ బుక్స్ రాసే విధానంలో కూడా మార్పులు చేసింది. 1 నుంచి 5వ తరగతి పిల్లలకు కేవలం 4 షార్ట్ నోట్ బుక్స్, 6 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు 7 లాంగ్ నోట్ బుక్స్ మాత్రమే ఉండాలని నిర్దేశించింది. అంటే 1 నుంచి 5వ తరగతి వరకు 1.4 కేజీ-1.7 కేజీలు, 6,7 తరగతులకు 2.5 కేజీలు, 8 నుంచి 10 తరగతుల పుస్తకాలు కేవలం 3.9 నుంచి 4.7 కేజీల బరువు మాత్రమే ఉండాలని మార్గదర్శకాలు చేసింది. స్కూల్ బ్యాగ్ పాలసీ అమలు తీరు, సాధ్యా సాధ్యాలు ఎలా ఉన్నా, ఈ విధానం ప్రకారం ఒక్కో విద్యార్థికి పుస్తకాల మోత సుమారు 10 కిలోల పై చిలుకు బరువు తగ్గే అవకాశం మాత్రం ఖచ్చితంగా ఉందన్న మాట.


# 29న కేబినెట్ భేటీ

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం ఈ నెల29వ తేదిన జరుగనున్నది. సచివాలయంలోని మంత్రి మండలి సమావేశ ప్రాంగణంలో జరిగేఈ మిటింగ్‌కు సిఎం జగన్ అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో పలు కీలకంశాలు ప్రతిపాదనకు రానున్నాయి. మహిళా పోలీసుల విధి, విధానాలతో సహా ప్రభుత్వం భవిష్యత్తులో అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలపై మంత్రిమండలి చర్చించనున్నది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

# అనంతబాబుకు 3 రోజులు తాత్కాలిక బెయిలు మంజూరు

**రాజమహేంద్రవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** దళిత యువకుడిని అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీచేసిన అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు మూడో బెయిల్ అప్లికేషన్ పెండింగ్‌లో ఉంది. అయితే అతని తల్లి మృతిచెందడంతో ఆమె దహన సంస్కారాలు చెయ్యడానికి తనకు మధ్యస్థ బెయిల్ ఇవ్వాలని కోరుతూ చేసిన పిటీషన్‌పై సోమవారం వాదప్రతివాదనలు జరిగాయి. ముద్దాయి తరుపున రెండు వారాల పాటు మధ్యస్థ బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. బాధితుల తరుపున ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు వాదించారు. రెండు వారాల పాటు ముద్దాయికి మధ్యస్థ బెయిల్ ఇస్తే బాధిత ≫2

## కరోనా సమాచారం



| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 60.12 కోట్లు |
| మరణాలు-64.72 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 9531 |
| మరణాలు - 36 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 345 |
| మృతులు -0 |

# టెన్త్ పరీక్షల్లో ఇక ఆరు పేపర్లు

## పరీక్ష విధానంలో కీలక మార్పులు చేసిన సర్కార్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పబ్లిక్ పరీక్షా విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. పదో తరగతి పరీక్షల్లో ఇక మీదట ఆరు పేపర్లు మాత్రమే నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.
2022-23 విద్యాసంవత్సరం(నడుస్తున్న విద్యాసంవత్సరం) నుంచే ఈ విధానాన్ని అమలు చేయాలని నిశ్చయించింది. ఆ మేరకు ఏపీ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఉత్తర్వులు జారీచేసారు. గతంలో టెన్త్‌పబ్లిక్ పరీక్షల్లో 11 పేపర్లు ఉండగా కోవిడ్ సంక్షోభ పరిస్థితులు కారణంగా ఏడు పేపర్లకు రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. సిబిఎస్ఇ సిలబస్‌కు అనుగుణంగా ఆరు సబ్జెక్టులకు ఆరు పేపర్లు మాత్రమే ఉండేలా ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్‌ను కలిపి ఒకే పేపరుగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏడాది పొడవునా వివిధ పరీక్షలు నిర్వహిస్తుండడంతో 11 పరీక్షలు అవసరంలేని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# గన్నవరం ఎమ్మెల్యే వంశీకి హైకోర్టు నోటీసులు

## గనుల అక్రమ తవ్వకాల వివాదం

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** గనుల అక్రమ తవ్వకాల ఆరోపణలపై గన్నవరం శాసన సభ్యుడు వల్లభనేని వంశీకి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వంశీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గనులశాఖ అధికారులకు హైకోర్టు నోటీసుల జారీ చేసింది. గనుల అక్రమ తవ్వకాల ఆరోపణలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సందర్భంలో హైకోర్టు ఈ నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణను ఎనిమిది వారాలకు వాయిదా వేసింది. గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలోని శ్రీబ్రహ్మయ్య లింగేశ్వర స్వామి దేవాలయం, బ్రహ్మలింగయ్య చెరువు పరిసరాల్లో గనుల అక్రమ తవ్వకాలు, ≫2





సోమవారం న్యూఢిల్లీలో సిల్క్‌మార్క్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీమతి దర్శన విక్రమ్

# పోల'వరం' ఇవ్వండి

>> కోరారు. 2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వాత పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకో లేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగేషన్ కాంపోనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మినహా యించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్-90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న కొద్ది నిర్మాణ వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. మంచినీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏజాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకా కుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబం ధించిన రూ.2900 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరుచేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నానని వినతిపత్రంలో సిఎం జగన్ కోరారు. టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ నిర్ధారించిన ప్రాజెక్ట్ వ్యయం రూ.55,548కోట్లు ఆమోదం తెలపాలని కోరారు. ఇప్పటి వరకు చేసిన పనులకు రీఎంబర్స్ మెంట్ నిధులు 15రోజుల్లో ఇవ్వాలని కోరారు. రిసోర్స్ గ్యాప్‌కింద ఎపికిరావాల్సి నరూ.32, 625.25కోట్లు మంజూరు చేయాలని ప్రధానికి అందజేసిన విజ్ఞాపనపత్రంలో సిఎం జగన్ కోరారు. రాష్ట్ర ఆర్థిక, సామాజిక పరిస్థితులపై చర్చించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అందాల్సిన అనేక ప్రయో జనాలు, అంశాలను వివరించారు. ఈ సందర్భంలో సిఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకి రాష్ట్ర విభ జన సమయంలో 58శాతం జనభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరిం చారు. 2015-16లో తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ., 15,454ఉంటే, ఎపీకి రూ.8,979 మాత్రమే ఉందన్నారు. తమ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు. రాష్ట్రంలో అనేక పెండింగ్ సమ స్యలు పరిష్కరించాలని కోరారు. అవశేష ఆంధ్ర ప్రదేశ్‌కు రెవిన్యూలోటును పూడుస్తామంటూ అప్పటి ప్రధానమంత్రి ఫిబ్రవరి 20, 2014న రాజ్యసభలో ప్రకటన చేశారు. రాష్ట్ర విభజన జరిగే తేదీ నాటికి, 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలుతేదీకి మధ్యనున్న రిసోర్స్‌గ్యాప్‌ను 2014-15 కేంద్ర బడ్జెట్ ద్వారా భర్తీ చేస్తామని పేర్కొ న్నారు. 2014 జూన్ నుంచి మార్చి 31, 2015 వరకు ఉన్న రీసోర్స్ గ్యాప్ మొత్తం రూ.16,078. 76 కోట్లని కాగ్ నిర్ధారించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రామాణిక వ్యయం (స్టాండర్డడైజ్డ్ ఎక్స్‌పెండేచర్) పేరిట కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. రీసోర్స్ గ్యాప్‌ను కేవలం రూ.4,117.89 కోట్లకు పరిమితం చేసింది. దీంతో నిధుల కొరత వల్ల 2014-15 ఆర్థిక సంవత్సరంలో చాలా బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేక పోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, పిఆర్సీ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేక పోయింది. 2014-15లో చెల్లించాల్సిన బిల్లులను, ఇతర బకాయిలను పరిగణలోకి తీసుకుంటే రెవిన్యూ లోటు రూ.22,948.76 కోట్లకు చేరింది. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది కేవలం రూ.4,117.89 కోట్లు మాత్రమే చాలా కాలంగా పెండిగులో ఉన్న మిగలిన రూ.18,830.87 కోట్లు చెల్లించి రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతు న్నాను.. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2,2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. దీనికోసం రూ.6,756 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తిం చాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరా లను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్‌సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులను చెల్లిం చేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడ తాయి. ఎనిమిదేళ్లుగా వున్న ఈ సమస్యను పరిష్క రించాలని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల గుర్తింపులో హేతుబద్దత లేని విధానంవల్ల రాష్ట్ర తీవ్ర సమస్యలను ఎదుర్కొం టోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతంమంది, పట్టణ ప్రాంతా ల్లోని జనాభాలో 41శాతంమంది లబ్దిదారులు ఉన్నారు. కాకపోతే దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గణాంకాలను చూస్తే జాతీయ స్థాయిలో సగటు లబ్దిదారుల్లో గ్రామీణ ప్రాంత జనాభాలో 75శాతంమంది, పట్టణ ప్రాంత జనా భాలో 50 శాతం మంది లబ్దిదారులు ఉన్నారు. ఆర్థికంగా గణనీయ ప్రగతి సాధించిన మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పిడిఎస్ లబ్దిదారులు ఏపిలోకన్నా కనీసం 10శాతం ఎక్కువగా ఉన్నారు. అర్హత ఉన్న చాలా మంది జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కవర్ కావడం లేదు. అదనంగా 56లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే పిడిఎస్ ద్వారా అందిస్తోంది. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిపై సమగ్రమైన పరిశీలన జరిపి ఆ మేరకు ఎక్కువ మంది లబ్ధిదారులు కవర్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయమై కేంద్ర ఆహారం, వినియోగదారుల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకే కొన్ని ప్రతిపాదనలు పంపింది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరిస్తున్న ఆహార ధాన్యాల్లో కేవలం 90శాతం మాత్రమే కేటాయి స్తున్నారు. ఏపిలో లబ్దిదారులను విస్తృత పరిస్తే అదనంగా చేయాల్సినకేటాయింపులు కేవలం 0.77 లక్షల టన్నులు మాత్రమే. దీనివల్ల గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకాలతో పాటుగా కేటాయింపులు ఉంటాయి. ఈ విషయంలో మీరు జోక్యం చేసు కుని తగిన కేటాయింపులుచేయాలని కోరుతున్నాం. 2019-20 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఆర్థిక ప్రగతి మందగించింది. దీని వల్ల కేంద్రం నుంచి రావాల్సిన పన్నుల ఆదాయం తగ్గుతూ వస్తోంది. గత 2 దశాబ్దాల్లో కేంద్రం నుంచి వచ్చే పన్నుల ఆదాయంలో అతి తక్కువ నమోదైంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో కోవిడ్ కారణంగా పరిస్థితి మరింత దుర్లభంగా మారింది. ప్రపంచంలో ఆదా యాలు గణనీయంగా పడిపోయాయి. ప్రజల ఆరో గ్యాలను కాపాడేందుకు విపరీతంగా ఖర్చు చేయా ల్సినపరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేటు పెట్టు బడులు, వారు పెట్టే ఖర్చులు తగ్గాయి. ప్రభుత్వాలే వ్యయం చేయాల్సి వచ్చింది. దీంతో ఆర్థిక ప్రగతి పరిమితమైంది.

2019-2020 ఆర్థిక మందగమనం కూడా ఏపిపై ప్రభావం చూపింది. కోవిడ్ సమయంలో రాష్ట్రానికి భారీగా ఆదాయపరంగా నష్టం ఏర్పడింది. అంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రత్యక్ష నగదు బదలీ పథ కాల (డిబిటి) ద్వారానే జీవనోపాధి కోల్పోయిన ప్రజలను ఆదుకోగలమని రాష్ట్ర ప్రభుత్వం విశ్వసిం చింది. ప్రజల చేతిలో నేరుగా డబ్బు పెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతం కావడమే కాదు, ఎలాంటి అవినీతి, పక్షపాతం లేకుండా పారదర్శక పద్దతిలో అత్యంత సంక్షోభ సమయంలో ప్రజలను ఆదుకుంది. దీంతోపాటు రాష్ట్ర భవిష్యత్తును ఉజ్వ లంగా మార్చగల వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో వివిధ కార్యక్ర మాలు, మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులు కుంటుపడకుండా గట్టిగా అమలుచేశాం. 2021-22 కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రకారం గరిష్ట రుణ పరిమితిని రూ.42,472 కోట్లుగా నిర్ధారించారు. తదుపరి కేంద్ర ఆర్థిక శాఖ దీన్ని రూ.17,923.24 కోట్లకు తగ్గిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అధిక అప్పులను పరిగణలోకి తీసుకొని ఆ మేరకు నిర్దేశించిన రుణపరిమితిని సర్దుబాటు చేసినట్లుగా పేర్కొంది.



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాద పూర్వకంగా కలుసుకుని జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం జగన్

# రాష్ట్రపతి ముర్ముతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రపతిగా ఎంపికై నందుకు ఆమెకు అభినందనలు తెలిపారు. ఉన్నత విద్యావంతురాలైన ముర్ము ఆదివాసి కులాల నుంచి దేశంలో అత్యున్నత పదవిని అలంకరించడం గర్వించదగిన అంశంగా ఈ సందర్భంగా రాష్ట్రపతిని సీఎం జగన్ కొనియాడారు. రాష్ట్రపతి ఎన్నికలో ఏపీలో అధికార వైకాంగ్రెస్ పార్టీ ద్రౌపది ముర్మూకు మద్దతును ఇచ్చి ంది. రాష్ట్రపతితో భేటీ సందర్భంలో సీఎం జగన్ ఆమెను ఏపీ ప్రభుత్వం తరపున సత్కరించారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని, మిఠాయిలు సమర్పించారు. దుశ్శాలువాతో సన్మా నించి, జ్ఞాపికను అందజేసారు. రాష్ట్రపతిని వీలువెంబడి రాష్ట్రంలో పర్యటించాలని సీఎం జగన్ కోరినట్లు సమాచారం. రాష్ట్రంలో పేదరిక నిర్మూ లన దిశలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం జగన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వివ రించినట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, మిధున్‌రెడ్డి సీఎం జగన్‌ను అనుసరించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్నారు. రాష్ట్రపతిని కలవడానికి ముందు సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కలుసుకున్నారు. ఆయన ఉప రాష్ట్రపతిని కలిసే అవకాశం ఉంది.


# ఎవరికి తెలుసు, నన్నుకూడా అరెస్టుచేస్తారేమో?

## గుజరాత్‌లో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**అహ్మదాబాద్, ఆగస్టు 22:** గుజరాత్ అసెంబ్లీ ఎన్ని కలు ఈ ఏడాది చివరిలో జరగనున్న వేళ అక్కడ తమ సత్తాచాటేందుకు ఆప్‌నేతలు పావులు ముమ్మ రంగా కదుపుతున్నారు. కొన్ని నెలలకాలంలోనే కేజ్రీవాల్ ఐదుసార్లు గుజరాత్‌పర్యటనకువెళ్లారు. ఇందులోభాగంగా సోమవారం గుజరాత్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కారు తమ పార్టీ నేతలమధ్య వ్యవహరిస్తున్న తీరును ఎండ గట్టారు. గుజరాత్‌లో 27 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి అహంకారంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు చూస్తుంటే నిరుత్సాహాన్ని కలిగిస్తు న్నాయన్నారు. సిసోడియా ప్రపంచంలోనే గొప్ప విద్యాశాఖ మంత్రి అని కొనియాడిన కేజ్రీవాల్ ఆయన ఫోటో న్యూయార్క్‌టైమ్స్‌లో ప్రచురితం అయిన అంశంప్రస్తావించారు. నాణ్యమైన విద్యను అందించే కేంద్రాలుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చి అద్భుతంచేసిన వ్యక్తిపై సిబిఐ దాడులు చేసింది. మూడునాలుగురోజుల్లో మనీశ్ సిసోడియా అరెస్టు కావచ్చని తెలుస్తోందని, ఎవరికి తెలుసు. గుజరాత్ ఎన్నికలకోసమే ఇదంతాచేస్తున్న కేంద్రం నన్నుఅరెస్టుచేసినా ఆశ్చర్యంలేదని వెల్లడించారు.

# ఎపికి ఒకే రాజధాని ఉండాలి: పవన్ కళ్యాణ్

**మంగళగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఏపికి ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ మూడేళ్ళుగా ఉద్యమం చేస్తున్న రాజధాని రైతులు సోమవారం మంగళగిరిలోని జనసేన కార్యా లయంలో జనసేనాని పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాజధానిగా అమరావతిని పరిరక్షించుకునేందుకు చేపట్టనున్న రెండో విడత పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని రైతులు ఆయనను కోరారు. దీంతో అక్కడికక్కడే స్పందించిన పవన్ కళ్యాణ్ రాజధాని రైతుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాజధాని రైతులు పాదయాత్రకు మద్దతుగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.



సెప్టెంబర్ 12నుంచి నవంబర్ 14వరకు అమరా వతి నుంచి అరసవిల్లి వరకు రాజధాని రైతులు రెంబోవిడత పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ యాత్రలో పాలుపంచుకోవాలని రైతులు పవన్‌ను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ అమరావతి అన్ని కులాల వారిదని పేర్కొన్నారు. ఉన్న సమస్యలను పరిష్కరించకుండా 3రాజధా నుల పేరిట కొత్త సమస్యను సృష్టించార న్నారు. రాజధాని రైతులకు సంపూర్ణ మద్దతు ఇస్తామన్న పవన్... రైతుల పాదయాత్రకు జనసేన మద్దతు ఉంటుందని ప్రకటించారు. రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలని, అది అమరావతే కావాలని కూడా పవన్ చెప్పారు.

# నోటీసులు

>> చిన్న తరహా ఖనిజాలు వెలికి తీయడాన్ని అడ్డుకోవాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. గన్నవరానికి చెందిన మాజీ సైనికుడు ముప్పనేని రవికుమార్ ఈ పిటిషన్‌ను కోర్టులో వేసారు. గన్నవరం శాసనసభ్యుడు వల్లభనేని వంశీ ఆదేశాల మేరకు వ్యాపారులు అన్నె లక్ష్మణరావు, ఓలుపల్లి మోహనరంగారావు, కె, శేషుకుమార్ గనుల అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారని పిర్యాదులో ఆరోపించారు. ఇందుకుగాను వారి నుంచి భారీ జరిమానా, సీనరేజీ రుసం వసూలు చేయాలని పిటిషనర్ కోరారు.

## వారం - వర్జ్యం

**23-8-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
ద్వాదశి పూర్తి; ఆరుద్ర ఉ.11-13
వర్జ్యం రా.12-31 ల 2-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# ఇక రంగంలోకి ప్రియాంక గాంధీ!

## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలు స్వయంగా పరిశీలిస్తానని వెల్లడి

## మునుగోడు ప్రచారానికి వచ్చే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను ఇక నుంచి ప్రియాంకగాంధీ నిశితంగా పర్యవేక్షించనున్నారు. ఢిల్లీకి ఆమె రాష్ట్ర కీలక నేతలను పిలిపించుకుని తెలంగాణ రాజకీయ పరిస్థితులు, మునుగోడు ఉప ఎన్నిక అంశాలపై ప్రధానంగా చర్చించారు. సోమవారంనాడు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్‌తో కలిసి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం మధుయాష్కీ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ప్రియాంకగాంధీ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని చెప్పినట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కూడా ఆమె పాల్గొంటారని, అయితే తేదీలు ఇంకా ఖరారు కాలేదన్నారు. ముందుగా అభ్యర్థి ఎంపిక మీద అధిష్ఠానం దృష్టి పెట్టిందన్నారు. నేతల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు మినహా విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు.

కాగా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే ఉండే విధంగా ఆయనతో చర్చించే బాధ్యతను సీనియర్ నేతలు దామోదర రాజనర్సింహ, మధు యాష్కీగౌడ్‌కు ఆమె అప్పగించారు. ఏఐసిసి నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరు కాకపోవటంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి, మాణిక్కం ఠాగూర్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో ప్రియాంకగాంధీ నేరుగా రంగంలోకి దిగారు.

# బెయిలు మంజూరు

>> కుటుంబానికి ప్రాణాపాయం ఉంటుందని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ కేసులో మరికొంతమంది ముద్దాయిలను గుర్తించాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. అతను అధికార పార్టీకి చెందిన నేత కాబట్టి మిగిలిన సాక్షాలను కూడా పక్కదోవ పట్టించే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. కనుక అతను బయట తిరగకుండా ఇంటిలోనే ఉండే విధంగా దహన సంస్కారాలు మాత్రమే బయటకు వెళ్లే విధంగా నిబంధనలో పెట్టాలని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా కాని బెదిరించడం ద్వారా ప్రలోభాలకు లోను చెయ్యడం ద్వారా సాక్షులను ప్రభావితం చెయ్యకుండా మధ్యస్థ బెయిల్ రూపేణా ఇచ్చిన స్వేచ్ఛను కాలరాయకుండా నిబంధనలతో కూడిన ఆదేశాలు ఇవ్వాలని కూడా వెల్లడించారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ కోర్టు సోమవారం 3 రోజుల పాటు ఈ రోజు నుంచి 25వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకూ మధ్యస్థ బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేలు రూపాయలు ఇద్దరు జామీను దారులతో కూడిన మెజిస్ట్రేట్ కోర్టులో పెట్టి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. నూతన వాహన యోగం.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

**సింహం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం:** శుభకార్యాలకు హాజరవుతారు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 864239
2nd Prize Rs.7000/- 03267
3rd Prize Rs.3500/-
18329 19222 31581 33263 39550
43697 46561 67781 69500 90217
4th Prize Rs.200/-
0151 0591 1220 1535 2409 2802 5097
5184 7582 9219
5th Prize Rs.100/-
1745 3346 5844 6487 7324 8326 8591
8993 9721 9860
6th Prize Rs.50/-
0017 1306 2555 3756 5345 6886 8848
0053 1410 2615 3842 5476 7029 8947
0054 1655 2739 4117 5482 7036 8953
0183 1725 2834 4324 6078 7054 9090
0211 1851 2915 4358 6191 7151 9231
0237 1860 2944 4631 6200 7240 9330
0255 2099 3115 4686 6234 7264 9601
0366 2104 3117 4713 6420 7411 9753
0478 2115 3140 4819 6474 7596 9802
0544 2172 3299 4976 6673 7689 9901
0577 2242 3350 5029 6756 7810
0687 2328 3372 5034 6783 7848
0867 2329 3453 5035 6795 7915
0902 2330 3560 5141 6829 8498
1241 2333 3601 5235 6838 8799

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 598721
2nd Prize Rs.7000/- 51583
3rd Prize Rs.3500/-
00803 01876 04787 05893 08355
17322 42082 59931 60999 83200
4th Prize Rs.200/-
0542 1938 2985 4199 4255 5165 5430
7172 8020 9459
5th Prize Rs.100/-
1110 1151 3778 4212 4702 5062 6218
6694 7237 9347
6th Prize Rs.50/-
0189 1993 3724 5294 6626 8056 9265
0355 2149 3769 5296 6679 8226 9511
0488 2206 3849 5312 6695 8365 9516
0534 2466 3896 5626 6772 8519 9629
0661 2720 4040 5656 7124 8563 9676
0748 2812 4154 5892 7130 8604 9728
0804 2817 4347 5919 7251 8630 9737
1195 2827 4402 5927 7339 8673 9793
1264 2890 4541 6146 7565 8835 9819
1396 3046 4607 6180 7596 8975 9982
1535 3215 4795 6308 7656 9043
1616 3218 4846 6399 7732 9084
1618 3234 5090 6470 7751 9140
1652 3554 5137 6506 7781 9173
1730 3639 5168 6532 7994 9234

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:22/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 411873
2nd Prize Rs.7000/- 65466
3rd Prize Rs.3500/-
12961 15581 17860 19922 36051
51106 54235 79704 83895 86850
4th Prize Rs.200/-
0875 3030 3198 3220 4793 5310 8202
8381 8499 9086
5th Prize Rs.100/-
0983 1116 2510 3163 5793 6233 6249
6597 9354 9861
6th Prize Rs.50/-
0056 1937 3472 4991 6127 7685 8978
0202 2154 3557 5035 6130 7731 9033
0266 2207 3583 5230 6248 7792 9067
0291 2249 3644 5349 6478 7891 9092
0512 2289 3789 5416 6834 7968 9156
0626 2403 3934 5425 7140 7980 9161
0751 2538 4219 5495 7158 7981 9294
1111 2771 4353 5566 7201 7991 9353
1129 2897 4370 5602 7224 8010 9389
1143 3022 4388 5666 7289 8061 9951
1151 3105 4415 5753 7326 8172
1161 3109 4530 5996 7404 8606
1417 3130 4614 6003 7468 8632
1507 3211 4626 6088 7543 8658
1520 3370 4735 6113 7647 8850

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 687395
2nd Prize Rs.7000/- 38973
3rd Prize Rs.3500/-
00148 05722 07222 14590 21732
37959 67391 84033 94045 97008
4th Prize Rs.200/-
0656 0978 1062 4235 4265 4300 5408
6005 6959 8107
5th Prize Rs.100/-
0462 1478 1821 3581 5146 7853 7857
7952 8423 8476
6th Prize Rs.50/-
0310 1974 3541 5868 7637 8701 9422
0311 2128 3804 6140 7963 8807 9466
0399 2422 3866 6257 8027 8820 9472
0723 2771 4026 6269 8075 8850 9545
0759 2834 4266 6344 8191 8898 9642
0811 2956 4430 6454 8222 8957 9693
0822 3113 4566 6486 8296 9001 9868
0888 3142 4629 6704 8467 9071 9948
0948 3147 4741 6789 8478 9129 9960
0996 3167 4782 6838 8517 9220 9974
1170 3215 4873 6916 8555 9232
1248 3234 5150 7168 8562 9279
1463 3340 5584 7238 8576 9281
1862 3369 5694 7555 8587 9301
1894 3526 5778 7581 8696 9372

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 284927
2nd Prize Rs.7000/- 89268
3rd Prize Rs.3500/-
44417 45778 76760 80591 84174
90191 91689 92210 92316 94279
4th Prize Rs.200/-
0715 2733 3036 3383 4652 7509 7957
8340 9229 9829
5th Prize Rs.100/-
2388 2415 2488 2755 5463 5898 7845
7923 8943 9351
6th Prize Rs.50/-
0086 1583 3146 4627 6345 7444 9380
0186 1840 3154 4633 6442 7483 9450
0230 1857 3175 4893 6611 7488 9554
0270 1885 3412 5109 6705 7497 9719
0280 1946 3474 5578 6744 7522 9800
0305 1973 3607 5660 6758 7530 9806
0390 2105 3721 5678 6786 7684 9824
0418 2197 3782 5693 7041 7703 9885
0470 2392 3969 5794 7132 7738 9919
0501 2397 4028 5834 7136 7879 9934
0743 2455 4078 5947 7147 8147
0873 2526 4126 6072 7193 8305
1207 2546 4314 6200 7259 8398
1387 2562 4353 6243 7318 8692
1431 2964 4482 6340 7392 8698

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 781648
2nd Prize Rs.7000/- 54522
3rd Prize Rs.3500/-
40894 49114 51199 52847 55707
72618 77835 93420 94851 95619
4th Prize Rs.200/-
1454 1654 3532 3569 5245 5761 5860
6278 7065 7094
5th Prize Rs.100/-
0347 0384 3707 4841 6314 6459 7274
9165 9566 9827
6th Prize Rs.50/-
0132 1593 2960 4934 6120 7702 9355
0158 1811 3019 5019 6170 7860 9356
0202 1941 3033 5204 6282 8092 9408
0217 1969 3279 5235 6346 8115 9534
0275 2085 3528 5249 6471 8194 9592
0397 2146 3576 5283 6554 8286 9635
0465 2422 3730 5346 6600 8305 9656
0584 2439 4220 5351 6667 8328 9803
0615 2523 4246 5358 6697 8334 9988
0823 2526 4248 5621 7152 8852 9989
0862 2652 4324 5768 7197 8942
0999 2747 4330 5790 7329 8949
1135 2806 4641 5919 7469 9141
1419 2866 4732 5974 7611 9195
1568 2940 4883 6034 7662 9231

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 421275
2nd Prize Rs.7000/- 43241
3rd Prize Rs.3500/-
07175 08512 17269 21190 26386
28427 59241 71296 82033 90071
4th Prize Rs.200/-
0763 2640 4110 4667 4672 4927 5301
5568 6600 9790
5th Prize Rs.100/-
0201 0517 3493 4064 4768 5226 5785
6639 9028 9537
6th Prize Rs.50/-
0228 1996 3522 4809 6590 7672 9167
0403 2254 3595 5040 6599 7863 9210
0624 2334 3619 5044 6733 7955 9325
0642 2465 3725 5084 6767 8006 9412
0842 2544 3824 5199 6919 8064 9431
0910 2548 4253 5218 7075 8085 9451
0917 2660 4316 5239 7291 8193 9467
1077 2754 4389 5315 7322 8233 9491
1364 2773 4443 5339 7328 8526 9558
1438 2776 4487 5340 7355 8558 9673
1460 2881 4513 5713 7492 8775
1480 3039 4612 6082 7503 8897
1485 3057 4669 6140 7521 8910
1609 3512 4670 6249 7531 8985
1712 3516 4715 6544 7608 9164

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 155883
2nd Prize Rs.7000/- 64337
3rd Prize Rs.3500/-
00083 02149 16990 23472 37734
49791 59579 63454 84944 98953
4th Prize Rs.200/-
0030 0534 0939 2343 2565 2627 5421
7679 8950 9404
5th Prize Rs.100/-
0675 3087 3708 3966 4141 4524 4721
5807 9254 9954
6th Prize Rs.50/-
0016 1291 2961 5144 6674 7617 9250
0059 1546 3088 5276 6739 7801 9252
0359 1568 3184 5446 6752 7840 9276
0432 1589 3239 5470 6889 7873 9313
0489 1661 3326 5519 6963 8012 9397
0526 1791 3449 5595 6965 8361 9450
0628 1926 3700 5767 7022 8392 9663
0638 1946 3842 5768 7159 8573 9759
0681 2035 3878 5780 7177 8763 9813
0721 2327 3969 6058 7226 8792 9922
0755 2342 4006 6376 7238 8803
0966 2470 4140 6440 7243 8840
1062 2559 4234 6505 7286 8848
1221 2701 4389 6506 7363 9033
1286 2804 4587 6524 7401 9227

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 533687
2nd Prize Rs.7000/- 28461
3rd Prize Rs.3500/-
01679 05761 42330 42685 44758
47358 66268 92312 92498 98190
4th Prize Rs.200/-
1848 2252 2644 3366 4041 4943 6102
6307 8842 9512
5th Prize Rs.100/-
1735 2520 3233 3459 5011 5246 5929
6762 7005 8983
6th Prize Rs.50/-
0051 1707 3544 5543 6487 7562 9353
0225 1730 3649 5696 6501 7672 9482
0259 1906 3721 5782 6574 7729 9604
0311 2016 3992 5835 6583 7842 9670
0869 2079 4015 5869 6613 8024 9685
0950 2113 4270 5898 6670 8029 9753
1053 2406 4460 5920 6735 8052 9802
1310 2491 4612 5972 6827 8352 9842
1401 2561 4689 6017 6910 8420 9859
1440 2616 4713 6171 6926 8610 9873
1486 2657 4928 6177 7115 8780
1600 2733 5077 6254 7218 8891
1606 2862 5196 6281 7370 8964
1655 2961 5409 6407 7430 9044
1684 3234 5484 6429 7460 9248

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 442570
2nd Prize Rs.7000/- 35475
3rd Prize Rs.3500/-
01201 16512 29323 33905 35292
40512 53149 71802 77674 81783
4th Prize Rs.200/-
0339 1093 2328 5717 5723 6005 7393
8439 8960 9220
5th Prize Rs.100/-
0243 1571 1583 2702 4943 5568 5850
7797 8233 8862
6th Prize Rs.50/-
0182 1614 3128 4562 5566 6805 8627
0321 1706 3239 4684 5684 6809 8691
0454 1727 3505 4723 5738 6819 8716
0531 2151 3545 4737 5739 6886 8936
0570 2186 3629 4890 5978 7022 9042
0639 2304 3782 4915 5981 7072 9071
0700 2306 3850 5103 6045 7410 9612
0767 2320 3889 5105 6126 7614 9715
0803 2440 3984 5233 6293 7758 9831
0811 2513 3992 5288 6368 8119 9878
0898 2604 4057 5304 6378 8221
1113 2679 4183 5325 6439 8330
1504 2867 4215 5327 6483 8416
1581 2969 4408 5387 6496 8450
1609 3026 4510 5476 6551 8512

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 583872
2nd Prize Rs.7000/- 61690
3rd Prize Rs.3500/-
15178 26785 37952 48261 48874
59411 61522 72644 83378 94338
4th Prize Rs.200/-
0327 1087 1673 1938 2952 3243 3362
5716 8427 9110
5th Prize Rs.100/-
0829 1632 2886 3502 3652 4160 4670
5232 5419 8509
6th Prize Rs.50/-
0028 1579 2917 4491 6262 7291 8788
0396 1630 2983 4521 6279 7354 8839
0540 1656 3275 4834 6351 7477 8877
0591 1674 3492 4845 6358 7572 8954
0604 1744 3645 4979 6454 7750 9338
0655 1932 3705 5285 6532 8000 9479
0906 1951 3814 5317 6617 8028 9500
0952 1954 3864 5485 6710 8078 9786
0983 2013 4061 5692 6849 8192 9792
1014 2372 4097 5715 6890 8216 9936
1031 2425 4261 5831 6902 8402
1260 2427 4288 5927 7018 8540
1425 2503 4431 5939 7153 8599
1525 2748 4432 6017 7221 8672
1534 2853 4490 6066 7239 8696

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 193493
2nd Prize Rs.7000/- 82679
3rd Prize Rs.3500/-
14613 36277 36531 47119 47985
58475 69546 71698 82342 93391
4th Prize Rs.200/-
0462 0959 1231 2409 4253 5114 6112
6538 8908 8929
5th Prize Rs.100/-
1802 2600 3534 3729 4756 7342 8121
8931 9097 9594
6th Prize Rs.50/-
0140 1723 3073 4645 5981 7164 8932
0183 1824 3181 4714 6134 7202 9004
0388 1955 3390 4795 6164 7275 9054
0734 2067 3531 4839 6187 7307 9262
0763 2146 3688 4905 6424 7611 9323
0837 2319 3705 4960 6428 7909 9535
0968 2351 3854 5021 6498 7939 9641
1096 2357 4018 5301 6678 8022 9682
1101 2517 4029 5437 6681 8159 9811
1130 2518 4156 5573 6710 8165 9881
1430 2564 4168 5590 6717 8368
1509 2714 4258 5603 6746 8435
1517 2922 4377 5676 6860 8517
1589 2950 4420 5692 6911 8848
1642 2964 4532 5909 7039 8922

# పోలవరం జాప్యానికి చంద్రబాబు తప్పిదమే కారణం

## కాఫర్ డ్యాం పూర్తికాకుండా డయాఫ్రంవాల్ నిర్మాణం ఎలా చేపట్టారు: మంత్రి అంబటి



ఏలూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతున్న జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, చిత్రంలో ఎంపి కోటగిరి, ఎమ్మెల్యే ఆళ్ళనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జాప్యానికి గత టిడిపి ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక తప్పిదమే కారణమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. ఏలూరులోని భూగర్భ జల వాటర్ ఆడిట్ శాఖ పరిధిలో రూ.2.15 కోట్లతో జాతీయ హైడ్రోలాజీ ప్రాజెక్టు నిర్మించిన జిల్లా డేటా కేంద్రాన్ని సోమవారం మంత్రి అంబటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది శంఖుస్థాపనకే పరిమితమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అసలు పనులు ప్రారంభించింది దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి అని అన్నారు. వృధాగా సముద్రంలోనికి పోతున్న గోదావరి జలాలను ఒడిసిపట్టి జలయజ్ఞం కార్యక్రమం ద్వారా ప్రతీ నీటి బొట్టును సాగు, త్రాగునీటికి ఉపయోగపడేలా కృషి చేశారన్నారు. అటువంటి వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు పనులను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసేందుకు చిత్తశుద్దితో కృషి చేస్తుందన్నారు. విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను గత ప్రభుత్వం తాను నిర్మించి 2018వ సంవత్సరంలోగా పోలవరం పూర్తి చేస్తానని ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని ఆయన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ప్రశ్నించారు.

కాఫర్ డ్యాం నిర్మాణం పూర్తి కాకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టడం గత ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక తప్పిదమని, అటువంటి తప్పిదం మేధావి అయిన చంద్రబాబు ఎందుకు చేశారనే దానికి సమాధానం చెప్పాలన్నారు. ఈ తప్పిద నిర్మాణాల కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బ తిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా డయాఫ్రం వాల్ దెబ్బతిన్న పరిస్థితి లేకపోవడంతో డయాఫ్రం వాల్ ఏ మేరకు దెబ్బతిన్నదనే విషయాన్ని జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ పరిశీలిస్తుందని, ఈలోగా భారీ వర్షాలు, వరదల కారణంగా లోయర్ కాఫర్ డ్యామ్ పూర్తి కాలేదన్నారు. దీనికి ప్రాధమిక కారణం గత ప్రభుత్వం కాఫర్ డ్యామ్ నిర్మించకుండా డయాఫ్రంవాల్ నిర్మించడమేనని విమర్శించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా చంద్రబాబు పోలవరం గురించి మాట్లాడటం సరైందికాదని మంత్రి అంబటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, మాజీ ఉపముఖ్య మంత్రి ఆళ్ళనాని, జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏలూరు ఆర్డిఓ పెంచల్ కిషోర్, తహశీల్దార్ సోమశేఖర్, ఎన్జిఓ నేతలు హరనాధ్, చోడగిరి శ్రీనివాస్, జలవనరుల, భూగర్భ జల శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.



# నిర్దిష్టమైన లక్ష్యాలతో ఉన్నతస్థాయి

## టిటిడి విద్యార్థులకు ఇఒ ధర్మారెడ్డి హితవు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని ,చక్కటి ప్రణాళికతో లక్ష్యాలను సాధించుకోవాలని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి హితవు చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని, జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిరాశ చెందకూడదని చెప్పారు. టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలను సోమవారం ఉదయం ఇఒ ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ప్రతి తరగతికి వెళ్లి అక్కడ విద్యార్థులతో మమేకమై, అధ్యాపకుడిగా పాఠ్యాంశాలు, బోధన, విద్యార్థుల వ్యవహారశైలి తదితర వాటిపై ఆరా తీశారు. ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నయినా ఎదుర్కోవచ్చున్నారు. సాధనమున పనులు సమకూరు ధరలోన...అనే పద్యాన్ని విద్యార్థులకు విపులీకరించారు. ఇందుకు ఉదాహరణగా ఏకలవ్యుడి కథను వివరించారు. భగవద్గీతలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ఉదహరించారు. మంచి స్థాయికి ఎదిగేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. భగవంతునికన్నా ముందు తల్లిదండ్రులను గుర్తుంచుకోవాలని, మన భవిష్యత్తుకు మార్గనిర్దేశనం చేసేది తల్లిదండ్రులు,గురువులు మాత్రమేనని అన్నారు.

పరిశుభ్రత దైవమని గాంధీజీ బోధించారని, ఆ ప్రకారం మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు నెలలో రెండుసార్లు శ్రమదానం చేసి కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కళాశాలలోని బాటనీ, కెమిస్ట్రీ పరిశోధన శాలలను ఈఓ అధ్యాపకులతో కలసి పరిశీలించారు. కళాశాల వెనుక భాగంలో ఉన్న వ్యర్థాలను తొలగించి ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాశాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, తగినంతమంది సెక్యూరిటీ గార్డులను ఏర్పాటుచేయాలని జెఇఒ సదాభార్గవికి ఇఒ సూచించారు. ఈ సందర్భంగా ఇఓ ధర్మారెడ్డితోబాటు జెఇఓ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారి గోవిందరాజన్, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

# కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల, ఆగస్టు22 ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. ఉదయం 7గంటలకు వైకుంఠంలో 8 కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 7గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 5గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు రెండుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఆదివారం రాత్రి వరకు 88వేలమంది భక్తులకు దర్శనం చేయించారు.

# అక్టోబర్‌నెల ఆర్జితసేవా టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన వర్చువల్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్జితసేవలు గత ఏప్రిల్ 1నుంచి పునఃప్రారంభించిన విషయం విదితమే. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 24వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తున్నారు. ఈ సేవాటిక్కెట్లలో ఆన్‌లైన్ లక్కీడిప్



నమోదుకు అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు మొదలవుతుంది. ఇక వర్చువల్ ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్ల కోటా 24న సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారు. భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ ఆయా సేవలకు భక్తులను అనుమతినిస్తారు.

**ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:**

తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాద దర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 24వతేదీ ఉదయం 10గంటల నుంచి 26వ తేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 26వతేదీ మధ్యాహ్నం వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు.

ప్రత్యేక పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దుచేయబడుతుంది. అక్టోబర్‌నెలకు సంబంధించి లక్కీడిప్‌లో, వర్చువల్‌విధానంలో ఎన్ని టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయనేది 24వతేదీ తెలుస్తుంది.



# ఫోక్సో కేసులో నిందితులకు ఉరిశిక్ష విధించాలి

## తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో బాలికను పరామర్శించిన మహిళ కమిషన్ సభ్యురాలు

**తిరుపతి,ఆగస్టు 22 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లా తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో అభంశుభంఎరుగని 14ఏళ్ళ బాలికను మాయమాటలతో మద్యం మత్తులో నమ్మించి అత్యాచారం చేసిన కామాంధులకు ఉరిశిక్ష విధించాలని మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జలలక్ష్మి డిమాండ్ చేశారు. పసిబిడ్డలను, యువతులను చెరపట్టి బెదిరింపులకు గురిచేసి, లొంగదీసుకోవడం పరిపాటిగా మారిందన్నారు. తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లి పరిదిలో 14ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఇద్దరు నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బాధిత బాలికకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడటానికి చూస్తామని హామీ ఇచ్చారు. మహిళలు సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎలాంటి భయాం దోళనలకు ,బెదిరింపులకు గురి కావద్దని ఆమె కోరారు. దిశ యాప్‌ను యువతులు, మహిళలు ఆపదసమయంలో వినియోగించుకుని రక్షణ పొందాలని లక్ష్మి సూచించారు.

# బిసెంట్ యూనివర్సిటి సాధనకు ఉద్యమించాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపు

**మదనపల్లెక్రైం, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మదనపల్లె పట్టణంలోని చరిత్రాత్మక బిసెంట్ కళాశాలను ప్రభుత్వం పరంచేసుకొంటూ జీఓ విడుదల చేయడంతో సోమవారం బిటి కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1913లో ఐర్లాండ్‌కు చెందిన అనిబిసెంట్ బిటి కళాశాలను ప్రారంభించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలకు ఈ కళాశాల నాంధి పలికిందన్నారు. అనేక మంది రాజకీయ నాయకులు ఈకళాశాలలో విద్యను అభ్యసించారని ఆయన గుర్తు చేశారు. ఇందులో దేశానికి రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు కూడా విద్యను అభ్యసించిన వారిలో ఉన్నారన్నారు. ఈ కళాశాల ఆస్థులను పక్కదారి పట్టకుండా అన్యాక్రాంతం కాకుండా ఏఐఎస్ఎఫ్ఐ, కళాశాల పూర్వ విద్యార్థులు 282రోజులు ఉద్యమాన్ని చేపట్టి రాజకీయ కుట్రలనుచేదించి విజయం సాధించారని కొనియాడారు. ఇదే స్పూర్తితో రాబోయే రోజుల్లో ఈ కళాశాలను యూనివర్శిటిగా మార్చేందుకు మలిదశ ఉద్యమాలకు విద్యార్థులు సన్నద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి మాట్లాడుతూ 100ఏళ్ళ చరిత్ర కలిగిన ఈ కళాశాలను కాపాడుకునేందుకు



ఏఐఎస్ఎఫ్, కళాశాల విద్యార్థులు, సిపిఐ పోరాటం అజరానం అన్నారు. ఈ కళాశాలను విశ్వవిద్యాలయం చేయడానికి కలసికట్టుగా ముందుకు వెళ్ళి ఉద్యమించాలన్నరు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ పార్థసారధిరెడ్డి, ఆర్‌జె.వెంకట్వేర్లు, ఎమ్మార్పీఎస్ నరేంద్ర, విశ్వనాథ్‌నాయక్, వెంకటేష్, శశికుమార్, కోటి, నవీన్‌కుమార్, మాదవ్, బ్రహ్మయ్య, అశోక్, చైతన్య తదితరులు పాల్గొన్నారు. మొదట కళాశాల గేటు వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను సిపిఐ నాయకులు నారాయణ ఆవిష్కరించారు.

# బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్‌పై ఏసిబి దాడులు

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 22,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఎసిబి అధికారులు పలు మున్సిపల్ కార్పొరేషన్‌లపై దాడులు చేస్తున్న నేపథ్యంలో సోమవారం బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంపై విజయవాడ రేంజి ఎసిబి అధికారులు ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు.ఏసిబి 14400 కాల్ సెంటర్‌కి వచ్చిన ఫిర్యాదుల మేరకు సోమవారం ఉదయం 11.20నుండి బెజవాడ మున్సిపల్ మెయిన్ కార్యాలయంలో ఉన్న టౌన్‌ప్లానింగ్

**స్పందనలో వస్తున్న ఫిర్యాదుల మేరకే స్పందించామంటున్న అధికారులు**

విభాగంపై తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఎసిబి అధికారులు తెలిపారు. అయితే ఈ దాడులు మంగళవారం కూడ కొనసాగవచ్చని అధికారులు తెలిపారు. తనిఖీలు మొత్తం పూర్తయిన తర్వాత తమ దర్యాప్తులో ఏమి సీజ్ చేసింది,తదితర వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# ముద్దాయికి మధ్యస్త బెయిల్ ఇస్తే బాధితులకు ప్రాణాపాయం!

## బాధితులకు అండగా వాదించిన ప్రముఖ న్యాయవాది

**రాజమహేంద్రవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** దళిత యువకుడిని అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు కేసు రోజురోజుకీ కీలక మలుపులు తిరుగుతోంది. అనంతబాబు దాఖలు చేసిన మూడో బెయిల్ అప్లికేషన్ ఇంకా పెండింగ్‌లో ఉంది. అయితే అతని తల్లి మృతిచెందడంతో ఆమె దహన సంస్కారాలు చెయ్యడానికి తనకు మధ్యస్థ బెయిల్ ఇవ్వాలని కోరుతూ అనంతబాబు పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై సోమవారం వాద ప్రతివాదనలు జరిగాయి. బాధితుల తరుపున ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు వాదించినట్లు ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్), పిట్టా వరప్రసాద్ తెలిపారు. రెండు వారాల పాటు ముద్దాయికి మధ్యస్థ బెయిల్ ఇస్తే బాధిత కుటుంబానికి ప్రాణాపాయం ఉంటుందని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ముప్పాళ్ల సూచించినట్లు తెలిపారు. ఈ కేసులో మరికొంతమంది ముద్దాయిలను గుర్తించాల్సిన అవసరం ఉందని కూడా సూచించినట్లు పేర్కొన్నారు. అతను అధికార పార్టీకి చెందిన నేత కాబట్టి మిగిలిన సాక్షాలను కూడా పక్కదోవ పట్టించే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. కనుక అతను బయట తిరగకుండా ఇంటిలోనే ఉండే విధంగా దహన సంస్కారాలు మాత్రమే బయటకు వెళ్లే విధంగా నిబంధనలో పెట్టాలని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా కాని బెదిరించడం ద్వారా ప్రలోభాలకు లోను చెయ్యడం ద్వారా సాక్షులను ప్రభావితం చెయ్యకుండా మధ్యస్థ బెయిల్ రూపేణా ఇచ్చిన స్వేచ్ఛను కాలరాయకుండా నిబంధనలతో కూడిన ఆదేశాలు ఇవ్వాలని కూడా వెల్లడించారు. దీనిపై ఎస్సీ,ఎస్టీ కోర్టు సోమవారం 3 రోజుల పాటు ఈ రోజు నుంచి 25వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకూ మధ్యస్థ బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేలు రూపాయలు ఇద్దరు జామీను దారులతో కూడిన మెజిస్ట్రేట్ కోర్టులో పెట్టి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాకుండా సాక్షులను బాధిత కుటుంబ సభ్యులను ప్రభావితం చెయ్యడం గాని, ప్రలోభ పెట్టడం గాని చెయ్యకూడదని, మధ్యసభలు ఉన్నంత కాలం ముద్దాయికి ఎస్కార్డు ఏర్పాటు చెయ్యాలని పోలీసులకు ఆదేశించారు. ముద్దాయికి ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చెయ్యకూడదని, కోర్టు పేర్కొంది.ముద్దాయి తన ఇంట్లోనే అంత్యక్రియలు జరిగే ప్రాంతాల్లో మాత్రమే ముద్దాయి వెళ్లాలని ఇతర ప్రాంతాలను పర్యవేక్షించరాదని కోర్టు ఆదేశించింది.

# కుమారస్వామి ఆలయంలో మండల పూజలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి తిప్పలో 40 రోజుల క్రితం కొత్తగా ధ్వజస్థంభంను ఏర్పాటు చేసి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించారు. ఇక్కడ పాతికేళ్ళుగా కుంభాభిషేకం నిర్వహించనందువల్ల ఇక్కడ కొత్తగా ఏర్పడిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించిన మీదట అనుబంధ ఆలయాలకు కుంభాభిషేకాలు నిర్వహించాలని తీర్మాంచారు.ఈ నేపథ్యంలో మొదటగా కుమారస్వామి ఆలయం నుంచిశ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయంలో మండలపూజలను స్థానిక ఆచారం మేరకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయాధికారులు హాజరు కాగా ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, పాలమంగళం లీలావతి, పట్టణ వైకాపా అధ్యక్షుడు పగడాల రాజు, నెన్నీరు కుప్పం శేఖర్, మొగరాల గణేష్, వెంకటసుబ్బయ్య, బాల, తేజ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు వెండి కొనుగోలుకు పయనం:**

శ్రీకాళహస్తీశ్వరాలయం వెండి నాగపడగల తయారికి ఇక్కడ ఏర్పడిన వెండి కొరతను తీర్చటానికి వెయ్యి కిలోల కొనుగోలుకు దేవాదాయశాఖ అనుమతించింది. ఇక్కడ వారాంతపు రోజుల్లో రోజుకు కనీసం 5 నుంచి 7వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరుగుతున్నాయి.

అయితే దేవస్థానం వద్ద ఉన్న 1600 కిలోల వెండి తో తయారు చేస్తున్న నాగపడగలు చాలీచాలక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించి కొత్తగా వెండిని కొనుగోలుకు దేవాదాయశాఖకు ప్రతిపాదించగా వెయ్యి కిలోలు కొనుగోలుకు అనుమతించినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కొనుగోలును ప్రభుత్వం మింట్ నుంచి కొనుగోలుకు అనుమతించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న వెండి కొనుగోలుకు సుమూహూర్తంగా నిర్ణయిం చారు. ఇందుకుగాను అధికారులతోపాటు చైర్మెన్ మంగళవారం బయలుదేరనున్నట్లు చైర్మెన్ శ్రీనివాసులు తెలిపారు.

# ఆకతాయిల అణచివేతకు చర్యలు

## రాత్రి వేళల్లో కాలినడకన పోలీసు గస్తీ

## భక్తులను మోసం చేస్తున్న ఆటో డ్రైవర్లు



భక్తులను విచారిస్తున్న సిఐ అంజూ యాదవ్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జులాయిలుగా తిరుగుతున్న కొందరు యువకులను అలాగే ఇక్కడకు భక్తి భావంతో వస్తున్న భక్తులనుమోసం చేస్తున్న వ్యాపారులను, రాత్రి వేళల్లో భక్తులను మోసం చేస్తున్న దళారులు, ఆటోల డ్రైవర్లను, లాడ్జిల యజమానులపై పోలీసులు దృష్టి సారించారు. ఆదివారం అర్థరాత్రి నుంచి వేకువ జాము 5గంటల వరకు 20 మంది పోలీసులు కాలినడకన గస్తీ కాచారు. దాంతో వారి పరిశీలనలో తెలంగాణా మంచిర్యాల, ఖమ్మం నుంచి పసిబిడ్డలతో వచ్చిన వారి కష్టాలు వర్ణనాతీతంగా మారిందని సిఐ అంజూయాదవ్ సోమవారం తెలిపారు.

**రాత్రి వేళ గస్తీతో ఆకతాయిల గుండెల్లో గుభేలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందని సిఐ అంజూ యాదవ్ వివరించారు. తాము ఆర్‌టిసి బస్టాండువద్ద గస్తీ కాచామన్నారు. ఇక్కడ ప్రతి రోజూ ఆకతాయిలు అర్థరాత్రి దాటిన తరువాత మోటార్‌సైకిళ్లపై ఎందుకు తిరుగుతున్నారు? తప్ప తాగి అల్లరి సృష్టిస్తున్నారు? వీరికి ఇళ్లలో అదుపు లేదా? లేక ఇతర కారణాలైమైనా ఉన్నాయా? అని పరిశీలించామన్నారు. ఇక బిక్షాల గాలి గోపురం వద్దకు రాగా అక్కడ తెలంగాణకు చెందిన ఖమ్మం, మంచిర్యాలకు చెందిన రెండు కుటుంబాలు బిక్కు బిక్కు మంటూ అక్కడ ఒదిగి ఉన్నారని పోలీసుల్ని చూసి భయపడి దాక్కున్నారని బిడ్డ ఏడుస్తుంటే తాము విచారించగా వారు హృదయవిదారక అంశాలు వివరించారన్నారు. తాము బస్సుల్లో వచ్చామని ఆటో డ్రైవర్లు అతిథి గృహాలను చూపిస్తామని తీసుకొచ్చారని అయితే లాడ్జి యజమాని అద్దె చెప్పలేదని ఆటో డ్రైవర్లు చెబుతారని సమాధానం చెబుతున్నారని గదులు చూపటం లేదని తీరా గదఉలు ఇవ్వక అద్దెలు తడిసి మోపెడు చెబుతున్నారని సిఐకు వివరించారు. వారికి బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్న లాడ్జిల్లో వారికి బస కల్పించామని వివరించారు. ఇక రాత్రి వేళల్లో నాలుగుమాడావీధుల్లో బస్సుల్లో వచ్చే యాత్రికులకు గదులు అంటూ కొందరు కృష్ణారెడ్డి మండపం నుంచి భక్తుల చేతుల్లోంచి లాగేజి లాక్కుంటున్నట్లు గుర్తించామని వారిని తరిమి వేసామని వార్నింగ్ ఇచ్చామని తెలిపారు. యువత అడ్డమైన తిరుగుళ్ళకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. నాలుగు మాడావీధుల్లోనే కాకుండా పొన్నాలమ్మ గుడివరకు పరిశీలించామన్నారు. భక్తులను ఊరంతా తిప్పుతున్నారన్నారు.ఇక కొందరు అర్థరాత్రి వరకు టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**భక్తుల్ని కాపాడటానికే**

శ్రీకాళహస్తీశ్వరుని మీద నమ్మకంతో వస్తున్న భక్తుల మనోభావాలను కాపాడటానికే మాత్రమే తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువత ఇక్కడ టెంపుల్‌టౌన్ కాబట్టి క్షేత్రం పేరు ప్రతిష్టలు మంటకలవకుండా ఉండటానికే చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎవరి మీద కోపంతోనూ తాము చర్యలు తీసుకోవటం లేదన్నారు. ఇక యువత తమ జవితాలకు దిశ,దెశ నిర్దేశం చేసుకోవటం లేదు. ఏదో ఇక్కడకు వచ్చిన భక్తులను మోసం చేసి పాతికో పరకో సంపాదించటం దాంతో విలాసాలకు ఖర్చు పెడుతున్నారు. ఇక శాంతి భద్రతల పరిరక్షణకు,భక్తుల భద్రతకే ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.రాత్రి గస్తీలో సిఐ అంజూ యాదవ్‌తో పాటు రూరల్ ఎస్ఐ వెంకటేష్, 16 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

నెం.786/2010/ఎ5, **ప్రకటన** తేది:16.08.2022

కడప అటవీ డివిజన్ సిబ్బంది నమోదు చేసిన అటవీ నేరములలో ఎర్రచందనమును అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలు (08) మరియు వాటితో పాటు పట్టుబడిన అటవీ సంపద ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 ప్రకారము ప్రభుత్వ పరము చేయరాదో తెలుపుకొనుటకు అట్టి వాహన యజమానులు విచారణ నిమిత్తం ఉప మండల అటవీశాఖాధికారి, కడప వారికి స్వయంగా కాని మరియు న్యాయవాది ద్వారా కాని ఈ నోటీసు ప్రచురితము అయిన తేదీ నుండి 15 దినములలో హాజరు కావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము. అట్లు హాజరుకాని యెడల ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 ప్రకారము వాహనములను ప్రభుత్వపరము చేయబడును. వాహన వివరాలను www.forest.ap.gov.in లో చూడగలరు.

సం/-. ఉప మండల అటవీశాఖాధికారి, కడప

DIPR.No. 5629/CL/Advt/1/1/2022-23 తేదీ: 22.08.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నం.68/2022-23, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 18.08.2022

YSR జిల్లా, కడప @ రాజంపేట యందు ఒక పనికిగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. అంచనా విలువ: రూ.1.82 లక్షలు. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నుండి 24.08.2022న మ.3.00 గం.ల నుండి 29.08.2022న మ.3.30 గం.ల ముందు వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజను, రాజంపేట.

DIPR.No.5624/CL/Advt/1/1/2022-23, తేది: 22.08.2022

వార్త

స్వయం కృషివల్లనే కీర్తిపొందువారు ఉత్తమ శ్రేణికి చెందుతారు.

-బెంజిమన్ ఫ్రాంక్లిన్

# ముంచుకొస్తున్న 'మత్తు' ముప్పు!

మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెప్తున్నారు. అయితే అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూఅవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడాఅక్కడా అని కాదు. అనేక దేశాలతోపాటు భారత్‌లో తెలుగు రాష్ట్రాలతోసహా మారుమూల అటవీ ప్రాంతాలకు కూడా ఈ మాదకద్రవ్యాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం విలువ యేటా ఇరవైవేల కోట్లడాలర్లకు పైగా ఉంటుందని అనధికార అంచనా. ఇది యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లోనూ తాజాగా పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం మత్తుమందు వినియోగదారుల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించి మత్తు బానిసలు దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమెన్‌లో కట్ అనే మాదకద్రవ్యాల సాగు ఆదిలో ఏడెనిమిది ఎకరాలుంటే ఇప్పుడు లక్షలాది ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలిస్తే ఒక్క హెరాయిన్ వాడకం వెయ్యి టన్నులకుపైగా మించిందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక వరల్డ్ డ్రగ్ రిపోర్టు వివరించింది. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘాన్, టర్కీ తదితర దేశాల్లో మాదక ద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. తాలిబన్లు అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న తర్వాత పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారైనట్లు చెప్తున్నారు. భారతదేశంలోకి వివిధ మార్గాల ద్వారా ఈ మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నట్లు అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. వేలకోట్ల రూపాయల విలువైన మత్తు పదార్థాలు అధికారులదాడుల్లో పట్టుబడుతూనే ఉన్నాయి. అటు నీటి మార్గంలోనూ, ఇటు విమానాల ద్వారా పెద్ద ఎత్తునే తరలివస్తున్నది. సరఫరా అవుతున్నదాంట్లో పట్టుబడుతున్నది వందోవంతు కూడా ఉండకపోవచ్చు. ఇలా పట్టుబడినవారిని అరెస్టు చేసి న్యాయస్థానాల ముందు పెట్టి తిరుగులేని సాక్ష్యాలతో రుజువుచేసి శిక్షలు వేయిస్తున్నారు. జైలుకు వెళ్లివచ్చినవారు తిరిగి ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వ్యాపారంలోకి అమాయక విద్యార్థులను దించుతున్నారు. డ్రగ్స్ రాకెట్‌లో సామాన్యులు, సంపన్నులు, విద్యార్థులు, ఉద్యోగులు అనే బేధం లేకుండాపోయింది. పబ్‌లు, బార్‌అండ్ రెస్టారెంట్లు మాత్రమే కాకుండా అపార్ట్‌మెంట్స్‌లు, విద్యాసంస్థలు మరికొన్ని ఐటి కంపెనీలను కూడా మత్తు విక్రయాలకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. అరెస్టు అయిన వారిని కస్టడీలోకి తీసుకొని విచారించిన సందర్భాల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ముక్కుపచ్చలారని చిన్నారులను సైతం ఈ మాదకద్రవ్యాల మహమ్మారి కాటేస్తుంది. మొన్న ఆమధ్య విజయవాడ పరిసరాల్లో కొన్ని పాఠశాలల విద్యార్థులు మత్తుమందును వినియోగిస్తున్నట్లు వెలుగుచూసింది. మాదకద్రవ్యాలను ఉచితంగా రుచిచూపించి చిన్నారులను నేరగాళ్లు ఒకవ్యూహం ప్రకారం ఇందులోకి దింపుతున్నారు. పిల్లలను క్రమేణా వాటికి బానిసలు చేయడమేకాదు సరఫరాదారులుగా కూడా మారుస్తున్నారు. చిన్నారులు మాదక ద్రవ్యాల విక్రయంపై కేరళలో 2019లో నాలుగు వేల ఏడువందలకుపైగా కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడుతుండడంపై జాతీయ బాలలహక్కుల సంస్థ ఏనాడో ఆందోళన వ్యక్తం చేస్తూ హెచ్చరించింది కూడా. మాదక ద్రవ్యాల రక్కసి కబంధహస్తాల నుంచి నవతరాన్ని కాపాడేందుకు కార్యాచరణ పథకం రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర సర్కారులను సుప్రీంకోర్టు నిర్దేశించింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిస్తున్నది. పట్టణాలు, నగరాలను దాటి ఇప్పుడు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. బాలలహక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు అయిన జాతీయ సంఘం 2013లోనే వెలువరించిన నివేదిక అంశాలు దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంత ప్రమాదకారిగా మారుతున్న ఈ మాదక ద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడంలేదు. చట్టమన్నా, ఆ చట్టాన్ని కాపాడే అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లిపోయాయి. అందుకే శిక్ష అనుభవించినవారు కూడా ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఫలితంగా వేలాది కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నా, పెద్దఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈ వ్యాపారం ఆగడం లేదు. ఏదిఏమైనా యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలి పెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసి కట్టుగా, త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలనలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

"సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.



కోల్టన్

"బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే, బలవంతుడు కృషిని నమ్ముకుంటాడు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### రైతులను ఆదుకోవాలి

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ఎన్ని ఆర్థిక సంస్కరణలు జరిగినా ఏవీ నేరుగా రైతుల ఆర్థికపరిపుష్టికి దోహదపడలేకపోయాయి. ఇప్పటికీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంక్‌లకి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకి ఉన్న ప్రతి బంధకాలు తొలగించలేకపోయాయి. గత్యంతరం లేక సాహుకార్ల దగ్గర ఎక్కువ వడ్డీ రేటుకి రుణాలు తెచ్చి పంట చేతికి వచ్చాక బహిరంగ మార్కెట్లో ఎక్కువ రేటు ఉన్నా అప్పు ఇచ్చిన సాహుకారి చెప్పిన రేటుకే పంట అమ్మాలి. ఈ పరిస్థితి మారనిదే రైతులకు మద్దతు ధర ఎలావస్తుంది? ఉద్యోగులకు, వ్యాపారులకు అవసరం ఉన్నాలేకున్నా అడిగినా అడగకపోయినా ఫోన్లు చేసి లోనులు ఇస్తున్న బ్యాంకులు దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు మంజూరు చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్నాయి. బ్యాంకులు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### గంజాయి సాగును అరికట్టాలి

మారుమూల అటవీ గిరిజన ప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసేవారనేవారు. గత మూడేళ్లుగా కరోనాతో పనులులేక, అధికారుల అజమాయిషీ కొరవడడం, అక్కడక్కడా పాలకులు వెన్నుదన్నుగా నిలవడం వంటి పలు కారణాలతో వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించింది. కోట్లాది రూపాయలు అక్రమార్కులకు ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో సాగు అవుతున్న గంజాయి దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు భోగట్టా. తద్వారా ఎంతో భవిష్యత్తు ఉన్నయువత నిర్వీర్యమైపోతున్నారు. ఎందరో మహనీయులు పుట్టిన గడ్డగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గంజాయి సాగుకు కేంద్రం కావడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రానికి వస్తున్న అప్రతిష్ట తొలగించేందుకు సరైన కార్యాచరణ రూపొందించి గంజాయి సాగును సమూలంగా తొలగించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### బీమాతోనే మనిషికి ధీమా!

జీవితంలో మనిషికి బీమాతోనే భద్రత కలుగుతుంది. ఇల్లు, వాహనం, వస్తువులు, వ్యాపారం, జీవితం, ఏదైనా సరే బీమా సంస్థలుమనం ఎంచుకున్నరంగానికి సురక్షితంతోపాటు వాటికి భద్రత, విలువ కల్పిస్తున్నాయి. ఈ రోజుల్లో ప్రతీ దానికి బీమా సంస్థలు బీమాను కల్పిస్తున్నాయి. బీమా చేసుకోవడం వల్ల భరోసాఉంటుంది. మెచ్యూరిటీ తరువాత లాభంపొందే అవకాశం ఉంటుంది. కావున వ్యక్తిగత బీమా తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు

ఆటలు ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి ఎంతో కారణమవుతున్నాయి. పిల్లలు ప్రతిరోజూ గంట సమయం ఆటలాడాలి. దీనివల్ల పిల్లలు చురుగ్గా, ఉత్సాహంగా ఉంటారు. పాఠశాల స్థాయిలో చదువుతోపాటు ఆటలకూ ప్రాధాన్యంఇవ్వాలి. పాఠశాల కాలనిర్ణయ పట్టికలో విద్యార్థులకు వారానికి ఆరు పీరియడ్లు వ్యాయామ విద్యకు కేటాయించి ఉన్నా అవి బోధనకే ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చాలావరకు ఆటలకు దూరంగానే ఉంటున్నారు. కొన్ని ప్రభుత్వపాఠశాలల్లో సైతం సరిపడఆటస్థలం అందుబాటులో లేదు. పలుపాఠశాలల్లో పీడి, పీఈటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. క్రీడాపరికరాలు అరకొరగానే ఉంటున్నాయి. ఎక్కువ మందితల్లిదండ్రులు తమపిల్లల్ని పుస్తకాల పురుగులుగా మార్చేస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జాడలేని రోడ్ల మరమ్మతులు

బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తీర్మానం చేసి నిధులు కేటాయించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడం గమనార్హం. ఎడతెరిపి లేని ముసురురోడ్లను కందకాలు చేసినా, ప్రమాదాలకు గురిఅయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ప్రజలు నానాకష్టాలు పడుతున్నా పనులు ఇంతవరకు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. కిస్మత్ పూర్ నుండి హెచ్‌బి పెట్రోల్ బంక్ చౌరస్తా వరకు ఫర్మాష్ హోటల్ నుండి హైదర్షకోట కేంద్రీయ విహార వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉండి రాకపోకలు అసౌకర్యంగాఉన్నాయి. వెంటనే పనులు చేపట్టాలి.

-పి. సత్యనారాయణ, గంధంగూడ

### పెరిగిన దోమల ఉధృతి

ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు ఉధృతిబాగా పెరిగింది. సాయంత్రం చీకటి పడే సమయంలో మురికి కాలువలు, అపరిశుభ్ర పరిసరాల నుంచి దోమలు ఇంటి లోపలికి వచ్చి చేరుతున్నాయి. దోమలనివారణకు రసాయన మందులు వాడుతున్నప్పటికీ వీటిప్రభావం తగ్గడంలేదు. దోమకాటుతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రజారోగ్య అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. దోమల ఆవాస ప్రాంతాలను నాశనంచేయాలి. వీధులను క్రమం తప్పక శుభ్రం చేసిబ్లీచింగ్ చల్లడం, నీటి నిల్వప్రదేశాలలో మలాథియాన్ మందు పిచికారి చేయడం, ఫాగింగ్ చేయడం వంటి దోమల నివారణ చర్యలు చేపట్టాలి.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అప్పుల ఊబిలో భారతావని!

ఉచితాలతో ఖచ్చితంగా ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంలో రాష్ట్రాలు కూడా పెరుగుతున్న అప్పులపై ఒక్కసారి దృష్టిసారించాలి. తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా భవిష్యత్తు భారాలను గుర్తెరిగి వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలను తీర్చేక్రమంలో వారిపై అదనపు భారాలేవీ మోపకుండా నిధులు సంపాదించుకోవడం తక్షణకర్తవ్యం. అలాగే రాష్ట్రాలు తీసుకున్న రుణాలపై తీర్చాల్సిన రుణబకాయిలపైన కేంద్రప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. నేడు సబ్సిడీలు అందుతున్నాయని పౌరులు సంబరపడితే రేపు ఆసబ్సిడీలకు అధిక పన్నుల రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కావున ప్రజలు తన కుడిజేబులో పడుతున్నతాయిలాలను ఆతర్వాత ఎడమ జేబులో నుంచి అధికపన్నుల రూపంలో తీసుకుంటున్న దానిని గ్రహించాలి. అప్పుడే మరో శ్రీలంక పరిస్థితి మనకు దాపురించదు.

అంకం నరేష్

కరోనా సంక్షోభ సమయంలో దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు ఆదాయాలకు మించి భారీగా వ్యయాలు చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నం కావడంతో పెద్ద ఎత్తున అప్పులు చేశాయి. ఫలితంగా రుణభారంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. అలాగే దీర్ఘకాలం అభివృద్ధిని, ఆదాయాన్ని పెంచే రీతిలో వనరులు వినియోగించకపోగా తాత్కాలికమైన తాయిలాలకు దుబారా ఖర్చులకు ఎక్కువ ఖర్చులు పెట్టడంతో క్రమక్రమంగా ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నది. దేశంలో పది పెద్ద రాష్ట్రాలు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాయని, వాటి ఆర్థిక స్థితిగతులపై రిజర్వు బ్యాంకు, కాగ్ విడుదల చేసిన రెండు నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. వంద రూపాయల అప్పుతెస్తే 75 రూపాయలు వడ్డీ చెల్లింపులకు పాత అప్పుల చెల్లింపులకు ఈ పది రాష్ట్రాలు వినియోగం చేస్తున్నాయని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై అప్పుల ఊబిలో ప్రజలపై అప్పుల భారం పడుతున్నదని స్పష్టం చేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ప్రకారం రాష్ట్రాల ద్వారా రుణాలను ఆమోదించే అధికారాలను అమలు చేస్తున్నప్పుడు ఖర్చుల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ సాధారణంగా ఫైనాన్స్ కమిషన్ ఆమోదించిన సిఫార్సుల ద్వారా నిర్దేశించిన ఆర్థిక పరిమితులను అనుసరిస్తుంది. అలాగే ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రతిరాష్ట్రం సాధారణ నికర రుణ సీలింగ్ (ఎన్‌బిసి) నిర్ణయిస్తుంది. అలాగే ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రకారం ఒకరాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో (జిఎస్‌డిపి)లో 25 శాతం వరకు అప్పుతీసుకునే అధికారం వివిధ రాష్ట్రాలకు ఉంది. కానీ పది పెద్ద రాష్ట్రాలు పరిమితికి మించి అప్పులు తీసుకున్నట్లు భారత రిజర్వుబ్యాంకుకు సంబంధించిన నివేదిక 'స్టేట్ ఫైనాన్స్ స్టడీ ఆఫ్ బడ్జెట్ ఆఫ్ 2021-22' కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్‌బిఐ ప్రకటించిన నివేదిక బడ్జెట్ అంచనాలు ప్రకారం 22 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం తమిళనాడురాష్ట్రం 6.59లక్షల కోట్ల అప్పులతో ప్రథమ స్థానంలో ఉంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ఆరు లక్షల కోట్లకు పైచిలుకు అప్పులతో రెండవ, మూడో స్థానంలో కొనసాగుతున్నాయి. నాలుగు లక్షల కోట్లకుపైగా అప్పులతో రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 3.98 లక్షల కోట్ల అప్పులతో ఏడో స్థానంలో, తెలంగాణ 3.12 లక్షల కోట్లతో పదోస్థానంలో కొనసాగుతున్నాయి. పన్నురాబడులు కేంద్రం నుంచి వచ్చే వాటాలు కలిపితే రెవెన్యూ రాబడులు అవుతాయి. ఇటువంటి రాబడుల కంటే తప్పనిసరి ఖర్చులైన ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, వడ్డీలు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉన్నప్పుడు రెవెన్యూ మిగులు ఏర్పడుతుంది. ఇటువంటి మిగులు మొత్తాలను సాగునీటి ప్రాజెక్టులు, ఆస్తుల కల్పనకు వినియోగించుకునే సౌలభ్యం ఉంది. రెవెన్యూ మిగులు లేనప్పుడు ఆస్తుల కల్పన అంతా అప్పులతోనే సాధ్యమవుతుంది. రెవెన్యూ మిగులు ఉన్న ఈ పది పెద్ద రాష్ట్రాలు అధికంగా అప్పులు తెచ్చుకోవడానికి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ ప్రస్తుతం పీకల్లోతో ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నాయి. మరోపక్క కాగ్ ఈ పది రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ అధ్వాన్నంగా మారిందని అలాగే కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న అప్పుల లెక్కలు



చూపడం లేదంటూ అక్షింతలు వేసింది. తీసుకున్న అప్పుల్లో సింహభాగం పాతరుణాల వాయిదాలు వడ్డీల చెల్లింపులకు వెచ్చిస్తుందని నొక్కి చెప్పింది. ఎఫ్‌ఆర్‌బిఎం నిబంధన ప్రకారం ఈ రాష్ట్రాల్లో అప్పు 25శాతం లోబడి ఉండాలి. కానీ చాలా రాష్ట్రాల్లో 30-50 పెరిగిందని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన రాష్ట్ర అప్పు 69వేల కోట్లు. కానీ గత ఎనిమిదేళ్లలో ఏడింతలు పెరిగింది. భారత రిజర్వుబ్యాంకు లెక్కల ప్రకారం 2020 మార్చి నాటికి రాష్ట్ర అప్పు 2.25లక్షల కోట్లు. 2021 మార్చి నాటికి 2.67లక్షల కోట్లు కాగా 2022 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం మన అప్పు3.12 లక్షల కోట్లు కాగా వివిధ కార్పొరేషన్లు ప్రభుత్వరంగ సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం పూచికత్తు మీద రూ.1.67 లక్షల కోట్ల రుణాలు ఇప్పించింది. గత మూడేళ్ల రుణబకాయిలను గమనించిన కాగ్ నివేదిక తెలంగాణలో అప్పుల భారం పెరిగిందని ఆర్థిక నిర్వహణ అధ్వానంగా మారిందని పేర్కొన్నది. అలాగే తెస్తున్న అప్పులను మౌలిక వసతుల కల్పనకు ఉపాధికి ఊతమిచ్చే రంగాలపై కాకుండా రాయితీలు, ఉచిత పంపకాల పథకాలకు ఎక్కువ వ్యయం చేస్తున్నదని ఫలితంగా సంపద సృష్టి చోటు చేసుకోకపోగా మరింతగా అప్పుల ఊబిలోకి తెలంగాణ రాష్ట్రం జారుకుంటుందని తెలిపినది. ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు తెస్తూ ప్రజలపై భారాన్ని మోపుతుంది. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం పరిధిలో తీసుకున్న అప్పులనే లెక్కల్లోకి తీసుకుంటే రాష్ట్రంలో ఒక్కొక్కరిపై 80వేలకుపైగా అప్పు ఉంది అని కాగ్ గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రతినెలలో దాదాపుగా తొమ్మిదివేల కోట్ల రెవెన్యూ వస్తుండగా అందులో 3300 కోట్ల పాతబకాయిల వడ్డీలకు, దాదాపు మూడువేల కోట్లు ఉద్యోగుల జీతభత్యాలకు, వెయ్యికోట్లు ఆసరా పెన్షన్లకు, వివిధ పథకాలకు మిగతా సొమ్ము ఖర్చుపెడుతుండగా రెవెన్యూ మిగలడం లేదు. దీంతో నీటిపారుదల ప్రాజెక్టులు విద్యుత్ ప్రాజెక్టులు మిషన్ భగీరథ మొదలైన మౌలిక వసతుల కోసం అప్పు చేస్తున్న పరిస్థితి ఉంది. 14వ ఆర్థిక సంఘం లెక్కల ప్రకారం ఆ ఐదేళ్ల కాలంలో దేశం మొత్తంలో మిగులు ఉన్న ఏకైక రాష్ట్రంతెలంగాణ. కానీ శాశ్వత మౌలిక వసతులైన సాగునీటి ప్రాజెక్టులు మిషన్ భగీరథ సబ్బండ వర్గాల అభివృద్ధికి, ఆర్థిక ప్రగతి కోసం కొంత ఖర్చుపెడుతున్న సంక్షేమం పేరుతో ప్రజలకు ఉచిత తాయిలాలు తాత్కాలిక సాయం చేయడం ఎక్కువవుతున్నది. దేశ ప్రధాని నరేంద్రమోడీ జులై నెలలో జలౌన్ జిల్లాలో బుందేల్‌ఖండ్ ఎక్స్ ప్రెస్ వేను ప్రారంభిస్తూ ఓట్ల కోసం ఇచ్చే ఉచిత హామీలు దేశ అభివృద్ధికి ప్రమాదకరమని ప్రజలు యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ అంశంపై కొంతకాలంగా మీడియాలో కూడా చర్చ నడుస్తుంది. ఈ చర్చ జరుగుతున్న సందర్భంగా ఉచితాలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ నేతృత్వంలో ధర్మాసనం స్పందిస్తూ కేంద్రప్రభుత్వం, నీతిఆయోగ్, ఆర్థిక సంఘం, ఎన్నికల సంఘంతో సహా కేసులోని అందరు భాగస్వాములు ఎన్నికల సమయంలో గుప్పిస్తున్న ఉచిత హామీలపై సమాలోచనలు జరిపి ఆఅంశానికి సంబంధించిన పరిష్కారం కోసం నిర్మాణాత్మక సూచనలతో రావాలని కోరింది. ఉచితాలతో ఖచ్చితంగా ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంలో రాష్ట్రాలు కూడా పెరుగుతున్న అప్పులపై ఒక్కసారి దృష్టి సారించాలి. తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా భవిష్యత్తు భారాలను గుర్తెరిగి వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలను తీర్చేక్రమంలో వారిపై అదనపు భారాలేవీ మోపకుండా నిధులు సంపాదించుకోవడం తక్షణ కర్తవ్యం. అలాగే రాష్ట్రాలు తీసుకున్న రుణాలపై తీర్చాల్సిన రుణబకాయిలపైన కేంద్రప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. నేడు సబ్సిడీలు అందుతున్నాయని పౌరులు సంబరపడితే రేపు ఆసబ్సిడీలకు అధికపన్నుల రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కావున ప్రజలు తన కుడిజేబులో పడుతున్నతాయిలాలను ఆతర్వాత ఎడమ జేబు లో నుంచి అధికపన్నుల రూపంలో తీసుకుంటున్న దానిని గ్రహించాలి. అప్పుడే మరో శ్రీలంక పరిస్థితి మనకు దాపురించదు. ●

# ప్రపంచ శాంతి ప్రశ్నార్థకమేనా?

కనుమ ఎల్లారెడ్డి

అనుకున్నదే అయింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం దాదాపుగా ఐదు నెలల నుంచి సాగుతోంది. రష్యా ఇంకా కీలకమైన 'కీవ్'నగరాన్ని స్వాధీనం చేసుకోలేదు. ఏవో కొన్ని నగరాలను, అణువిద్యుత్ కేంద్రాలను తుడిచిపెట్టి, ఆ దేశాన్ని అతలాకుతలం చేసింది. రష్యాదాడిలో ఉక్రెయిన్ పౌరులు మరణించినా రష్యా దాడి ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ దిశలో ఎన్నో చర్చలు ప్రస్తావనకు వచ్చాయి. రెండు దేశాలు చర్చలకు సుముఖంగా ఉన్నా ఆచరణలో ఏదేశం తగ్గకపోవడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. అసలు రష్యా, ఉక్రెయిన్ ఒక వారంలో నిలువరిస్తుంది, ఉక్రెయిన్ దారికి వస్తుంది అనుకున్నారంతా. అయితే ఉక్రెయిన్ అమ్ములపొదిలో అమెరికా భారీగా ఆయుధాలు సరఫరా చేస్తోంది. అమెరికా ఆయుధాల వల్లే ఉక్రెయిన్ చాలా వరకు రష్యాను ప్రతిఘటిస్తోంది. అదే రష్యాకు అంతుబట్టకుండా ఉంది. వాస్తవంగా చూస్తే ఉక్రెయిన్‌కు శక్తివంతమైన అణ్వస్త్రాలు లేనేలేవు. ఏవో దేశ రక్షణకు కొన్ని మాత్రమే ఉన్నాయి. కాని దేశాలను భస్మీపటలం చేసే అణ్వాయుధాలు ఏవీ ఉక్రెయిన్ దగ్గర లేవు. అయితే ఉక్రెయిన్‌కు తెరవెనుక అగ్రదేశం భారీ సహాయం అందిస్తోంది. అందుకే ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతూ, రష్యాకు షాక్ ఇస్తోంది. రష్యాదాడులను ఎదుర్కోవడానికి ఇటీవలే అమెరికా పెద్దమొత్తంలో సైనిక సహాయం అందించిందని భోగట్టా. రష్యాదాడుల వల్ల ఇప్పటికే అందమైన ఉక్రెయిన్ బోసిపోయి ఉంది. ఎక్కడ చూసినా భవంతుల శిథిలాలు, శవాలు కానవస్తున్నాయి. కొన్నిచోట్ల పసిపిల్లల శవాలు పడి ఉండటం ఆవేదనకు గురిచేస్తోంది. ఉక్రెయిన్ ప్రధాన బలం అమెరికానే అనే సంగతి రష్యాకు తెలియడంతో రష్యా ఏమీ చేయలేని స్థితిలో ఉంది. ప్రస్తుతం ఆదేశంపై ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు ఏవీ అగ్రదేశాన్ని ఇబ్బంది పెట్టవు. అమెరికా ఏదేశ ఆంక్షలకు భయపడదు, వేరవదు. దేశాలసార్వభౌమత్వం, శాంతిస్థాపన అనే లక్ష్యంతో ముందుకుపోతాము అనే చిలక పలుకులు రష్యా నమ్మే స్థితిలో లేదు. దేశాలను ఆక్రమించుకోవడమే అమెరికా పని. అందుకే అది సామ్రాజ్యవాద దేశమని




పేరుతెచ్చుకుందని ప్రపంచంలో చాలా దేశాల అభిప్రాయం. అమెరికా సామ్రాజ్యవాద దేశమే అయినా ఏ దేశాన్ని భయకంపితులను చేయలేదు. తనను ముందు ఇబ్బంది పెడితేకాని అది చర్యకు ఉపక్రమించదు. దీనికి ఉదాహరణగా రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌పై జపాన్ దాడి చేసినప్పుడు అమెరికా ఆచితూచి వ్యవహరించి జపాన్‌కు గుండెకాయ అయిన హిరోషిమా, నాగసాకిలపై దాడిచేసి జపాన్‌ను భస్మీపటలం చేసింది. చివరకు జపాన్ కోలుకోవడం త్వరితగతిన అభివృద్ధి చెందడం వేరే విషయం. తనపై దాడిచేస్తే ఎటువంటి పరిణామాలు ఉంటాయో అమెరికా ఆనాడు దేశాలకు హెచ్చరిక చేసింది. దాంతో ప్రపంచంలో అగ్రదేశంపై ఏదేశం దాడి చేయడానికి ప్రయత్నించదు. సాహసించదు. కేవలం మాటల తూటాలతోనే ఆ దేశాన్ని కవ్విస్తాయి. కాని ప్రత్యక్షంగా అమెరికాతో యుద్ధానికి దిగితే అది ఆయా దేశాలకే నష్టమనే విషయంఅన్ని దేశాలకు తెలుసు. కనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్‌కు అత్యంత నైపుణ్యం ఉన్న ఆయుధాలు అమెరికా ఇచ్చి ఉక్రెయిన్‌కు తోడ్పడుతోంది. ఇది రష్యాకు తెలిసి కూడా అమెరికాను నిలువరించడం లేదు. అమెరికాను నిలువరించే బలం రష్యాకు లేనట్లు ఆదేశం అనుకుంటుందా! అనే ప్రశ్న అందరిని ఆలోచనలకు గురి చేస్తోంది. అమెరికాకు బైడెన్ పరిపాలనాల కాలం నుంచి ఉక్రెయిన్‌కు భారీ సైనిక సహాయం అందించింది ఇది జగమెరిగిన సత్యం. అమెరికా, రష్యా రెండు కలవడితే మాత్రం అది పెద్ద భయానక వాతావరణం, విపరీతమైన ఆర్థికమాంద్యం. కరవు, ఆకలి చావులు, తిరోగమనంపై విశ్వంలోని చాలా దేశాలు ఎదుర్కొంటాయి. కాని అమెరికాకు ఏఇబ్బంది ఉండదు. అందుకే రష్యా అమెరికాపై దాడిచేయడానికి సాహసించడం లేదు. సాహసించదు కూడా. ఎంత ఉన్న ఆంక్షలు విధించాల్సిందే. చాలా వరకు రష్యాకు కూడా ఏ ఇబ్బంది ఉండదు. ఎందుకంటే అది పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. అమెరికా, రష్యాలు ఒక్కటై అన్ని విషయాల్లో, అన్ని రంగాల్లో పరస్పరం స్నేహం కుదుర్చుకుంటే ఇక యుద్ధాలు ఉండవు. ఏ దేశం భయాందోళనకు గురి కాదు. ఇక్కడ రెండు దేశాలు ఒకమాటపై నిలబడాలి. ప్రస్తుతం అయితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడిప్పుడే సమిసిపోయేటట్లు లేదు. యుద్ధం ఆగాలంటే అర్థవంతమైన చర్చలుముఖ్యం. ఆ చర్చలలో దేశాలు కూడా చిత్తశుద్ధితో నడుచుకోవాలి. దేశాల అభివృద్ధి, పౌరుల రక్షణ, శాంతి అనే మాటలకు అన్ని దేశాలు కట్టుబడి ఉండాలి. అప్పుడే దేశాల మధ్య యుద్ధాలు ఆగిపోతాయి. తద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుంది. ●

# గిరిజన యూనివర్శిటీ హామీ ఏమైంది?

జటావత్ హనుము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014, సెక్షన్ 93, షెడ్యూల్ 13(3)లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గిరిజన యూనివర్సిటీలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం జిల్లాలో గత యేడాది గిరిజనయూనివర్సిటీ ప్రారంభించినా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ములుగుజిల్లాలో 400ఎకరాలలో స్థల సేకరణ కూడా చేశాయి. కానీ ఏడు సంవత్సరాలు గడచినా ఇంకా గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభం కాలేదు. కేంద్రప్రభుత్వం వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం, నిధులు విడుదల చేయకపోవడంవల్ల తీవ్ర ఆలస్యం జరుగుతోంది. చట్టంలోని మిగిలిన విద్యాసంస్థలు అనేకం తాత్కాలిక భవనాలలోనైనా ప్రారంభమయ్యాయి. కాని గిరిజన యూనివర్సిటీ మాత్రం దానికి కూడా నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వానికి గిరిజనుల పట్ల, వాళ్ల ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఏ ప్రాంత అభివృద్ధికైనా విద్యారంగంలో పురోగతి చాలా అవసరం. గిరిజన నిరక్షరాస్యత అధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇది ఇంకా అవసరం. అక్షరాస్యతలో తెలంగాణ 66.5 శాతంతోనూ, 32స్థానాలలో అట్టడుగున ఉన్నాయి. దేశ సగటు అక్షరాస్యత 74.4శాతంకంటే కూడా బాగా తక్కువ అక్షరాస్యత తెలుగు రాష్ట్రాలలో ఉండడం అభివృద్ధికి ఏరకంగా సంకేతం? గిరిజనులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం గిరిజన విశ్వవిద్యాలయాల ప్రధానలక్ష్యం. ఆధునిక విజ్ఞానాన్ని, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని గిరిజన సంప్రదాయాలను, భాషలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించడం, వీటిపై పరిశోధనలు జరపడం, గిరిజనుల సంప్రదాయ వైద్యపద్ధతుల అధ్యయనం, అటవీ సంపద ఆధారంగా జరిగే ఆర్థిక కార్యక్రమాలు, వృక్షజంతుజాలం వంటి అంశాలపై ఆధునిక పద్ధతులు వినియోగించి అభివృద్ధి చేయడం, వివిధ గిరిజన తెగల అవసరాలకు అనుగుణంగా పథకాలను, అభివృద్ధి నమూనాలను వారే తయారు చేసుకునేలా తర్ఫీదునివ్వడం, ప్రోత్సహించడం, వారు సామాజిక, ఆర్థిక, విద్యారంగాలలో అభివృద్ధిని సాధించేలా వివిధరకాల బోధనలు నేర్పడం వంటివి గిరిజన విశ్వవిద్యాలయాల విశేష లక్ష్యాలుగా ఉంటాయి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు పార్లమెంటులో ప్రత్యేకంగా చట్టం చేయాలి. కాని నేటికీ కేంద్ర ప్రభుత్వం ఆ పని చేయలేదు. రెండవది కేంద్రప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కేంద్ర నిపుణుల బృందం తెలిపింది. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఈ ఏడుసంవత్సరాల కాలంలో అదీ ఈ సంవత్సరం బడ్జెట్‌లో మాత్రమే రూ.10 కోట్లు కేటాయించింది. అయితే ఆ నిధులను కూడా విడుదల చేయలేదు. ఒక గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు గిరిజనాభివృద్ధికి ఎలా సహకరిస్తుందో తెలియాలంటే ప్రస్తుతం దేశంలో ఉన్న ఒకేఒక కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ గురించి తెలుసుకోవాలి. అది మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ అనే ప్రాంతంలో ఉంది. దీని ఏర్పాటుకు 2007లో కేంద్ర ప్రభుత్వం 'ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ చట్టం 2007'ను చేసింది. 400 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ యూనివర్సిటీలో 30 డిపార్ట్‌మెంట్లు, వివిధ కోర్సులు డిగ్రీ నుంచి పిజి, రీసెర్చ్ వరకు ఉన్నాయి. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ప్రాంగణమంతా తీర్చిదిద్దబడింది. గిరిజన భాషలను, సంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షించే ప్రత్యేక అధ్యయనాలు ఇక్కడ జరుగుతున్నాయి. గిరిజన భాషల అర్థాలతో కూడిన నిఘంటువును తయారు చేస్తున్నారు. లిపి లేని గిరిజన భాషలకు ప్రత్యేక లిపిని రూపొందించే కృషి చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన హాస్టల్ సదుపాయాలు, లైబ్రరీ, నైపుణాభివృద్ధి సంస్థలు అందుబాటులో ఉండడంతో విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడుతున్నాయి. కేవలం విద్యార్థులకే కాక ఆ ప్రాంతంలోని గిరిజనులకు తేనె తయారీ, సోయాబీన్స్ పాలు, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి వివిధఅంశాలపై శిక్షణ ఇవ్వడంతో వారికి కూడా ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ఫలితంగా మొత్తం ఆ ప్రాంత అభివృద్ధికి ఈ యూనివర్సిటీ ఏర్పాటు ఉపయోగపడుతోంది. అటువంటి యూనివర్సిటీని ఇక్కడ కూడా మరింత మెరుగ్గా ఏర్పాటు చేస్తే మొత్తం ఆ ప్రాంత అభివృద్ధికి సహాయకారిగా ఉంటుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్థానిక విజ్ఞానాన్ని వినియోగించుకోవడం, అడ్మిషన్లలో స్థానిక గిరిజనులకు ప్రాధాన్యత నివ్వడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా మరింతఅభివృద్ధి సాధించడం సాధ్యమవుతున్నది. ఇన్ని ప్రయోజనాలున్నా కేంద్రప్రభుత్వంమాత్రం వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఇంకే మాత్రం జాప్యం లేకుండా తక్షణం అన్నిచర్యలు చేపట్టాలి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన చట్టాన్నిచేయాలి. ఈ పార్లమెంటు సమావేశాలలో బిల్లుపెట్టి ఆమోదించాలి. వైస్‌ఛాన్సలర్, ఇతర సిబ్బందిని వెంటనే నియమించి, నిర్మాణ పనులను ప్రారంభించాలి. నిర్మాణం పూర్తయ్యేలోగా తాత్కాలిక క్యాంపస్‌నుంచి క్లాసులు ప్రారంభించాలి. ఈ విధంగా గిరిజనుల గోడు విని వాళ్లను ఉన్నత విద్యాభివృద్ధిపథంలో ప్రయాణించే విధంగా కేంద్రప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంపట్ల వివక్ష చూపించకుండా రాష్ట్ర విభజన హక్కుల ప్రకారం రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకై కృషి చేయాల్సిన అవసరం కేంద్రప్రభుత్వంపై ఉన్నది. ●



# మహాపంచాయత్‌పై ఢిల్లీ పోలీసుల ఉక్కుపాదం!



న్యూఢిల్లీ, ఆగస్టు 22: కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల సుదీర్ఘపోరాటంతో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చక పోవడంతో తిరిగి ఉద్యమబాట పడుతున్నట్లు రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఇందులోభాగంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో మహాపంచాయత్ నిర్వహించేందుకు పోలీసులు అనుమతించకపోయినా వేలాదిగా రైతులు తరలివస్తున్నారు. జంతర్‌మంతర్ వద్దకు కర్ణాటక, యుపి, పంజాబ్, హర్యానా రాష్ట్రాలనుంచి వేలాదిగా రైతులు అక్కడకు చేరుకున్నారు. గత ఏడాది కేంద్రం తమకు హామీ ఇచ్చినవిధంగా ఎంఎస్‌పికి చట్టబద్ధత, విద్యుత్‌సవరణల బిల్లును రద్దుచేయడం వంటివి ఇప్పటికీ చేయలేదని సంయుక్త కిసాన్‌మోర్చా ప్రతినిధి అభిమన్యు సింగ్ కోహార్ తెలిపారు. అయితే తమ మహాపంచాయత్‌కు పోలీసులు ఇప్పటికీ అనుతులు ఇవ్వలేదన్నారు. గతరాత్రినుంచే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లనుంచి వచ్చే రైతులను అడ్డగించి జంతర్‌మంతర్‌కువెళ్లకుండా కట్టడిచేసారని, వారిని గురుద్వారా బంగ్లాసాహిబ్, రాకాబ్‌గంజ్, మోతీబాగ్‌ప్రాంతాలకు తరలించి ఆ తర్వాత విడుదల చేసారని కోహార్ తెలిపారు. ఇప్పటికే కొందరురైతులు వివిధరాష్ట్రాలనుంచి ఢిల్లీకి చేరుకున్నారని, అంతకు ముందు ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని కోహార్ తెలిపారు. అందువల్లనే తమ డిమాండ్ల సాధనకు భవిష్యత్‌కార్యాచరణపై చర్చించేందుకు మహాపంచాయిత్ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. జంతర్‌మంతర్‌కు వేలాదిగా రైతులు తరలివస్తుండటంతోఢిల్లీలోని ఘాజీపూర్‌సరిహద్దువద్ద వాహణ ట్రాఫిక్ నిలిచిపోయింది. సింగు సరిహద్దు, టిక్రీ సరిహద్దుల్లోకూడా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రాజధాని నగరంలోకి వచ్చే అన్ని వాహనాలను తనిఖీచేసిన అనంతరమే విడుదల చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఘాజీపూర్ సరిహద్దు వద్ద బారులు తీరిన వాహనాలు కనిపించాయి. వీటిని పోలీసులు తనిఖీలుచేసి పంపిస్తున్నారు. సింగు సరిహద్దువద్దకూడా ఇదేపరిస్థితి నెలకొన్నది. అదనపు పికెట్లు ఏర్పాటుచేయడంతోట్రాఫిక్ రాకపోకలు కొంత నెమ్మదించాయి. రద్దీని అనుసరించి ట్రాఫిక్ క్రమబద్దీకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సింగూ, ఘాజీపూర్ సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసామన్నారు. టిక్రీ సరిహద్దుల్లోను, రైల్వే ట్రాక్‌లు, మెట్రోస్టేషన్లలో ఎలాంటి సంఘటనలకు తావులేకుండా గట్టిభద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టాల్‌స్టాయ్ మార్గ్, సంసద్‌మార్గ్, జన్‌పథ్‌రోడ్డు, అశోక రోడ్డు, ఔటర్ సర్కిల్ కన్నాట్‌ప్లేస్, బాబా ఖరక్‌సింగ్‌మార్గ్, పండిట్ పంత్‌మార్గ్‌లలో వాహనదారులు వెళ్లవద్దని ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు.



## నిందితుడిపై దాడిచేసిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

ఆర్కాన్సాస్(అమెరికా), ఆగస్టు 22: ఒక నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో ఆతడిని కిందపడేసి కొట్టిన వీడియో సోషల్‌మీడియాలో వెలుగులోకి రావడంతో ముగ్గురు పోలీస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. యుఎస్ఎ టుడే వివరాలప్రకారం ఈ సంఘటన ఆర్కాన్సాస్‌లోని క్రాఫోర్డ్ కౌంటీలో జరిగింది. ముగ్గురు పోలీస్ అధికారులు అరెస్టుచేసిన వ్యక్తిపై కూర్చుని ఆతడిపై పిడిగుద్దులుకురిపించారు. ఆతని తలపై కొడుతూ నేలపైకి తలను అనేకసార్లు కొట్టడం కనిపించింది. వీరిలో ఒకరు ఆ వ్యక్తిని టార్గెట్‌గా చేసుకుని వీడియో తీస్తున్న మహిళను వెంటనే ఆది వేయాలని హెచ్చరించారు. సోషల్‌మీడియాలో ఈసంఘటనపై నిరసన వెల్లువెత్తడంతో క్రాఫోర్డ్ కౌంటీ షరీఫ్ జిమ్మీ డమాంటే ఈ సంఘటనలో పాల్గొన్న ఇద్దరు డిప్యూటీలు క్రాఫోర్డ్ కౌంటీ ఆఫీసులో విధుల్లో ఉన్నారని, మూడో అధికారి మల్బెరీ పోలీస్‌శాఖలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురిని సస్పెండ్‌చేసినట్లు షరీఫ్ ఆఫీస్ ప్రకటన విడుదల చేసింది. వెంటనే దర్యాప్తుచేయాలని పోలీసులను ఆదేశించింది. అలాగే మల్బెరి పోలీస్ ఛీఫ్ షానన్ గ్రెగొరి కూడా ఈ సంఘటనలో పాల్గొన్న అధికారిని సెలవుపై వెళ్లాలని ఆదేశించామని, దర్యాప్తు నివేదిక అందాక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్కాన్సాస్ గవర్నర్ హచిన్‌సన్ స్పందిస్తూ వీడియో సాక్ష్యం ఆధారంగానే ఈసంఘటనపై దర్యాప్తుజరుగుతుందని వెల్లడించారు. ఆదివారం ఉదయం ఒక స్టోర్‌లోని వ్యక్తిని మరొక వ్యక్తి బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో వెంటనే వెళ్లి చర్యలు చేపట్టినట్లు తేలింది. అనుమానితుడు రాండాల్ వర్సెస్టర్‌గా గుర్తించారు. కుత్తుక కోసేస్తాననికూడా బెదిరించినట్లు ఫిర్యాదులు అందాయని వారు చెప్పారు. నిందితుడితో అధికారులు ముందు శాంతియుతంగా చర్చలుజరిపారని, అయితే నిందితుడు ముగ్గురు అధికారుల్లో ఒకరిపై దాడికి ప్రయత్నించాడని, అధికారులు ప్రతిఘటించే క్రమంలో ఆతడిపై చేయిచేసుకోవాల్సి వచ్చిందని పోలీస్ అధికారులు తెలిపారు. నిందితుడు వర్సెస్టర్‌ను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సచేయించారని, క్రాఫర్డ్ కౌంటీజైలుకు తరలించారని తెలిపారు. వర్సెస్టర్‌పై ప్రతిఘటించడం, లొంగిపోయేందుకు తిరస్కరించడం, నేరానికి పాల్పడే సామగ్రిని కలిగి ఉండటం, దౌర్జన్యంగా జొరబడటం, నేరపూరిత చర్యలకు పాల్పడటం, ఇతరులను బెదిరించడం రెండోస్థాయి హింసాత్మక ధోరణి అవలభించాడన్న అభియోగాలపై కేసు నమోదు చేసారు.

# ఇకపై వర్సిటీల్లో విశిష్టనిపుణులు

### ఉన్నత విద్యాసంస్థల్లోను వీరి తాత్కాలిక సేవలు
### యుజిసి కమిటీ సమావేశంలో ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 22: విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో తాత్కాలిక ప్రాతిపదికన విశిష్ట నిపుణులను నియమించుకునే ప్రతిపాదన అమలుకు వస్తోంది. ఈ కొత్తకేటగిరీకింద ఫ్యాకల్టీ సభ్యులుగా నిపుణులను నియమించుకునే వెసులుబాటును యుజిసి కల్పిస్తోంది. గడచిన వారంలో యుజిసికి చెందిన 560వ సమావేశంలో ఈనిర్ణయం ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ప్రాక్టీస్ ఆఫ్‌ప్రొఫెసర్స్ పేరిట కొత్తస్కీం వచ్చేనెలలో నోటిఫై అవుతుందని అంచనా. ఇంజనీరింగ్, సైన్స్, మీడియా, సాహిత్య, వ్యవస్థాపకత, సామాజిక శాస్త్రాలు, ఫైన్ ఆర్ట్స్, సివిల్ సర్వీసెస్ సాయుధ దళాల వంటి రంగాలకు చెందిన నిపుణులు నియామకానికి అర్హులు. కనీసం 15 సంవత్సరాలు సేవ లేదా అనుభవంతో వారు నిర్వహించిన వృత్తి లేదా ప్రాక్టీలో నైపుణ్యాన్ని నిరూపించుకున్నవారు సీనియర్‌స్థాయిలో, ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్లకు అర్హులు.

వారికి బదులుగా విశిష్టమైన వృత్తిపరమైన అనుభవం ఉన్నట్లయితే ఈస్థానానికి అధికారిక విద్యార్హతలను కూడా నిబంధనగా అమలు చేయరని రాబోయే విద్యా సంవత్సరంనుంచే ఈ విశిష్ట నిపుణుల నియామకాలు అమలుకువస్తాయని యుజిసి వెల్లడించింది. ప్రొఫెసర్ స్థాయిలో అధ్యాపకుల నియా మకంకోసం నిర్దేశించిన ఇతర అర్హతా ప్రమాణాలు కూడా వీరికి వర్తించవు. వాటినుంచి మినహాయింపు ఉం టుంది. ఉన్నతవిద్యా సంస్థలకు మంజూరయిన పోస్టుల్లో ఈ విశిష్టనిపుణుల నియామకాలు పదిశాతానికి మించకూడదు. అధ్యాపకులు మూడు విభాగాల్లో ఉంటారు. పరిశ్రమల ద్వారా నిధులు పొందే ప్రాక్టీస్‌ప్రొఫెసర్లు, వారి స్వతంత వనరులనుంచి ఉన్నతవిద్యాసంస్థల నుంచి నిధులు పొందేవారు, గౌరవ ప్రాక్టీస్‌ప్రొఫెసర్లు మూడు కేటగిరీల్లో ఉంటాయి. వీరి నియామకాలు రెగ్యులర్ ఫ్యాకల్టీ పోస్టులనుంచి ఎలాంటి ప్రభావం ఉండదని బోధనావృత్తిలో ఉన్నవారికి, పనిచేసి లేదా చేస్తున్న,పదవీ విరమణచేసిన వారికికూడా ఈపథకం వర్తించదని యుజిసి మార్గదర్శకాలు రూపొందించింది. నియామకం ఇచ్చినసంస్థలో గరిష్టంగా మూడేళ్లకుపైబడి మించకూడదని తేలింది.అసాధారణమైన సందర్భాల్లో ఒకసంవత్సరం పొడిగించే అవకాశం ఉంటుంది. మొత్తం సేవలు ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు సంవత్సరాలకు మించకూడదని తేలింది. కోర్సులు, పాఠ్యాంశాల అభివృద్ధి రూపకల్పనలో వీరు భాగస్వాములవుతారు. సంస్థాగత విధానాలకోసం కొత్తకోర్సులను పరిచయంచేయడం, ఉపన్యాసాలు,కొత్త ఆవిష్కరణలు కొత్తప్రాజెక్టుల్లో విద్యార్థులను ప్రోత్సహించడం




వంటివి వీరి ప్రధాన విధులుగా ఉంటాయి. వర్సిటీల ఉపకులపతులు, డైరెక్టర్లు, ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్‌పదవులకు ప్రముఖ నిపుణులనుంచి నామినేషన్లకు ఆహ్వానించవచ్చు.

వారు తమ దరఖాస్తులను సవివరమైన బయోడేటా, ఉన్నతవిద్యాసంస్థకు అందించే సహకా రంపై సంక్షిప్త నివేదికలుతో ఉపకులపతులకు పం పించవచ్చు. వీరి అభ్యర్థనలను వర్సిటీ లేదా ఉన్నత విద్యాసంస్థలోని ఇద్దరుసభ్యులు,ఒక బయటి నిపుణుడు ఉన్న కమిటీ పరిశీలనచేసి ఆమోదం తెలుపుతుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,531, మృతులు 36

### దేశంలో మొత్తం బాధితులు 4,43,48,960

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు22: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,531కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనాబారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,48,960కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి వరకు 4,37,23,944మంది కోలుకోగా 97,648మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనాతో మృతి చెందినవారిసంఖ్య 5,27,368కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59శాతంగాఉంది.దేశంలో కరోనాకారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 80,84,383కి చేరగా, 79,24,547మందివరకు కోలుకున్నారు.1,48,195మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 67,44,387కి చేరింది. అందులో 66,65,823మంది కోలుకున్నారు. 70,713 మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,40, 831కి చేరింది. అందులో 39,90,113 మంది కోలుకున్నారు.40,210మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 35,63,322కి చేరింది. అందులో 35,19,342 మంది కోలుకున్నారు. 38,033 మంది మరణించారు.

# ప్రతి పదిలక్షల జనాభాలో 77వేల మందికి కరోనా

### • ప్రపంచంలో 60.12కోట్లమందికి వైరస్ • 64.72 లక్షలమంది మృతి



జెనీవా, ఆగస్టు 22: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల మందిలో 77,128 మందికి కరోనా సోకుతుంటే వారిలో 830.3 మంది చనిపోతున్నారు. సోమవారం నాటికి ప్రపంచదేశాల్లో 60.12 కోట్లమందికి కరోనాసోకి 64.72 లక్షలమంది చనిపోయారు. మరో 43,912 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.91 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాబాధితులు 21.89 కోట్లమందివరకూ ఉంటే వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9409మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో కొట్టుమిట్టాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 11.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 9608 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.రికవరీలు 10.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.02 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 14.61 లక్షలమంది చనిపోయారు. మరో 13,215 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.33 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.23 లక్షలమంది చనిపోయారు. మరో 10,550 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.88 లక్షలమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,285 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,353 మందిపరిస్థితి ఆందోళనగానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.20 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 18,757 మందిచనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,82,584 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## నిరుద్యోగుల నిరసనపై అదనపు మేజిస్ట్రేట్ కండకావరం

### లాఠీతో అభ్యర్థిని చితకబాదిన వైనం



పాట్నా,ఆగస్టు 22: ఉపాధ్యాయపోస్టులకోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులపై పాట్నాపోలీసులు సోమవారం లాఠీఛార్జి చేసారు. ఉపాధ్యాయ నియామకాల్లో జరుగుతున్న జాప్యానికి నిరసనగా వీరంతా పాట్నాలో నిరసనప్రదర్శన నిర్వహించారు. పాట్నాఅదనపు జిల్లా మేజిస్ట్రేట్ కెకె సింగ్ స్వయంగా రంగంలోకి దిగి ఒక నిరసనకారుడిని పోలీసులవద్దనున్న లాఠీ తీసుకుని చితకబాదుతూ తన కండకావరాన్ని చూపించారు. నిరసనకారుల్లోంచి ఒక యువకుడిని లాగి కింద పడేసి పోలీసు లాఠీతో ఆతడిని కొడుతున్న విడియో సోషల్ మీడియాలో హల్‌చల్‌చేసింది. పోలీసులు నిరుద్యోగ అభ్యర్థులను చెదరగొట్టేందుకు జలఫిరంగులు కూడా ప్రయోగించారు. జిల్లా మేజిస్ట్రేట్ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు. ఒక కమిటీని నియమించి సత్వర విచారణపూరిచేసి నివేదిక ఇవ్వాలని కోరారు. అదనపు జిల్లామేజిస్ట్రేట్ లాఠీతో నిరుద్యోగులపై విరుచుకుపడిన సంఘటనపై జిల్లామేజిస్ట్రేట్ అసంతృప్తి వ్యక్తం చేసారు. డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ కూడా ఈసంఘటనను తీవ్రంగా పరిగణించారు. ఇందుకు సంబంధించి బాధ్యులని తేలిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## బిజెపి ముందు తలవంచను: మనీశ్ సిసోడియా



న్యూఢిల్లీ, ఆగస్టు 22: నూతన మద్యం విధానంలో అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటోన్న ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఓ కీలక విషయం వెల్లడించారు. బిజెపి నుంచి తనకు ఆఫర్ వచ్చిందని తెలిపారు. తనపై ఉన్న కేసుల్ని మూసివేసేందుకు ఆప్‌నువదిలి, బిజెపిలో చేరాలని కోరుతూ ఆ ఆఫర్‌పంపారన్నారు. కానీ నేనొక రాజ్‌పుత్‌ను. మహా రాణాప్రతాప్ వారసుడిని. నేను నా తలనైనానరుక్కుంటాను కానీ,అవినీతి కుట్రదారుల ముందు మాత్రం తలవం చను. నాపై పెట్టినవన్నీ తప్పుడు కేసులే.మీరు ఏంచేయాలనుకుంటే అదిచేసు కోండి. నాకొచ్చిన సందేశానికి ఇదే నా సమాధానం' అంటూ మనీశ్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.


# భారత్‌లో కీలక నేతపై ఆత్మాహుతి దాడికి కుట్ర




## రష్యాలో పట్టుబడిన ఐఎస్ బాంబర్

మాస్కో, ఆగస్టు 22: భారత్‌లోని ఉన్నతస్థాయి రాజకీయ నాయకుడిపై ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడేందుకు శిక్షణపొందిన ఒక ఐసిస్ ఉగ్రవాదిని రష్యా అధికారులు పట్టుకున్నారు. మధ్య ఆసియా దేశం అయిన రష్యాలో ఈ ఉగ్రవాదిపట్టుబడటం వెనుక మహ్మద్‌ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే అత్యున్నతస్థాయి నేతను హత్యచేయాలని ఆత్మాహుతి శిక్షణ పొందినట్లు తేలింది. దేశంలోని టాప్ నిఘా వ్యవస్థ ఎఫ్ఎస్‌బి ఉగ్రవాదిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ బోర్డు వివరాలప్రకారంచూస్తే ఏప్రిల్‌నుంచి జూన్ మధ్య కాలంలో ఉగ్రదాడి నిర్వహించేందుకుగాను ఈ విదేశీ ఉగ్రవాదికి శిక్షణ ఇచ్చారని టర్కీ ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. అదుపులోకి తీసుకున్న ఉగ్రవాది మధ్య ఆసియా దేశానికి చెందినవాడని, భారత్‌లోని పాలనలో ఉన్న అధికార పార్టీలో అత్యున్నతస్థాయి వ్యక్తిని హత్యచేసేందుకు ఆత్మాహుతి బాంబరుగా మారినట్లు ఎఫ్ఎస్బీ వెల్లడించింది. టెలిగ్రామం మెసెంజర్ ఖాతాలద్వారా ఈ సైద్ధాంతిక ఉగ్రవాది వ్యవహారం మొత్తం వెలుగులోకి తెచ్చారు. ఇస్తాంబుల్‌లో ఇసిస్‌ప్రతినిధితో పలు సార్లు ఈతడు కలుసుకున్నట్లు ఎఫ్ఎస్బీ పౌరసంబంధాల అధికారి తెలిపారు. ఐఎస్ చీఫ్ ఆదేశాలమేరకు తాను రష్యాకు వెళ్లాలని చెప్పారని, భారత్‌కువెళ్లేందుకు అవసరమైన పత్రాలు సాధించిన తర్వాత భారత్‌కువెళ్లి అక్కడ ఉగ్రచర్యల్లోకి ప్రవేశించాలని చీఫ్ ఆదేశాలు అందినట్లు తెలిపారు. మహ్మద్ ప్రవక్తను కించపరిచిన భారత్‌లోని అత్యున్నతస్థాయి నేతను హత్యచేసేందుకు తాను భారత్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. ఇంటరాగేషన్ చేస్తున్న విడియోను రష్యా సిపిఆర్ సోమవారం విడుదల చేసింది. ఇందుకోసం తనకు ప్రత్యేకశిక్షణ కూడా ఇచ్చారని, శిక్షణ తర్వాతనే తాను రష్యాకు వచ్చానని, అక్కడినుంచి భారత్‌కు వెళ్లేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. బిజెపి అధికారప్రతినిధి నుపుర్ శర్మ పార్టీ ఢిల్లీ విభాగంలో పనిచేసే నవీన్‌జిందాల్‌ను పార్టీ హైకమాండ్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అత్యంతక్రూరమైన ఐసిస్, అనుబంధ సంఘాలు ఇరాక్, సిరియాల్లో అనేక దాడులకు బాధ్యత వహించిన సంఘాలను భారత్‌లోను చట్టవ్యతిరేక సంస్థలుగా నిషేధం విధించారు. హటాత్తుగా సోవియట్ ఎఫ్ఎస్బీ అధికారులు చేసిన ప్రకటనతో ఇపుడు భారత్‌లోని ప్రధాన నగరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు.

## బీహార్ సిఎం నితీష్‌కు షాక్.. దాడి చేసిన 13 మంది అరెస్ట్



పాట్నా, ఆగస్టు 22: బీహార్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బీహార్ సిఎం నితీష్ కుమార్‌కు తృటిలో చేదు అనుభవం తప్పింది. సిఎం కాన్వాయ్‌పై దాడి జరిగిన ఘటన రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘట నలో పోలీసులు 13 మందిని అరెస్ట్ చేశారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. బీహార్‌లో ఇటీలే మహాఘట్ కూటమితో కొత్త ప్రభుత్వం ఏర్పడిన సంగతి విదితమే. కాగా సిఎం నితీష్ కుమార్ సోమవారం గయా పట్టణంలో పర్యటించాల్సి ఉంది. ఈ పర్యటనలో భాగంగా నితీష్ కుమార్, గయాకు హెలీకాప్టర్‌లో వెళ్లగా, లోకల్‌గా తిరిగేందుకు ఆయన కాన్వాయ్ అక్కడికి బయలుదేరింది. ఈ నేపథ్యంలో పాట్నా-గయా హైవేపై సంచలన ఘటన చోటు చేసుకుంది. అక్కడ కొందరు వ్యక్తులు నిరసనలు తెలుపుతున్నారు. గౌరీచక్ ప్రాంతానికి చెందిన వ్యక్తి కొద్దిరోజులుగా తప్పిపోవడం ఆ తర్వాత శవమై కనిపించడంతో కలకలం మొదలైంది. ఈ ఘటనలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ వారుఆందోళనలు చేస్తున్నారు. ఇదే సమయంలో సిఎం కాన్వాయ్ అటుగా రావడంతో నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కోపోద్రి క్తులైన యువకులు కార్లపై రాళ్లు విసిరారు. దీంతో కాన్వాయ్‌లోని నాలుగు కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. కాగా వారి దాడి సందర్భంగా సిఎం కారు లో లేకపోవడం, ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాన్వాయ్‌పై దాడికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులను చెదరగొట్టి కాన్వాయ్‌ను అక్కడి నుంచి పంపించారు. తాజాగా ఈ ఘటనతో సంబంధం ఉన్న 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇక సిఎం కాన్వాయ్‌పై దాడి ఘటన బిజెపి అనుకూలంగా మారింది. ఈ క్రమంలో బిజెపి నేతలు స్పందిస్తూ బీహార్‌లో మళ్లీ అక్రమార్కుల రోజులు వచ్చాయని చెప్పడానికి ఇదే నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.

## ఢిల్లీ వారణాసి బుల్లెట్‌రైల్‌ప్రాజెక్టుపై చేతులెత్తేసిన రైల్వే!

### హైవే-2లో అనేక వంపులున్నాయని వెల్లడి



న్యూఢిల్లీ, ఆగస్టు 22: దేశరాజధాని ఢిల్లీనుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం, ప్రధానిమోడీ సొంత నియోజకవర్గం అయిన వారణాసికి ప్రతిపాదించిన బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈప్రాజెక్టుసాధ్యాసాధ్యాలపై రూపొందించిన నివేదికను రైల్వేబోర్డు తిరస్కరించింది. ఆమార్గంలో అనేక వంపులున్నాయని, అలాంటి మార్గంలో 350 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్‌రైలు నడపడం అసాధ్యమని తేల్చిచెప్పింది. రైల్వేబోర్డు కార్యదర్శి ఆర్ఎన్‌సింగ్ నేతృత్వంలో బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపై గత వారం నిర్వమించిన సమీక్ష సమావేశంలో ఈనిర్ణయం వెలువడింది. ఢిల్లీ వారణాసి మార్గంలో 800 కిలోమీటర్లకు పైగా పొడవైన మార్గంలో బుల్లెట్‌రైలు కారిడార్‌ను నిర్మించాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఈ ప్రాజెక్టును సాధ్యాసాధ్యాల అధ్యయన నివేదికనునేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్‌తాజాగా అందచేసింది. నేషనల్ హైవే2 పొడవునా చేపట్టాలని, భూసేకరణ సులువు కావడంతోపాటు నిర్మాణ వ్యయం తగ్గుతుందని తన నివేదికలో వెల్లడించింది. గత వారం జరిగిన సమావేశంలో చర్చజరిగింది. ఎన్‌హెచ్2 గుండా అనేక చోట్ల మలుపులున్నాయని, అలాంటి మార్గంలో 350 కిమీ వేగంతో రైలు నడపలేమని సమా వేశంలో వెల్లడించారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ముంబయి అహ్మ దాబాద్ బుల్లెట్‌ప్రాజెక్టుపై రైల్వే బోర్డు ప్రస్తుతం దృష్టిపెట్టింది. ప్రాజెక్టు ఆల స్యం కారణంగా ఇప్పటికే అంచనా వ్యయం 1.50 లక్షలకోట్లకు చేరిందని అధికారులు చెపుతున్నారు. హైస్పీడ్ కారిడార్ నిర్మాణానికి ఒక్కోకిలో మీటర్‌కు రూ.200 కోట్లు ఖర్చువుతుంది. ఈక్రమంలోనే సెమీ హైస్పీడ్ రైళ్ల వందేభారత్ రైళ్లను నడపడం మంచిదని రైల్వేబోర్డు అభిప్రాయపడుతోంది. 160 నుంచి 200కిలోమీటర్ల వేగంతో నడిచే ఈ రైళ్లురాబోయే మూడేళ్లకాలంలో వివిధ మార్గాల్లో 400 వరకూ అందు బాటులోకి రానున్నాయి.

## పాక్ మాజీ ప్రధానికి ఊహించని షాక్..



ఇస్లామాబాద్,ఆగస్టు 22: పాకిస్థాన్‌మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఏ క్షణంలోనైనా అరెస్ట్‌కావచ్చు. ఉగ్రవాద నిరోధకచట్టం కింద ఇమ్రాన్‌ఖాన్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.ఆగస్టు 20నఇమ్రాన్‌ఖాన్ ఐజిని, జడ్జీని బెదిరించారని ఆ తర్వాత ఇమ్రాన్‌పై కేసు నమోదైంది. అయితే పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్(పిఐటి) నాయకులు సోమవారం తెల్లవారుజామున కూడాఈ హెచ్చరికలు జారీచేశారు. ఆగస్టు 20న ఇస్లామాబాద్‌లో జరిగినర్యాలీలో ఇమ్రాన్‌ఖాన్ దేశ వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్ని స్తున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఇస్లామాబాద్ ఐజి సహా పలువురు పోలీసు అధికారులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అందిన నివేదిక ప్రకారం, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చు. లేదంటే గృహ నిర్బంధంలోనైనా ఉంచవచ్చు.

## కేంద్ర మంత్రి అరెస్టు కోరుతూ సరిహద్దుల్లో నిర్బంధం

లక్నో, ఆగస్టు 22: యుపిలోని లఖీంపూర్ ఖేరీలో గతేడాది రైతుల్ని కారుతో తొక్కించిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాను అరెస్టు చేసి జైలుకు పంపినా బాధిత కుటుంబాలకు మాత్రం న్యాయం జరగలేదు. దీంతో సదరు కుటుంబాలు ఇప్పటికీ పరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు మరోసారి ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టాలని సంయుక్త్ కిసాన్ మోర్చా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-యుపి సరిహద్దు సమీపంలోని ఘాజీపూర్‌లో నిరసన తెలుపుతున్న రైతులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## జయలలిత మృతిపై కీలక ప్రకటన చేసిన ఎయిమ్స్ వైద్యులు



చెన్నై, ఆగస్టు 22: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత డెత్ మిస్టరీ ఎట్టకేలకు వీడింది. అపోలో ఆసుపత్రి తప్పేంలేదని, ఆమె తీసుకున్న కొన్ని రకాల ఆహారపదార్థాల వల్లే ఆరోగ్యం మరింత విషమించిందని స్పష్టం చేసింది ఎయిమ్స్. కేక్స్, స్వీట్లే ఆమె ప్రాణం తీశాయని స్పష్టం చేసింది ఎయిమ్స్ బృందం. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తర్వాత చికిత్స అందిస్తున్న సమయంలో ఆమె ద్రాక్ష, కేక్, స్వీట్లు తీసుకున్నారని, ఫలితంగా ఆమె ఆరోగ్యం మరింత క్షీణించిందని చెప్పారు. ఈ మేరకు జయలలిత మృతిపై కమిషన్‌కు ఎయిమ్స్ వైద్య బృందం మూడు పేజీల నివేదికను సమర్పించింది. అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చేరకముందే జయలలితకు బిపి, షుగర్, థైరాయిడ్ అధిక స్థాయిలో ఉన్నాయని ఎయిమ్స్ వైద్య బృందం తెలిపింది. అపోలో ఆసుపత్రిలో చేరడానికి ముందు ఆమె స్వీట్లు, కేక్, ద్రాక్షపళ్లను తిన్నారని ఆమె ఫ్యామిలీ డాక్టర్ శివకుమార్ వెల్లడించారు. 2016 సెప్టెంబర్ 28న ఆమె ఆరోగ్యం క్షీణించిందని, ఊపిరితిత్తుల సమస్య తలెత్తిందని వెల్లడించింది ఎయిమ్స్.అక్టోబర్7న ఆమెకు ట్రాక్టియోస్టమీ చికిత్సను ప్రారంభించారని తెలిపింది. అక్టోబరు 14 నుంచి లండన్ డాక్టర్ రిచర్డ్ బిలే, ఎయిమ్స్ వైద్యులు, అపోలో ప్రత్యేక వైద్యులు జయ కు చికిత్స అందించారని చెప్పింది. డిసెంబర్ 3వ తేదీ నాటికి జయ ఆరోగ్యం మరింత క్షీణించిందని, 4వ తేదీన శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని, దీంతో ఆమెకు ఎక్మో ఏర్పాటు చేసి 24 గంటల పటు పర్యవేక్షించారని పేర్కొంది. 5వ తేదీని ఆమె గుండె, మెదడు పనిచేయలేదని, ఆమె మృతి చెందారని చెప్పింది. జయకు అందించిన చికిత్సలో ఎలాంటి లోపం లేదని తన నివేదికలో స్పష్టం చేసింది.

## తీస్తాసెతల్వాద్ బెయిల్‌పిటిషన్‌పై 25కి విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 22: హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్‌మంజూరుపై గుజరాత్‌ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 2002లో గుజరాత్‌లోజరిగిన అల్లర్లకేసుల్లో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న అభియోగంపై తీస్తా సెతల్వాద్‌ను గుజరాత్ పోలీసులు అరెస్టుచేసారు. సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యుల బెంచ్ జస్టిస్ యుయు లలిత్ ఈ పిటిషన్‌ను విచరాణకు స్వీకరించింది. ఈ కేసును అత్యవసర విచారణకుసైతం అంగీకరించింది. సెతల్వాద్ తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్, అపర్ణభట్‌లు తమ వాదనలు వినిపించారు. కోర్టు పిటిషనర్ వాదనలు విన్నతర్వాత కేసును ఈనెల 25వ తేదీకి వాయిదావేసి ఆరోజు విధిగా విచారణ కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. విచారణప్రారంభంలోనే జస్టిస్ లలిత్ సిబాల్‌నుద్దేశించి ప్రశ్నిస్తూ బెంచ్‌లో తాను సభ్యునిగా కొనసాగడంలో ఏదైనా అభ్యంతరం ఉందా అని ప్రశ్నించారు. ఆయన గతంలో సోహ్రాబుద్దీన్‌షేక్ ఎన్‌కౌంటర్‌కేసులో వాదనలు వినిపించారు. తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని సిబాల్ స్పందించారు. ఆ తర్వాతనే విచారణప్రారంభించారు. సిబాల్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌పై తమ వాదనను వినిపిస్తూ జకియాజాఫ్రికేసులో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆ తీర్పులో ఉన్న వ్యాఖ్యలను అప్పగించినట్లుగా ఉందని, పిటిషనర్‌పై అంతకుమించి ఆరోపణలు లేవని వెనువెంటనే ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని ఆరోపించారు.

## ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు-2023ను
# విజయవంతం చేయాలి
### రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్



**సచివాలయం, ఆగస్టు 22, ప్రభాతవార్త :** వచ్చే ఏడాది విశాఖపట్నంలో నిర్వహించనున్న ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు-2023ను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పెట్టుబడులు మరియు వాణిజ్యం ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు నిర్వహణపై సోమవారం అమరావతి సచివాలయంలో పరిశ్రమల శాఖ సమావేశ మందిరంలో సిఐఐ ప్రతినిధులతోపాటు పలు ముఖ్యమైన శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలతో మంత్రి ప్రాధమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలు, వనరులకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను పెద్దఎత్తున ఆకర్షించేందుకు ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును వచ్చే ఏడాదిలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీల విస్తరణపై కూడా అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. సదస్సుకు ప్రత్యేక అంబాసిడర్‌ను నియమించుకోవాల్సిన అవసరం లేదని, అపాచీ, కియా, హీరో, బ్రాండిక్స్ తదితర జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులనే పరిశ్రమల ప్రమోటర్లుగా వినియోగించుకోవాలని వారి అభిప్రాయాలతో వాయిస్ రికార్డును, వీడియోలను రూపొందించి విస్తృత ప్రచారానికి ఉపయోగించుకోవాలన్నారు. ఈ పెట్టుబడుల సదస్సు లక్ష్యాలు, ప్రయోజనాలు ప్రతిబింబించే విధంగా అనుభవజ్ఞుడైన కన్సల్‌టెంట్ ద్వారా లోగోను మరియు థీమ్‌ను రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని పరిశ్రమ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.



దక్షిణ కొరియా కైస్ట్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ క్వాన్‌తో మిట్స్ కళాశాల చీఫ్ సైన్‌టిఫిక్ అధికారి ఈశ్వర్ సమావేశమైన దృశ్యం

# మిట్స్‌లో శాటిలైట్ పరిశోధనా కేంద్రంకు మార్గం సుగమం
### దక్షిణ కొరియా కైస్ట్ సహాయ సహకారాలు

**కురబలకోట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లెకు సమీపంలోని అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శాటిలైట్ పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. దక్షిణ కొరియాలోని పరిశోదనలో అగ్రగామిగా పేరుపొందిన కొరియా అడ్వాన్స్‌డు ఇన్స్టూట్‌ఆఫ్ టెక్నాలజి (కైస్ట్)తో తమ కళాశాలతో కలసి పరిశోధనలు చేయడానికి సంసిద్దత వ్యక్తపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. తమ కళాశాల తరపున కళాశాల చీఫ్ సైన్‌టిపిక్ అధికారి డాక్టర్ ఈశ్వర్, కైస్ట్ డైరెక్టర్ జనరల్ ప్రొపెసర్ క్వాన్‌తో కలసి సమావేశమై చర్చించినట్లు ఆయన తెలిపారు. కళాశాలలో త్వరలో స్థాపించనున్న శాటిలైట్ పరిశోదన గురించి ఆయనకు వివరించడం జరిగింది. కైస్ట్ సంస్థ తరపున అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రొపెసర్ క్వాన్ అంగీకారం తెలిపారన్నారు. మిట్స్ కళాశాల, కొరియా కైస్ట్‌ల మద్య పరిశోదనల అభివృద్ధికి కావాల్సిన సాంకేతిక, అధ్యాపకులు, విద్యార్థులకు పరిశోదనలో కావాల్సిన కార్యక్రమాలను సైతం అందజేస్తామని వారు సముఖత వ్యక్తపరిచినట్లు తెలిపారు. ఈ చర్చల్లో శాటిలైట్ టెక్నాలజి చీఫ్ శాస్త్రవేత్త డాక్టర్ ర్యూ పాల్గొన్నారు.



## తిరుమలలో మద్యం బాటిళ్లు పట్టివేత: స్థానికుడు అరెస్టు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకొండపై మద్యంబాటిళ్ళు తీసుకువస్తున్న స్థానికుడు బాలాజీనగర్‌కు చెందిన కె.శ్రీరాములు(45)ను ఎస్ఇబి అధికారులు పట్టుకున్నారు. అతని నుంచి 13క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అనంతపురంజిల్లాకు చెందిన శ్రీరాములు వ్యాపార రీత్యా తిరుమల బాలాజీనగర్‌లో స్థిరపడ్డాడు. తిరుమలకు మద్యం, మాంసం, ధూమపానం నిషేధం. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది తనిఖీలు చేసిన తరువాత అనుమతినిస్తారు. అయితే సోమవారం సాయంత్రం నిందితుడు శ్రీరాములు భద్రత సిబ్బంది తనిఖీల్లో పట్టుబడకుండా ఎలా తిరుమలకు మద్యం బాటిళ్ళను తీసుకువచ్చాడనేది విస్మయం కలిగిస్తోంది. తిరుమలలో సప్తగిరిఅతిధికాటేజీ గృహాల వద్ద అతను మద్యం కలిగిఉండగా ఎస్ఇబి సిఐ తిరుమలయ్య సిబ్బంది పట్టుకున్నారు. కాగా అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీల వైఫల్యం ఏ పాటిదనేది ఇదొక నిదర్శనం, టిటిడి సివిఎస్ఓ, అదనపు సివిఎస్ఓ అలిపిరి తనిఖీ కేంద్రంపై ఆకస్మిక తనిఖీలు చేస్తే తప్ప భద్రత సిబ్బంది. ఎస్‌పిఎఫ్ పోలీసుల ఆగడాలకు అడ్డుకట్ట వేయలేరనేది సమాచారం. మద్యం బాటిళ్ళను తీసుకువచ్చిన అతనిని అరెస్టుచేసి మంగళవారం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు సిఐ తెలిపారు.



నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఉషాశ్రీచరణ్

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
### స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం అంకంపల్లి వద్ద హంద్రీనీవా 9, 10 లిఫ్ట్ నుంచి శిర్పి, బెలుగుప్ప చెరువులకు కృష్ణా జలాలతో హంద్రీనీవా లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రి ఉషాశ్రీ చరణ్ సోమవారం నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మాజీ ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు, పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# సీమ విద్యుత్ రైలు మార్గాలప్రాజెక్టులకు గ్రహణం

- రైల్వే శాఖ, ఎపి ట్రాన్స్‌కో చెల్లించిన డిపాజిట్లు రూ.47.78 కోట్లు ఏమయ్యాయి?
- డిపాజిట్లు చెల్లించి యేళ్లు గడుస్తున్నా ఊసే ఎత్తని రాష్ట్ర ట్రాన్స్‌కో
- రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాసినా ఫలితం శూన్యం
- రాబోయే రోజుల్లో పెరగనున్న రైళ్ల రద్దీ-ఆందోళనలో రైల్వే సిబ్బంది

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22 ప్రభాతవార్త:** దేశప్రధానమంత్రి నరేంద్రమోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ల ఆదేశాల మేరకు 2024 నాటికి దేశ వ్యాప్తంగా వందశాతం విద్యుదీకరణ లక్ష్యాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రస్తుతం రైల్వేశాఖ పూర్తి నిబద్దతతో పనిచేస్తుంది. రైల్వే అనుబంధ సంస్థలైన కేంద్ర విద్యుదీకరణ సంస్థ (కోర్), రైల్ వికాస్ నిగామ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్)లు దక్షిణ మధ్య రైల్వే జోన్, గుంతకల్లు డివిజన్‌పరిధిలో విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను దశల వారీగా చేపట్టి ఈ మధ్యే వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు. ఈ మధ్య కాలంలో రాయల సీమ జిల్లాల పరిధిలోని, ధర్మవరం-పాకాల సెక్షన్‌లో 250 రూట్ కిలోమీటర్లు, నంద్యాల-ఎర్ర గుంట్ల సెక్షన్‌లో 125 ఆర్‌కెఎంలు, డోన్-కర్నూలు సెక్షన్‌లో 50 ఆర్‌కెఎంల మేర పూర్తి చేశారు.

**ఇదిలా ఉండగా..** మహబూబ్‌నగర్-డోన్ సెక్షన్ శెట్టిపల్లి గ్రీన్ సబ్ స్టేషన్ నుంచి వెల్దుర్తి రైల్వేట్రాక్షన్ సబ్ స్టేషన్ వరకు 6.61 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్ విద్యుత్ సరఫరా వ్యవస్థ నిర్మాణానికై కోర్ సంస్థ రూ.15.26 కోట్ల రూపాయలను డిడి (సెంటర్ :053961, తేది 09/07/2019) రూపేణా డిపాజిట్ చెల్లించింది.

-నంద్యాల-ఎర్రగుంట్ల సెక్షన్లలో విద్యుత్ రైలు మార్గానికి సంబంధించి ముదిగేడు గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి కోయిలకుంట్ల రైల్వేట్రాక్షన్ సబ్ స్టేన్‌కు 6 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్ నిర్మాణానికై రూ.7.12కోట్ల రూపాయల కోర్ సంస్థ, డిడి నెంబర్ 054433, తేది 28/11/2019) రూపేనా డిపాజిట్ చేసింది.


No. 2021/RE/250/2

Hon'ble Chief Minister Ji,

India has committed to Net Zero Carbon Emission by 2070. Railways will contribute to this National goal by electrifying its network. Your kind intervention was sought for early completion of transmission lines vide DO letter no. 2019/RE/250/2 dated 22.12.2020.

The status of projects is annexed. Early completion of transmission lines will contribute to achieve environment friendly transportation.

Grateful for your kind intervention in expediting work on transmission line projects. Please do not hesitate in reaching out to me for any support needed for this national goal.

With highest regards,

Ashwini Vaishnaw

DA: as above

Shri Y. S. Jagan Mohan Reddy
Hon'ble Chief Minister
Andhra Pradesh
Building #1, 1st Floor, A.P. Secretariat
Velagapudi, Guntur, Andhra Pradesh

- ధర్మవరం-పాకాల సెక్షన్‌లో, మదనపల్లి గ్రిడ్ సబ్‌స్టేషన్ నుంచి కురబలకోటకు 6 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్‌నిర్మాణానికై రూ.10.61 కోట్ల రూపాయలను కోర్ సంస్థ (ఆర్‌టిజిఎస్, యుటిఆర్ నెంబర్ 108352470, తేది 22/04/2020)న ఎపి ట్రాన్స్‌కోలో డిపాజిట్ చేసింది.

- ధర్మవరం-పాకాల సెక్షన్‌లోనే కొత్తపల్లి గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి కాళసముద్రంకు 17 కిలోమీటర్ల పొడవుగల ట్రాక్షన్ లైన్ నిర్మాణానికై కోర్ సంస్థ రూ.14.79 కోట్ల రూపాయలను ఆన్‌లైన్‌లో (ఆర్‌టిజిఎస్, యుటిఆర్ నెంబర్ 005531191 , తేదీ 13/08/2020)న మొత్తం 47.79 కోట్లరూపాయలు అంచనా వ్యయాన్ని డిపాజిట్‌లను చెల్లించింది. రైల్వే యంత్రాంగం విద్యుదీకరణను పూర్తి చేసింది. వాటి విద్యుత్ సరఫరాకై రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎపి ట్రాన్స్‌కోకు రూ.47.78 కోట్ల రూపాయల డిపాజిట్లను సైతం చెల్లించి ఏళ్లు గడుస్తున్నా ఎపి ట్రాన్స్‌కో నుంచి స్పందన లేకపోవడం శోచనీయం. రైల్వే శాఖ చెల్లించిన ఈ డిపాజిట్ నిధులను ఏమైనా మల్లించారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా హైదరాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని వెల్దుర్తి ఆర్‌టిఎస్ఎస్‌కు, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రంగాపురం ఆర్‌టిఎస్ఎస్ నుంచి 25 కెవి విద్యుత్ సరఫరాను రైళ్లకు అంతరాయం కలుగకుండా సర్దుబాటు చేస్తు ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్-గద్వాల మధ్య జరుగుతున్న విద్యుదీకరణ పనులు రానున్న ఏప్రిల్‌లో పూర్తి కానున్నాయి. ఈ పనులు పూర్తైతే హైదరాబాద్-డోన్‌ల మధ్య రైల్వేసంఖ్య మరింతగా పెరుగుతుంది. కేవలం స్థానిక రైళ్లే కాకుండా, జాతీయ స్థాయి రైళ్లు సరుకు రవాణా రైళ్ల సంఖ్య సైతం పెరిగే అవకాశం ఉంది. రైల్వే ఉన్నతాధికారులు ఈ విషయాలన్నింటిని, రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లడం, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సత్వరం స్పందించి, ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని పేర్కొంటూ ఈ ఏడాది ఫిబ్రవరి 09న లేఖ రాశారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఈ లేఖకు కదా ఇంత వరకు ఎలాంటి ప్రత్యుత్తరం కూడా లేదని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ విషయంలో జోక్యం చేసుకుని రాయల సీమ జిల్లాల పరిధిలోని వెల్దుర్తి, కోయిలకుంట్ల, కాళ సముద్రం, కురబలకోట రైల్వే ట్రాక్షన్, సబ్‌స్టేషన్లకు, ఆయా గ్రిడ్ సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఢిల్లీ చేరిన మాధవ్ డర్టీ పిక్చర్ పంచాయితీ

### రాష్ట్రపతిని కలవనున్న అఖిలపక్ష మహిళా నేతలు



**పెనుకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంపై రచ్చ జరుగుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర అఖిలపక్ష మహిళా నేతలు థర్టీ పిక్చర్ వ్యవహారం ఢిల్లీకి తీసుకెళ్లారు. సోమవారం అఖిల పక్ష మహిళా నేతలు ఈ వ్యవహారంపై రాష్ట్రపతి ద్రౌపతి ముర్మాను కలవనున్నట్లు అఖిలపక్ష మహిళా నేతలు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై దేశంలో ఎక్కడా లేని దారుణాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 60 ఏళ్ల నుంచి ఐదేళ్ల పిల్లల వరకు దారుణాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల పరిస్థితి దారుణంగా ఉందని వారు వాపోయారు. ఇలాంటి దారుణాలకు ముఖ్య కారణం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. దిశ చట్టమన్నారు. ఎక్కడా కూడా అమలు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. మహిళలను అసభ్యకరంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వెక్కిలిగా నవ్వడం బాధాకరమన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన ఎంపి 14వ తేదిన జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ఆయనకు ర్యాలీ సన్మానాలు చేయడం శోచనీయమన్నారు. అతను స్వాతంత్ర్య సమరయోధుడా..? లేక రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొచ్చాడా..? అని వారు ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేయడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి చెల్లుతుందన్నారు. ఇలాంటి ఎంపి పార్లమెంట్‌లో అడుగు పెడితే భారత రాజ్యాంగమే మహిళలకు అవమానం చేసినట్లు భావించాలన్నారు. ఎంపి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతి,, మహిళా కమిషన్‌ను కలుస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మహిళా అద్యక్షురాలు వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జోత్స్న ఆంధ్రప్రదేవ్ కాంగ్రెస్ మహిళా వైస్‌ప్రెసిఎంట్ పద్మశ్రీసుంకర, ఉమెన్స్ రైట్ మహిళా ప్రెసిడెంట్ కీర్తి, ఆల్ ఇండియా డెమోక్రటీస్ ఉమెన్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సిపిఐ పుణ్యవతి, ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి రాణి, రాయలసీమ నుంచి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ గుంటూరు మహిళా టిడిపి అధ్యక్షురాలు జయలక్ష్మి, తెలుగు దేశం స్టేట్ జనరల్ సెక్రెటరీ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాను ఆత్మహత్య
### కశ్మీర్‌లో ఘటన.. మృతుడు బాపట్ల జిల్లా చిన్నగంజాం వాసి



సూర్యప్రకాశ్‌రెడ్డి(ఫైల్), ములగానివారిపాలెం పోలీస్‌పికెట్ ఏర్పాట్లు చేసిన దృశ్యం

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు :** ఆర్మీలో క్లర్కుగా పనిచేస్తున్న బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలోని ములగానివారిపాలెం గ్రామానికి చెందిన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి(25) శనివారం సాయంత్రం కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న చోటే ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన అక్కల స్వత నారాయణరెడ్డికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని తల్లి అతని చిన్నతనంలోనే మరణించింది. కుమారుడైన అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి 2018లో ఆర్మీలో క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గత నెలలో సెలవుపై వచ్చిన సూర్యప్రకాష్‌రెడ్డి ఆగస్టు 6న ఇంటి నుండి బయలు దేరి కశ్మీర్‌కి వెళ్లి విధుల్లో చేరాడు. ఆగస్టు 7వ తేదీన తన సొంత గ్రామానికి చెందిన యువతి తనని వేదింపులకు గురిచేశారని స్థానిక చిన్నగంజాం పోలీసు స్టేషన్‌లో సూర్యప్రకాష్‌రెడ్డి మీద కేసు నమోదు అయింది. అది ఇలా ఉండగా శనివారం సాయంత్రం 4గం.లప్రాంతంలో క్యాం పు పైపునకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సహచరులు గమనించి అధికారులకు తెలుపగా, వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం అనంతరం ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని బుధవారం ఉదయం విజయవాడ గన్నవరం చేర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామస్తులందరితో సరదాగా ఉండే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడనే విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుడిపై కేసు నమోదు చేసిన యువతి ఇద్దరూ ఇరుగుపొరుగు వారు కావడంతో గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని ఇది నచ్చని యువతి తల్లిదండ్రులు ఒత్తిడి మేరకు యువతితో అక్రమంగా కేసు నమోదు చేయించారని అంతేకాక యువతి బంధువులు బెదిరించారని దీంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులుఆరోపించారు. దీంతో పోలీసులు గ్రామంలోఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగ కుండా 20మంది పోలీసులతో పికెట్ ఏర్పాటు చేశారు.

## అనకాపల్లి పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోమవారం అనకాపల్లి జాతీయ రహదారి కొత్తూరు జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాపార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనతోపాటు జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, అనకాపల్లిజిల్లా పార్టీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు, నాయకులు పాల్గొన్నారు.

## దర్శిలో పట్టపగలు వ్యక్తి దారుణ హత్య



**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు :** దర్శిలోని కురిచేడు రోడ్డులో గల పెట్రోల్ బంకు సమీపంలో బొటుకు యల్లారావు అనే వ్యక్తి దారుణ హత్య ఘటన సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యర్ధులే అతనిపై గడ్డపారతో పొడిచి చంపినట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా కురిచేడు రోడ్డులోని ఒక స్థలం విషయంలో వివాదం నడుస్తోందని గతంలో ఆ స్థలాన్ని బొటుకు యల్లారావు అనే వ్యక్తి వేరే వాళ్లకు తనకా రిజిస్టేషన్ చేశాడని, అతను అసలు వడ్డీ చెల్లించకపోవడంతో సదరు వ్యక్తులు ఆస్థలాన్ని స్వా ధీనం చేసుకుని కంచే వేయడం జరిగిందని, దీంతో యల్లారావు కోర్టును ఆశ్రయించాడని తెలుస్తుంది. కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో ఆ స్థలాన్ని శుభ్రం చేసి బాగుచేస్తున్న సమయంలో యల్లారావు అడ్డుపడటంతో అతనిపై దాడి చేసి హత్య చేసి ఉంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దర్శి డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి, సీఐ జె.రామకోటయ్య, ఎస్సై డి.రామకృష్ణలు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమిత్ షా, జూనియర్ ఎన్‌టిఆర్ మధ్య
# సినిమాల గురించే చర్చ
### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్‌టిఆర్ భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వీరద్దరి భేటీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దాదాపు 45 నిమిషాలపాటు సాగిన సమావేశంలో ఇద్దరి మధ్య సినిమాల గురించి మాత్రమే చర్చ జరిగిందన్నారు. సీనియర్ ఎన్‌టిఆర్ రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుకున్నారన్నారు. టిడిపిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లిన వైనంపై ఇద్దరి మధ్య చర్చకు వచ్చిందన్నారు.



## ములుగు ఫారెస్ట్ కాలేజీలో అధ్యాపక పోస్టులకు నోటిఫికేషన్
### సెప్టెంబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కోసం మరో నోటిఫికేషన్ వెలువడింది. ములుగు జిల్లాలోన గల ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధ్యాపక పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దరఖాస్తులను సెప్టెంబర్ 6 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా గానీ, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అయితే సెప్టెంబర్ 6 నుంచి 30 స్వీకరించనున్నట్టు ప్రకటించారు. ప్రొఫెసర్ పోస్టులు 2, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 4, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 21 భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 10/2022ను సోమవారం జారీ చేశారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలను రెచ్చగొట్టడంలో ముందుండే బిజెపి



హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: ఎన్నికలు వస్తేనే బిజెపి వాళ్లకు ఆలయాలు వస్తాయా? అంటూ మాజీ మంత్రి పొన్నాలలక్ష్మయ్య ప్రశ్నించారు.

- ఎన్నికలు వస్తేనే ఆలయాలు గుర్తుకు వస్తాయా?
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి జరగలేదని ఒక శాసనసభ్యుడు రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమయ్యాడన్నారు. బిజెపి, కెసిఆర్ బహిరంగ సభలకు జనాలు వచ్చారని చెపుతున్నారు. ఎన్నికల సమావేశాలకి ప్రజలు రాలేనిది ఉందా? అన్నారు. రాజకీయ పార్టీ మీటింగ్‌లకు జనం వస్తారని, ఎట్లా వస్తారో అందరికి తెలుసునన్నారు. గతంలో గ్రేటర్ ఎన్నికల్లో చార్మినార్ ఆలయంలో అమిత్ షా మొక్కి వెళ్లడన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని అమిత్ షా దర్శించుకున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు బిజెపి వాళ్లకు ఆలయాలు గుర్తుకొస్తాయా? అన్నారు. మొన్న కెసిఆర్, నిన్న అమిత్ షా మునుగోడులో మీటింగ్ పెట్టారన్నారు. ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అంటూ మోసం చేసింది బిజెపి కాదా అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సెప్టెంబరు 17 విమోచన దినం జరుపుతామని అంటున్నారని, ప్రజలను రెచ్చగొట్టడంలో బిజెపి ముందు ఉంటుందన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో బిజెపి ఏం చేసిందన్నారు. విద్యుత్ సంస్థలు బకాయిలు ఉన్నాయని, ప్రైవేటు పరం నోటిఫికేషన్ వేయడం సిగ్గు చేటు అన్నారు. కెసిఆర్ నీకు ఎనిమిది సంవత్సరాలు కేంద్రంపై పోరాటం చేశావన్నారు. కృష్ణా జలాలపై తెలంగాణ వాటా ఎంత అని మునుగోడు ఎన్నికల ముందు అడుగుతావా అన్నారు. ర్పజలను రెచ్చగొట్టి ఓట్లు రాబట్టే కుట్ర చేస్తున్నావన్నారు. కెసిఆర్ పూర్వీకులు ఎక్కడ అన్నారు. కెసిఆర్ దోపిడి దారుడని చెప్పిన బిజెపి నేతలు ఎందుకు ఆయనపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్‌కుమూడే సమయం దగ్గర పడిందన్నారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్ రైతు వ్యతిరేకి అన్న అమిత్‌షాపై మంత్రి కెటిఆర్ మండిపాటు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: కేంద్రమంత్రి అమిత్‌షా సిఎం కెసిఆర్‌ను రైతి వ్యతిరేకి అనడం ఈ దశాబ్దపు జోక్ అని మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఒకవైపు కెసిఆర్ ఆలోచన విధానాల నుంచి రూపొందించిన రైతు బంధు వంటి కార్యక్రమాలను మక్కికి మక్కిగా కాపి కొట్టి పిఎం కిసాన్‌గా పేరు మార్చిన కేంద్ర ప్రభుత్వం ఎవరిది అంటూ ప్రశ్నించారు. రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకుని వచ్చి 700 మంది రైతుల ప్రాణాలను బలికొన్న తరువాత దేశ రైతంగం తీవ్ర వ్యతిరేక వల్ల క్షమాపణ చెప్పిన వారు ఎవరు అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజనలో చేరలేదని కెసిఆర్ విమర్శిస్తున్న అమిత్ షా, మరి గుజరాత్ అదే పథకాన్ని ఎందుకు తిరస్కరించిందో, అదే పథకం నుంచి ఎందుకు వైదొలిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ సొంత రాష్ట్రం గుజరాత్‌లోని రైతాంగానికి ఎలంటి ప్రయోజనం కలిగించని ఈ పథకం తెలంగాణ రాష్ట్రానికి ఏ విధంగా లబ్ధి చేకూరుస్తుందో చెప్పాలన్నారు. ఇప్పటికైనా అర్థరహితమైన మిఫోక్రసీని అమిత్ షా వదిలి పెట్టాలని కెటిఆర్ సూచించారు.

## ఓపెన్ వర్సిటీ ఎంబిఎ ఎంట్రన్స్ దరఖాస్తు గడువు 29

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఏంబీఏ(హాస్పిట్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్)కోర్సులో చేరడానికి నిర్వహించే నఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచుతూ యూని వర్సిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 29 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వర్సిటీ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎంబీఏ(హాస్పిటల్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్) కోర్సును అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్(ఏఐహెచ్‌సీఎం), కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(కిమ్స్), దారూసలాం ఎడ్యుకేషనల్ ట్రస్ట్(డీఈటీ) సంయుక్తంగా ఎంబీఏ కోర్సును నిర్వహించనున్నాయి. పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు వర్సిటీ అధికారులు తెలిపారు.

## ఘనంగా రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు నైజాం కాలంలో కొత్వాల్‌గా పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరొందిన రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి 153వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎంసిఎ చౌరస్తాలో గల రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి ఈ సందర్భంగా సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజల కోసం ఎలా పనిచేయవచ్చు అనేది రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి నైజాం కాలంలోనే నిరూపించారని అన్నారు. ఇప్పటి తరానికి ఆయన ఆదర్శప్రా యుడని, ఆయన అనుసరించిన విధానా లు ఎప్పటికీ ఆమోద యోగ్యమని ఆనంద్ తెలిపారు.



వైఎంసిఎ చౌరస్తాలోని రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత నిర్వాహకులు, అవార్డులు అందుకున్న పోలీసు అధికారులతో కొత్వాల్ ఆనంద్

నైజాం కాలంలో 14 ఏళ్ల పాటు కొత్వాల్‌గా పనిచేసిన ఆయన అనేక అంశాలలో ఘనాపాటిగా నిలిచారని ఆనంద్ కొనియాడారు. రాజ్‌బహదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు కోదండ లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులతో పాటు ఎస్ఈఆర్‌టి ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, రెడ్డి బాలికల హాస్టల్ కార్యదర్శి మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి స్మారకార్థం ప్రతీ ఏడాది ఉత్తమ పోలీసులకు ఇచ్చే అవార్డులను ఈసారి దీనికి ఎంపికైన సిసిఎస్ ఎస్ఐ మదన్‌కుమార్ గౌడ్, ఆమన్‌గల్ సిఐ ఉపేందర్ రావులకు కొత్వాల్ ఆనంద్ అందజేశారు. ఈ అవార్డు కింద ఇద్దరు పోలీసు అధికారులకు బంగారు పతకంతో పాటు ఐదు వేల రూపాయల నగదు రివార్డు లభించింది.

## భాగస్వాముల వేధింపుల కారణంగానే నిజామాబాద్‌లో రియల్టర్ కుటుంబం ఆత్మహత్య

### సూర్యప్రకాష్ సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: నిజామాబాద్ పట్టణంలో సంచలనం రేపిన రియల్టర్ సూర్యప్రకాష్ కుటుంబం ఆత్మహత్యలో కొత్త విషయాలు వెలుగు చూడసాగాయి. ఆదివారం వెలుగుచూసిన ఆ దారుణం వెనుక సూర్యప్రకాష్‌తో రియల్ ఎస్టేట్ లో భాగస్వాములుగా వున్న వెంకటసందీప్, కిరణ్‌కుమార్, కల్యాణ్ చక్రవర్తిలు కారణంగా పోలీసులు అను మానిస్తున్నారు. తన భార్య అక్షయ, కుమార్తె ప్రత్యూష, కుమారుడు అద్వైత్‌లతో కలిసి ఆత్మహత్య చేసుకునే ముందు సూర్యప్రకాష్ రాసిన సూసైడ్ లెటర్‌ను పోలీసులు హోటల్ గది నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖ అసలైందో...? కాదో...? నిర్ధారించుకునేందుకు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిన పోలీ సులు ఇదే విషయమై సూర్యప్ర కాష్ కుటుంబీకులను విచారించసాగారు. మరోవైపు సూర్యప్రకాష్ భాగస్వాములుగా వున్న వెంకట సందీప్, కిరణ్‌కుమార్, కల్యాణ్ చక్ర వర్తిలను విచారించేందుకు రెడీ అ వుతున్నారు. వీరికి ఫోన్‌లు చేసి వెంటనే విచారణకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించినట్లు సమాచారం. మరోవైపు ఈ ముగ్గురు కొన్ని రోజుల క్రితం సూర్యప్రకాష్‌పై దాడిచేసి, బలవంతంగా కొన్ని పత్రాలపై సంతకాలు పెట్టించుకున్నట్లు అతని బంధువులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. తమకు పలువురు పోలీసు అధికారు లు తెలుసునని, వారి ద్వారా కేసులు నమోదు చేయించి జైలుకు తరలిస్తామని బెదిరించిన ట్లుగా సూర్యప్రకాష్ బంధువులు పోలీసు లకు వెల్లడించినట్లు తెలిసింది. నిజా మాబాద్ పట్టణానికి చెందిన సూర్యప్రకాష్ మొదట ఆదిలాబాద్ వలసవెళ్లి ఆ తరువాత హైదరాబాద్‌కు రావడం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో చేబట్టిన వెంచర్ విషయంలో సూర్యప్రకాష్‌కు భాగస్వాములతో విబేధాలు తలెత్తినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీనిపై నిజామాబాద్ పోలీసులు అన్ని కోణాల్లో విచారించసాగారు. సూర్యప్రకాష్ కుటుంబం ఆత్మహత్యను ఎసిపి వెంరటేశ్వర్లు తన బృందంతో స్వయంగా విచారిస్తున్నారు. ఈ కేసులో ఒకటి రెండు రోజుల్లో సూర్యప్రకాష్ భాగస్వాములను అరెస్టు చేసే అవకాశాలున్నాయి.

## కూకట్‌పల్లి జెఎన్‌టియులో ఉద్రిక్తత

### ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల అరెస్ట్

హైదరాబాద్ (వివేకానందనగర్‌కాలనీ), ఆగస్టు 22, ప్రభాతవార్త: జేఎన్టీయూలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎన్ఎస్‌విఐ



విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

విద్యార్థులు సోమవారం జెఎన్‌టియూలో ఆందోళన నిర్వహించారు. గత సెమిస్టర్ ఫలితాలలో పెట్టిన క్రెడిట్ డిటెన్షన్, గ్రేస్ మార్కులు వెనక్కి తీసుకోవాలని విశ్వవిద్యాలయం మొయిన్‌గేట్ ముందు ఎన్ఎస్‌యూఐ వి ద్యార్థి సంఘం నేతలు ధర్నాకు దిగారు. విద్యార్థులు ఆందోళన చేస్తున్న విష యాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులను వారించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఆందోళన శృతిమించడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి విద్యార్థులను అదుపులోకి తీసుకొని కెపిహెచ్‌బి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు గ్రాంట్స్ మంజూరు చేయాలి

### కెజిబివి, మోడల్ స్కూళ్లకు మెస్ బిల్లులు ఇవ్వాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ గ్రాం ట్స్ విడుదల చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై 2 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు గ్రాంట్స్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. సమగ్రశిక్ష పథకంలో బాగంగా పాఠశాలల గ్రాంట్ ఇస్తారని కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు ఉంటాయని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో గానీ, మే నెల మొదటి వారంలోగానీ కేంద్ర ప్రభుత్వం తమ 60 శాతం గ్రాంట్‌ను విడుదల చేసే వారని..ఈ ఏడాది ఆగస్టు 22 నాటికి కూడా కేంద్రం నిధులను విడుదల చేయకపోవడం వలన నేటికి పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్ విడుదల చేయలేదన్నారు. కేజీబీవీలకు మరియు మోడల్ స్కూల్స్‌కి మెస్‌బిల్స్ కూడా చెల్లించలేదన్నారు. పాఠశాలలు ప్రారంభించిన నాటి నుంచి పాఠశాల నిర్వహణకయ్యే ప్రతి పైసా ప్రధానోపాధ్యాయులు తమ జీతాల నుంచి భరిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ఖర్చుకూడ వారి జీతాల నుంచే భరించారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కేంద్ర విద్యా శాఖ మంత్రితో మాట్లాడి సమగ్ర శిక్ష పథకం గ్రాంట్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా 40 శాతం నిధులనైనా విడుదల చేసి పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్స్‌ను కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌కి మెస్ బిల్లులను విడుదల చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం 12 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం నోరు తెరిస్తే 24 ఉచిత కరెంటు ఇస్తున్నాం అని చెప్తుందని, కానీ ప్రభుత్వం మాత్రం 12గంటలకు కూడా ఇవ్వడం లేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. వానాకాలం సాగు మొదలైప్పటి నుంచి కరెంటు ఇస్తున్నామంటున్న ప్రభుత్వం అది ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పేరు మాత్రం ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అంటుందని, పవర్‌కట్‌లు, మధ్యమధ్యలో లోడ్ సమస్యలు అంటూ ట్రిప్ అవ్వడం వంటి సమస్యలతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ అందక బోర్లు కాలిపోతున్నాయన్నారు. ఇది రైతుల మీద అదనపు భారం పడుతుందన్నారు. అంతేకాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇలానే కరెంటు వస్తే బోరు బావిల మీద ఆధారపడి సాగుచేస్తున్న వరి, మొక్కజొన్న, పసుపు ఇలాంటి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధిక వర్షాలు పడి పంటలకు నష్టం జరిగిందన్నారు ఉన్న పంటలను కాపాడుకుందాం అంటే వచిచన రాని కరెంటుతో పంటలు నష్టపోతే రైతాంగం ఎలా బతకాలో ప్రభుత్వం చెప్పాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కిసాన్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యుత్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అన్ని జిల్లాల్లోని విదుయత్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.

## టిఆర్ఎస్ నేతలు కుసంస్కారులు, అజ్ఞానులు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: ప్రేమతో తల్లికి దండం పెట్టినా, కళ్లులేని కబో దులకు అది కూడా వేరేలా కనిపిస్తుంది బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టాడని టిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై ధీటుగా స్పందించారు. ముందు నుంచీ పెద్దలను గౌరవించే సంస్కృతి బిజెపికి ఉందన్నారు. అందులో భాగంగానే అమిత్ షాను ఒక పెద్దఅన్నగా భావించి, బండి సంజయ్ సాయం చేశారన్నారు. ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం బయటకు వచ్చిన హోంమంత్రి అమిత్‌షాకు ఒక తమ్ముడిలా సాయం చేస్తే దాన్ని అధికార పార్టీ నేతలు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టుపెట్టారనడం ఎంతవరకు సమజసం అన్నారు. ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టే చర్య కాదని సుభాష్ అన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షా రాష్ట్ర పార్టీ అధినేత ఇచ్చిన గౌరవం చూసి టిఆర్ఎస్ నేతలు సోయి తప్పి వ్యవహరిస్తున్నాన్నారు. అవినీతి, కుటుంబ, నియంతృత్వ, అరాచక, గడీల టిఆర్ఎస్ పాలనను గద్దె దించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకోవడంతో నయా నిజాం వారసులు, తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారన్నారు.

## కీచక ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి

- విద్యార్థినులతో వికృత చేష్టలు

వైరా, ఆగస్టు 22, ప్రభాతవార్త: విద్యార్థినుల పట్ల వికృత చేష్టలు చేసిన ప్రధానోపాధ్యా యునికి గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన సిరిపురం ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ప్రభుత్వ అట్టహాసంగా 75 వసంతాల ఆజాది కా అమృతోత్సవాల్లో భాగంగా దేశభక్తి, త్యాగనిరతి విద్యార్థులకు పెంపొందిం చేందుకు ప్రభుత్వాలు ఆయా పాఠశాలల విద్యార్థులకు గాంధి సినిమాను ఉచితంగా ప్రదర్శన చేయించారు. దీనిలో భాగంగా వైరా మండలంలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సలాది రామారావు విద్యార్థినిలను చిత్ర ప్రదర్శనకు తోడ్కొని వెళ్లారు. ప్రదర్శన సమయంలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వికృత చేష్టలు చేయడంతో విద్యార్థినిలు ఇంటికి వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పిల్లలపై అసభ్యంగా ప్రవర్తించిన సదరు ప్రధానోపాధ్యా యుడిని నిలదీయగా, తనకు ఏమి తెలియదంటూ బుకాయించడంతో పెద్ద ఎత్తున గుమిగూడి ఆయనపై దాడి చేశారు. దాడి చేస్తారన్న సమాచారంతో ప్రక్కనే ఉన్న సర్పంచ్ ఇంట్లోకి చొరబడ్డ అతనిని గ్రామస్థులు వదలకుండా చితకబాదిన సంఘటన ఈ గ్రామంలో చోటు చేసుకుంది. ఇతను గతంలో కూడా రావినూతలలో, తల్లాడ హైస్కూల్‌లో కూడా ఇలాంటి ఘటనలే చేశాడని గ్రామస్థులు ఇతనిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున గుమిగూడి ప్రధానోపాధ్యాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైరాలో ఎంఈవోగా పనిచేసిన ఇతను తర్వాత తల్లాడ ప్రధానోపాధ్యాయులుగా చేరి ఎంఈవోగా తిరిగి పునర్నియామకం జరిగేందుకు ప్రయత్నాలు చేసినా ఇలాంటి గొడవలు ఉండ టంతో అతనిని ఎంఈవో పోస్ట్ ఇవ్వకుండా అధికా రులు అడ్డుకున్నారనేది ప్రచారం జరుగుతుంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై వీరప్రసాద్, తల్లాడ ఎస్సై సురేష్‌లు తన సిబ్బందితో గ్రామంలోకి వెళ్లిన జనాన్ని అదుపుచేయడం కష్టతరమైంది. వైరా ఎస్సైను వివరణ కోరగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉపా ధ్యాయులను నియమించి సంఘటనపై నివేదిక తనకు పంపించాలని ఆదేశించారని, ఇది అందిన తర్వాత అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనకు ఇంకా ఎలాంటి ఫిర్యాదు అంద లేదని, గ్రామంలో ఆందోళన జరుగుతుందని తెలిసి బందోబస్త్‌తో వెళ్లామని, విషయాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

### కేసును నీరుగార్చేందుకు పెద్దల యత్నం

ఇలాంటి నీచ సంఘటనలు విద్యార్థినిలను అభద్రతా భావంలోకి నెట్టిన కీచక ప్రధానో పాధ్యాయుడిని కాపాడేందుకు ఉపాధ్యాయ సంఘ నేతలు, కొందరు రాజకీయ నాయకులు విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడి కేసు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు జరపడం కొసమెరుపు, ఏదీ ఏమైనా విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో గౌరవ స్థానంలో నిలపాల్సిన గురువులు ఇలాంటి దుశ్చర్యలు చేయడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన విషయం అని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు విషయాన్ని పరిశీలించి దోషులపై కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కొత్త బిసి గురుకులాల్లో అదనపు ప్రవేశాలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో కొత్త బిసి గురుకులాల్లో అదనపు ప్రవేశాలకు అవకాశం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతీ జిల్లాకు ఒక బిసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వీటిలో 5, 6, 7 తరగతుల్లోన అదనపు ప్రవేశాలకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే కొత్త బిసి గురుకులాల పాఠశాలలకు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ఆయా ప్రాంతాలోలన గురుకుల పాఠశాలలకు అనువైన భవనాల కోసం అధికారులు అన్వేషణ చేస్తున్నారు.

## దేశంలో ఎక్కడ అక్రమాలు జరిగినా తెలంగాణకు లింక్ ఉన్నట్లు వెల్లడవుతోంది!

### పిసిసి సీనియర్ నాయకుడు బక్క జడ్సన్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా అక్రమాలు జరిగినా తెలంగాణాకు లింకు ఉన్నట్లు బయట పడుతుందని టిపిసిసి సీనియర్ నాయకలు బక్కడ జడ్సన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో మద్య అక్రమాలలో కూడా తెలంగాణకు లింకులు ఉన్నాయన్నారు. గతంలో సిని నటులు 16 మంది డ్రగ్స్ మాఫియాలో ఇరుక్కున్నప్పుడు పేర్లు వచ్చాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దేశం ముందు అవమాన పరిచారన్నారు. 1500 మంది అమరవీరుల త్యాగ ఫలితంగా వచ్చిన తెలంగాణ కెసిఆర్ కుటుంబం వల్ల అవమానాలకు గురవుతుందన్నారు. అన్న హాజారే ఢిల్లీ అక్రమాలపై నోరు విప్పి మాట్లాడాలన్నారు.




వివరాలను వెల్లడిస్తున్న సిపి మహేష్ భగవత్

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

### రూ.1.3 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

హైదరాబాద్ (నేరేడ్‌మెట్), ఆగస్టు 22, ప్రభాతవార్త: అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.1.3 కోట్ల విలువైన గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు రాచకొండ సీపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నేరేడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. 590 కిలోల గంజాయితో పట్టుబడిన ఆరుగురిని ఎల్‌బీనగర్ జోన్ స్పెషల్ ఆపరేషన్ టీమ్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహారాష్ట్రకు చెందిన కిరణ్ పరుశురామ్ పర్కలే అని పోలీసులు తెలిపారు. ఇతను 2019లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని సిపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. కిరణ్‌కి రాజు, భీమాతో తనకు పరిచయం ఏర్పడింది. ఇద్దరు గంజాయి అమ్మేవారు కిరణ్ గంజాయిని కిలో రూ. 3వేల రూపాలయకు కొనుగోలు చేసి కిలో రూ. 15000 నుంచి 20 వేల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బీనగర్ జోన్‌కు చెందిన స్పెషల్ ఆపరేషన్ టీమ్ అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులతో కలిసి కిరణ్, అజయ్ మహదేవ్ ఇతాపే, సంతోషక్, అనిల్ గైక్వాడ్, ఆకాశ్, శివాజి చౌదరి, వినోద్ లక్ష్మణ్ గాడే, భుక్య సాయి కుమార్‌లను గంజాయ్ సప్లయ్ చేస్తుండగా పట్టుకున్నారు. వీరి నుంచి 8 మొబైల్ ఫోన్లు, రూ.1900 నగదు, మారుతి స్విఫ్ట్ కారు, మహీంద్రా పికప్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇంకా పరారీలో మరో ముగ్గురు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సరిహద్దు అడవుల్లోనే పులి సంచారం!

- భయాందోళనల్లో అటవీ గ్రామాల ప్రజలు
- ఇప్పటికే దుక్కిటెద్దును బలిగొన్న వైనం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, కాటారం, పలిమెల మండలాల్లో పులి సంచరించడంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్నినెలల క్రితం కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామ సమీప అడవుల్లో పులి కదలికలపై అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు, పశు కాపరులకు ఇతరులకు సూచనలు జారీ చేసి పులి భారి నుండి కాపాడారు. అయినప్పటికీని రెండు లేగ దూడెలను బలిగొంది. దీంతో అటవీ, పోలీసు అధికారులు రంగ ప్రవేశం చేసి ప్రజలను అడవికి వెళ్లవద్దని సూచిస్తూ అడవిలో ట్రాఫ్ కెమెరాలను ఏర్పాటు చేసి పులి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రాణహాని లేకుండా చూశారు. ఇది ఇలా ఉండగా మరికొన్ని రోజులకు మల్హర్‌రావు మండలంలో, మహాముత్తారం మండలం, మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సమీప గ్రామాల్లో మరియు ప్రాజెక్టుల వద్ద పులి అగుపించినట్లు పలువురు తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో ఎగువన అత్యధికంగా కురిసన వర్షాల నేపథ్యంలో ఆప్రాంతాల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ఇవతలి వైపునకు పులులు వచ్చి ఉంటాయని అటవీ అధికారులు అంచనా వేసుకున్నారు. మహాముత్తారం మండలంలో ఒగేదేపై దాడి చేయడంతో పాటు భూపాలపల్లి సమీప అడవుల్లో ఓఆర్టీసీ డ్రైవర్ పులిని చూసినట్లు ప్రత్యక్షంగా చెప్పడంతో అటవీ అధికారులు ఆయా మండలాల్లో పులి పాద ముద్రలను, ఆనవాళ్లను గుర్తించారు. కాగా ఈప్రాంతంలో ఎప్పటికప్పుడూ పశువుల కాపారులు, ఇతరులు తిరుగుతూ ఉంటారు. పులి సంచారంతో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు బయటకు వెళ్లాలంటే జనుచుకుంటున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలు పూర్తిగా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాలు కాగా ఈప్రాంతంలో పులి సంచారం ఎక్కువగానే అనే భయంలో ప్రజలు కాలంవెల్లదీస్తున్నారు. ఆదివారం పలిమెల మండలంలోని ముకునూర్ సమీప అడవుల్లో పెద్దపులి సంచారాన్ని చూసినట్లు స్థానిక ప్రజలు తెలుపడం విశేషం. కాగా మహాముత్తారం మండలం కనుకునూరు పలిమెల మండలం ముకునూరు గ్రామాల మధ్యలో, కామన్‌పల్లి అటవీ గ్రామంలో పెద్దపులి సంచరించిందని స్థానికులు తెలుపుతున్నారు. పూనెం రాంబాబుకు చెందిన దుక్కిటెద్దుపై దారుణంగా పులి దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై క్షేత్ర స్థాయిలో ఆయా గ్రామాల ప్రజలు ఆవులను, మేకలను, గొర్లతో పాటు ఇతర పశువులను మేపడానికి అటవీ ప్రాంతాల్లోకి వెళ్లరాదని అదేవిధంగా ప్రజలు కూడా ఏఅవసరాలకు కూడా అడవికి వెళ్లరాదని అటవీ అధికారులు హెచ్చరించారు. పులి వెళ్లి పోయిందని సమాచరం ఇచ్చే ప్రజలు గ్రామంలోనే ఉండాలని సూచించారు. దీంతో అటవీ గ్రామాల ప్రజలు, ఆదివాసీలు, గిరిజన ప్రజలు అడవిలోకి వెళ్లకుండా బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ప్రజలు బయటకు వెళ్లరాదని అటవీ అధికారులు సూచించారు. పులి ప్రాణానికి ఎవరైనా హానీ తలపించే విధంగా ప్రయత్నిస్తే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. ఏదిఏమైనా గత సంవత్సరంన్నర కాలం నుండి ఈప్రాంతంలో పులి సంచారంపై ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఏం జరుగుతుందోనని, పులి బాధ నుండి ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఊపిరి పీల్చుకుంటామని ఎదరుచూస్తున్నారు.



ఆనవాళ్లను సేకరిస్తున్న అటవీ అధికారులు

ఆట




# సిరీస్ టీమిండియా క్లీన్‌స్వీప్

## జింబాబ్వేపై 13 పరుగుల తేడాతో గెలుపు

### ప్లేయర్ఆఫ్‌ది మ్యాచ్; సిరీస్‌గా శుభమన్‌గిల్

**హారారే:** జింబాబ్వేతో తలపడిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేసింది. జింబాబ్వే సొంతగడ్డపైనే మూడు మ్యాచ్‌లను సొంతంచేసుకుని మూడు వన్డేలసిరీస్‌ను భారత్ గెలుచుకుంది. రెండు వన్డేల్లో సులువుగా మ్యాచ్‌లు నెగ్గిన భారత్‌చివరి వన్డే మాత్రం జింబాబ్వే పటిమకు కొంతమేర కష్టపడింది. సోమవారం హారారే వేదికగా జరిగిన మూడో వన్డేలో శుభమన్‌గిల్ 97 బంతుల్లోనే 130 పరుగులుచేసి రారాజుగా నిలిచాడు. 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీని నమోదుచేసాడు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. అనంతరం ఛేదనకు దిగిన జింబాబ్వే జట్టులో సికందర్ రజా 95 బంతుల్లో 115 పరుగులుచేసాడు. తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లతో సెంచరీతో భారత్‌జట్టుకు మ్యాచ్‌చివరిలో చెమటలు పట్టించాడు. కానీ శార్దూల్ ఠాకూర్ ఆతడిని 49వ ఓవర్‌లో ఔట్‌చేయగా ఆఖరికి 49.3 ఓవర్లలో 276 పరుగులకే జింబాబ్వే ఆలౌట్ అయింది. దాంతో 13 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా మూడు వన్డేల సిరీస్‌ని కూడా 3:0తో క్లీన్‌స్వీప్‌చేసింది. ఈ మ్యాచ్‌తో జింబాబ్వే గడ్డపై భారత్ జట్టు పర్యటన ముగిసింది. మూడోమ్యాచ్‌లో శుభమన్‌గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎన్నికకాగా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌ను కూడా కైవసం చేసుకున్నాడు. మూడోనెంబరుగా వచ్చిన గిల్ శతకం బాదాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో క్రీజులోకి వెళ్లిన గిల్ సమయోచితంగా హిట్టింగ్‌చేసి ఇషాన్ కిషన్ 50 పరుగులతో మూడు వికెట్‌కే 140 పరుగులు భాగస్వామ్యం తెచ్చాడు కిషన్‌కూడా 61 బంతుల్లో ఆరుఫోర్లతోకలిపి 50 పరుగులుచేసి జట్టుస్కోరును పెంచడంతోపాటు గిల్‌కు సహకారం అందించాడు. గిల్‌కూడా 82 బంతుల్లోనే 100 పరుగుల మార్క్‌ని అందుకుని మూడేళ్ల వన్డే కెరీర్‌లో మొట్టమొదటిశతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. కానీ ఆసాయకప్‌లో ఆడబోతున్న కెఎల్‌రాహుల్ 30, దీపక్ హుడా ఒకే ఒక్కపరుగుతో ఈమ్యాచ్‌లో నిరాశపరిచారు. సంజుశాంసన్ 15, అక్షర్‌పటేల్ ఒక్కపరుగుతో దూకుడుగా ఆడే ప్రయత్నంలో ఔట్ అయ్యారు. సీనియర్ ఓపెనర్‌శిఖర్‌ధావన్ 40 పరుగులతో పర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ ఐదు వికెట్లు తీసాడు. 290 పరుగుల లక్ష్యంతో జింబాబ్వే టీమ్‌నుంచి ఇద్దరు మాత్రమే పోరాడారు. ఓపెనర్లు తకైటనో13 ఇన్నోసెంట్ ఆరు పరుగులతో వరుసగా మూడో వన్డేలోనూ విఫలం అయ్యారు. కానీ సికిందర్‌రజా అసాధారణ రీతిలో భారత బౌలర్లపై ఎదురుదాడిచేసి సెంచరీ బాదేశాడు. అలాగే సీన్ విలియమ్స్ 46 బంతుల్లో 45 పరుగులుచేసి ఏడు ఫోర్లుకూడా సాధించాడు. భారత బౌలర్లకి ఎదురునిలిచి జింబాబ్వే పరువు నిలబెట్టాడు. భారత బౌలర్లలో ఆవేష్‌ఖాన్ మూడు వికెట్లు తీయగా దీపక్‌చాహర్ కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్ తలో రెండు వికెట్లు తీసారు. ఇదే జింబాబ్వే టీమ్ ఇటీవల బంగ్లాదేశ్‌ని మూడు వన్డేల సిరీస్‌లో 2:1 తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే.

# ప్రపంచ మాజీ ఛాంపియన్‌కు ప్రజ్ఞానంద షాక్!



**మియామి:** ప్రపంచ చదరంగ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను భారతయువ ఆటగాడు ప్రజ్ఞానంద వరుసగేమ్స్‌లో ఓడించి షాక్ ఇచ్చాడు. మియామీలో జరుగుతున్న ఎఫ్‌టిఎక్స్ క్రిప్టోకప్‌లోభాగంగా బ్లిట్జ్‌ప్లే ఆఫ్‌రౌండ్‌లో వరుసగా మూడుసార్లు కార్ల్‌సన్‌ను ఓడించాడు. ఇద్దరిమధ్య మొత్తం ఆరుగేమ్స్ జరిగితే ప్రజ్ఞానంద మూడు సార్లు విజయం సాధించాడు. కార్ల్‌సన్ ఒకసారి గెలిచాడు. తొలిరెండు గేమ్‌లు డ్రాగా ముగిసాయి. మొత్తంమీద టోర్నీలో అత్యధికంగా 16 పాయింట్లు సాధించడంతో కార్ల్‌సన్‌ను విజేతగా ప్రకటించగా ప్రజ్ఞానంద 15పాయింట్లతో రన్నరప్‌గా నిలిచాడు. ఈ టోర్నమెంట్‌ను ప్రజ్ఞానంద వరుసగా నాలుగు విక్టరీలతో ప్రారంభించాడు. ప్రపంచ ఆరోర్యాంక్ ఆటగాడు లెవాన్ ఆర్నోయాన్‌ను 3:1 తేడాతో ఓడించాడు. ఒకదశలో కార్ల్‌సన్‌తో కలిసి అగ్రస్థానంలోకొనసాగాడు. చైనా ఆటగాడు క్యూయాంగ్ లెయిమ్ లీచేతిలో ఓడిపోవడంతో ఈటోర్నీలోప్రజ్ఞానంద విజయంపై ప్రభావం పడింది. తర్వాత పోలండ్‌కు చెందిన జాన్ కె డుడా చేతిలో కూడా ఓడిపోయాడు. కార్ల్‌సన్‌తోజరిగిన నాలుగుగేమ్‌ల రౌండ్‌లో తొలి రెండు రౌండ్లు డ్రాచేసుకున్న ప్రజ్ఞానంద మూడో గేమ్‌లో ఓడిపోయాడు. కీలకమైన నాలుగోగేమ్‌లో పుంజుకుని విజయం సాధించి మ్యాచ్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లాడు. అక్కడజరిగిన రెండుగేమ్స్‌లోను విజయం సాధించి కార్ల్‌సన్‌కు షాక్ ఇచ్చాడు. అయితే ఈ ఈవెంట్‌లో మాగ్నస్ అందరికంటే అధికస్కోరు కారణంగా టైటిల్ విజేత అయ్యాడు. అయినా ఆతడికిప్రజ్ఞానందను ఓడించడం సాధ్యంకాలేదు. ప్రజ్ఞానంద రెండోస్థానంలో నిలిచాడు. ప్రజ్ఞానంద విజయానికి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర సైతం అవ్వాయ్యాడు. ఆకుర్రాడిని చూడండి ఆతని ముఖంలో తీవ్రమైన పట్టుదలను గమనించండి. చదరంగం అనేది సింహాసనాల ఆట అయితే త్వరలో సింహాసనాన్ని అధిరోహించే వ్యక్తిగా ప్రజ్ఞానంద ఉంటాడని కామెంట్‌పెట్టాడు. ఆతని పేరును ఎలా సరిగ్గారాయాలోకూడా నేర్చుకోవాలని ఆనంద్ మహీంద్ర పోస్టులో పేర్కొన్నారు.

# ఆసియాకప్‌టోర్నీలో శ్రీలంక జట్టుకు షాక్

## గాయంతో పేసర్ దుష్మంత్ చమీర దూరం



**కొలంబో:** ప్రతిష్టాత్మక ఆసియా కప్ టోర్నీ ప్రారంభానికి ముందే శ్రీలంకకు భారీ షాక్ తగిలింది. గాయం కారణంగా ఆజట్టు కీలక బౌలర్ దుష్మంత చమీర ఈ మెగా ఈవెంట్‌కు దూరం అయ్యాడు. టీమ్‌ప్రాక్టీస్ సందర్భంగా అనుకోకుండా ఆతడికి గాయమైంది. ఎడమకాలినొప్పి తీవ్రతరం కావడంతో టోర్నీమొత్తానికి దూరం అయ్యాడు. జట్టు ఫీల్డింగ్‌కోచ్ ఆంటన్ రక్స్ ఇన్‌స్టాలో ఈ సమాచారం వెల్లడించాడు. చమీరతో దిగిన ఫోటోను షేర్‌చేసిన ఆంటన్ నేను ఇప్పటివరకూ కలిసిన మంచి వ్యక్తుల్లో చమీర ఒకడు. ఆటపట్ల అంకిత భావం కలవాడు. గాయం కారణంగా ఆసియాకప్‌టోర్నీనుంచి వైదొలగాల్సి వచ్చింది. అయితే దుషీ కచ్చితంగా రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తాడన్న నమ్మకం ఉందని పేర్కొన్నాడు. ఆసియాకప్‌లో శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనున్నది. కీలక పేసర్ చమీర దూరం కావడం లంకజట్టుకు పెద్ద దెబ్బే. చమీరస్థానంలో నువాన్ తుషార జట్టులోకి వస్తున్నాడు. న్యూజిలాండ్‌తోజరిగిన వన్డేసిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన చమీర అదే ఏడాది పాకిసిరీస్‌తో టెస్టుల్లో, విండీస్‌తో మ్యాచ్‌తో టి20ల్లో ప్రవేశించాడు. ఇప్పటివరకూ 44 వన్డేలు, టెస్టుల్లో 32, టి20ల్లో 48 వికెట్లు తీసాడు.




# సచిన్‌రికార్డు బ్రేక్‌చేసిన శుభమన్‌గిల్

## చివరి వన్డేలో 82 బంతుల్లోనే సెంచరీ

**హారారే:** టీమిండియా యువక్రికెటర్ శుభమన్‌గిల్ సోమవారం జింబాబ్వేపై మెరుపు సెంచరీ చేసాడు. 82 బంతుల్లోనే 100 పరుగులు సాధించాడు. చివరికి 97 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో 130 పరుగులుచేసి చివరి ఓవర్‌లో ఔట్ అయ్యాడు. 2019నుంచి వన్డేల్లో ఆడుతున్న శుభమన్‌గిల్‌కి అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇదే మొదటిసెంచరీ కాగా మొదటి సెంచరీతోనే దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 24 ఏళ్లక్రితం సాధించిన రికార్డును గిల్‌బ్రేక్‌చేసాడు. గిల్ సెంచరీతో ఫస్ట్‌బ్యాటింగ్‌చేసిన భారత జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. హారారే స్టేడియంలో తొలివన్డేలో 72 బంతుల్లో 82 పరుగులుచేసిన గిల్ శనివారం జరిగిన రెండో వన్డేలోకూడా 34 బంతుల్లో 33 బంతులుచేసాడు. సోమవారం మ్యాచ్‌లో ఆతడి పరిణతి కనిపించింది. మూడో నెంబరులో అదికూడా ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లోక్రీజులోకి వచ్చిన గిల్ సమయోచితంగా హిట్టింగ్‌చేసాడు. ఏదశలోనూ జింబాబ్వే బౌలర్లకు ఛాన్స్ ఇవ్వలేదు. బంతిని చక్కగా మిడిల్‌చేస్తూ బౌండరీలు మోతమోగించాడు.ఇషాన్‌కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కి 140 పరుగులు సాధించారు. కిషన్ 50 పరుగులు సాధించాడు. జింబాబ్వే గడ్డపై సెంచరీలుచేసిన భారత బ్యాటర్లను పరిశీలిస్తే ఇప్పటివరకూ సచిన్ ఒక్కడే ఉన్నాడు. 1998లో సచిన్ టెండూల్కర్ 130 బంతుల్లో అజేయంగా 127 పరుగులుచేసాడు. కానీ తాజాగా ఆ రికార్డ్‌ని శుభమన్‌గిల్ 130 పరుగులతో బ్రేక్‌చేసాడు. ఇద్దరితర్వాత అంబటిరాయుడు 124, యువరాజ్‌సింగ్ 120, శిఖర్‌ధావన్ 116,విరాట్‌కోహ్లీ 115 పరుగులతో ఉన్నారు.



# సుప్రీం నియమించిన 'సిఒఎ'రద్దు

## మళ్లీ జోరందుకున్న భారత్ ఫుట్‌బాల్‌సమాఖ్య ఎన్నికలప్రక్రియ

**న్యూఢిల్లీ:** అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య కార్యకలాపాలుపర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ ను(సిఒఎ)ను సుప్రీంకోర్టు రద్దుచేసింది. భారత ఫుట్‌బాల్‌క్లబ్‌లో థర్డ్‌పార్టీ జోక్యంచేసుకోవడంపై అంతర్జాతీయ సంఘం ఫిఫా భారతీయ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌పై వేటువేసింది. దీనితో భారత్ వేదికగా అక్టోబరులో జరిగే ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌పై సందేమాలునెలకొన్నాయి. 80ఏళ్ల చరిత్ర ఉన్న ఎఐఎఫ్ఎఫ్ ఇలా ఫిఫానుంచి నిషేధం తొలిసారి ఎదుర్కొన్నది. ఫిఫా నిషేధంనుంచి వెసులుబాటు కల్పించేందుకు వీలుగా సుప్రీంకోర్టు నియమించిన సిఎఒను న్యాయస్థానం రద్దుచేసింది. ఇపుడు మళ్లీ ఫుట్‌బాల్‌క్లబ్‌లో కార్యకలాపాలు తాత్కాలిక కార్యదర్శి సునందోధార్ చేతుల్లోకి మారాయి. ఇక ఎఐఎఫ్ఎఫ్ అధ్యక్ష ఎన్నికలు ఈనెల 28న జరుగుతున్నాయి. అధ్యక్షరేసులో భారత ఫుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ బూటియా కూడా ఉన్నాడు. వాస్తవానికి ఫిఫా విదేశాల్లోని ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌లలో ప్రభుత్వం లేదా కోర్టులజోక్యం ఉపేక్షించదు. అందువల్లనే ఫిఫా నిషేధంప్రకటించింది. రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా పనిచేసిన ప్రఫుల్‌పటేల్ ఆపదవినుంచి వైదొలిగేందుకు నిరాకరించాడు. కోర్టులో కేసులు వేస్తూ రెండేళ్లనుంచి అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరక్కుండా అడ్డుపడుతూ వచ్చాడు. దాంతో సుప్రీంకోర్టు ఆతడిని బాధ్యతలనుంచి తప్పించి ముగ్గురుసభ్యులతోకూడిన సిఒఎను నియమించింది. అయితే ఫెడరేషన్‌లోకోర్టు జోక్యంకారణంగా ఫిఫా భారత సమాఖ్యపై వేటువేసింది.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఆగస్టు 22:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి తగ్గాయి. 10 గ్రాముల ధరలో 200 రూపాయల మేర తగ్గుదల కనిపించింది. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధరలో రూ.200, 24 క్యారెట్లల్లో 210 రూపాయల మేర తగ్గాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.48,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,530గా ఉండగా, ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.51,930గా ఉన్నాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,100గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.52,930లుగా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్లు రూ.51,980, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.52,930గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.51,930గా ఉన్నాయి. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.47,630, 24 క్యారెట్ల ధర రూ.51,960, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.47,630, 24 క్యారెట్ల ధర రూ.51,960, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధరరూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100గా పలుకగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,600గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,930గా నమోదయ్యాయి.



# రెండేళ్లలో 5జి టెక్నాలజీకి రెండు కోట్ల కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్‌తో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో 5జి టెక్నాలజీ అందుబాటులోకి వస్తోంది. టెలికం రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తోన్న 5జి టెక్నాలజీతో 2025 నాటికి దేశంలో 2 కోట్లకుపైగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు టెలికం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (టిఎస్ఎస్‌సి) అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బిగ్‌డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీల ఆధారంగా సేవలు అందిస్తున్న సంస్థలు నైపుణ్యం కలిగిన నిపుణులు కోసం వెతుకులాట ప్రారంభించింది. ఐటి హబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాల కల్పన తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. వచ్చే రెండు, మూడేళ్లలో సుమారు లక్ష మందికి 5జి సాంకేతికతపై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలోని పరిశ్రమల యాజమాన్యాలతో టెలికం మంథనన 2022 పేరిట ఇటీవల చర్చలు జరిపింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న నైపుణ్య శిక్షణకు ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ టిఎస్ఎస్‌సి హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు టాస్క్‌తో రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో టిఎస్ఎస్‌సి ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 5జితో పాటు ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల నైపుణ్య శిక్షణపై కూడా దృష్టి కేంద్రీకరించనుంది. శిక్షణ ఇవ్వడం, అనంతరం సర్టిఫికెట్ల జారీ టిఎస్ఎస్‌సి ద్వారా జరుగుతుంది. యువత ఎక్కువ సంఖ్యలో ఆసక్తి కనబరుస్తున్నందు వల్ల హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు టిఎస్ఎస్‌సి వెల్లడించింది. హైదరాబాద్ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ 5జి సాంకేతికతతో పాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందుబాటులోకి తేవడంలో క్రియాశీల పాత్ర పోషించనుంది. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తున్న 4జి టెక్నాలజీ కంటే కొత్తగా వస్తున్న 5జి టెక్నాలజీ వంద రెట్లు వేగంగా పనిచేస్తుంది. అందువల్ల కొత్తగా అందుబాటులోకి వచ్చే ఉద్యోగాల్లో నైపుణ్య శిక్షణ కీలకంగా మారనుంది. దీంతో ఇప్పటికే పలు సంస్థలు 5జి టెక్నాలజీతో ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీలపై తమ ఉద్యోగులకు శిక్షణనిస్తున్నాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 91 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 113 |
| విత్ స్కిన్ | (with skin) | 164 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 186 |

# స్థిరంగా పెట్రోడీజిల్ ధరలు



**ముంబై, ఆగస్టు 22:** చమురు మార్కెటింగ్ సంస్థలు ఆగస్టు 22 సోమవారం కొత్త పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేశాయి. పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, లీటరు డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.97.28గా ఉండగా, కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, లీటరు పెట్రోల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.94.24గా నమోదయ్యాయి. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.97.82, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48గా ఉండగా, 98.27రూపాయలుగా నమోదయ్యాయి.

# ధమానీకే ఝున్‌ఝున్‌వాలా ట్రస్ట్ బాధ్యతలు !

**ముంబై, ఆగస్టు 22:** ప్రముఖ పెట్టుబడిదారుడు, బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా ఆకస్మిక మరణం తర్వాత ఆయన పెట్టుబడుల నిర్వహణ, ట్రస్ట్‌కు ఎవరు నాయకత్వం వహిస్తారనే దానిపై మార్కెట్ వర్గాల్లో పెద్ద చర్చే నడిచింది. అయితే మనీ కంట్రోల్ రిపోర్ట్ ప్రకారం ఝున్‌ఝున్ వాలా విశ్వసనీయ మిత్రుడు, గురువు, డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ ఝున్‌ఝున్‌వాలా ఎస్టేట్‌కు ప్రధాన ట్రస్టీగా వహిస్తారు. ఝున్‌ఝున్‌వాలా ప్రస్తుత పెట్టుబడులపై దమానీనే తుది నిర్ణయం తీసుకుంటారు. ఇతర విశ్వసనీయ కల్‌ప్రజ్ ధరంషి అమల్ పారిఖ్ ఇతర ట్రస్టీలుగా ఉంటారు. ఝున్‌ఝున్ వాలా తన గురువుగా ఆర్‌కె దమానీని ఎప్పుడూ ప్రశంసిస్తూ ఉండేవారు. తన తండ్రి, టాటాస్, విన్‌స్టన్ చర్చిల్, జార్జ్ సోరోస్, రాధాకిషన్ దమానీ ఈ ఐదురుగు తనకు రోల్ మోడల్స్ అనీ, వారి నుంచి స్ఫూర్తి పొందానని పలు ఇంటర్వ్యూలలో ఝున్‌ఝున్‌వాలా గుర్తు చేసుకునే వారు. అందుకే విభిన్నమైన వ్యక్తిత్వాలతో, దలాల్ స్ట్రీల్‌లో ఈ రెండు బిగ్‌బుల్స్ మధ్య ఫ్రెండిషిప్‌ని బాలీవుడ్ మూవీ షోలే లోని జై–వీరూలతో ఎక్కువగా పోలుస్తారు అభిమానులు. ఝున్‌ఝున్ వాలా సన్నిహిత వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, గత ఎనిమిది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ప్రతీ విషయాన్ని పక్కాగా ప్లాన్ చేసుకున్నారు.



# డ్రీమ్‌ఫోక్స్ ఐపిఒకు రెడీ

**ముంబై, ఆగస్టు 22:** ఎయిర్‌పోర్ట్ లాంజ్ సేవలను అందిస్తున్న అతిపెద్ద అగ్రిగేటర్ డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 24 నుంచి ప్రారంభం కానుంది. షేరు ధర రూ.308 నుంచి రూ.326 మధ్యలో ఉండనుంది. సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 24 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ ప్రక్రియ ఆగస్టు 23 నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ 1.72 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్‌కింద అందుబాటులో ఉండనున్నాయి. కేటాయించిన షేర్లు సెప్టెంబర్ 5వ తేదీన దరఖాస్తుదారుల డీమ్యాట్ ఖాతాలకు జమ అవుతాయని, సెప్టెంబర్ 6న కంపెనీ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అవుతుందని సంస్థ భావిస్తోంది. ఈ ఇష్యూకి ఈక్విరస్ కేపిటల్, మోతీలాల్ ఓస్వాల్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ సబ్‌స్క్రిప్షన్ గురువారం ముగిసిన విషయం విదితమే.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఐదు వారాల పాటు లాభాల్లో కొనసాగిన సూచీలు శుక్రవారం బ్రేక్ పడిన విషయం విదితమే. అక్కడి నుంచి మార్కెట్లపై బేర్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఉదయం నుంచీ మార్కెట్లకు ఏ దశలోనూ మద్దతు లభించలేదు. ఓ దశలో 900 పాయింట్లకుపైగా నష్టపోయి సెన్సెక్స్ 59వేల కీలక మైలురాయిని చేజార్చుకుంది. నిఫ్టీ కూడా 17,600 దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 872.28 పాయింట్లు నష్టపోయి 58,773.87 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 267.75 పాయింట్లు దిగజారి 17,490.70పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, హీరోమోటో కార్ప్, కోటక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యుపిఎల్, విప్రో, అపోలో హాస్పిటల్స్, అల్ట్రాటెల్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా కన్జూమర్, ఐటిసి, కోల్ ఇండియా, బ్రిటానియా, నెస్లే వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారకంలో రూపాయి విలువ రూ.12పైసలు క్షీణించి 79.87 రూపాయల వద్ద ముగిసింది.



# వాణిజ్యం

## 'జొమాటో ప్రో' మెంబర్ షిప్ నిలిపివేత..

**ముంబై, ఆగస్టు 22:** జొమాటో యూజర్లకు షాక్ ఇచ్చింది. డిస్కౌంట్స్‌తో కూడిన ప్రో మెంబర్ షిప్ కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. కొంతకాలం క్రితం జొమాటో ప్రో ప్లస్ నిలిపివేస్తున్నట్లుగానే ఇది కూడా కనిపిస్తోంది. జొమాటో ప్రో సభ్యులు జొమాటో యాప్‌పై అదనంగా డిస్కౌంట్స్ పొందడానికి అవకాశం ఉంటుంది. డెలివరీ చార్జీ కూడా ఉండదు. జొమాటో ప్రో సభ్యత్వం ముగిసి, రెన్యువల్ చేసుకోవాలని అనుకుంటున్న వారికి ఒక సందేశం వస్తోంది. జొమాటో ప్రో కార్యక్రమంలో భాగమైనందుకు ధన్యవాదాలు. సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడం కుదరదు. నూతన, మరింత మెరుగైన పథకంపై పనిచేస్తున్నాం అని సందేశం వస్తోంది. జొమాటో కొత్తగా మరింత ఆకర్షణీయమైన పథకాన్ని తీసుకువచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. మా కస్టమర్లు, రెస్టారెంట్ భాగస్వాములతో కలిసి ఓ కొత్త కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. కనుక జొమాటో ప్రో, జొమాటో ప్రో ప్లస్‌సభ్యులను పునరుద్ధరించడం లేదు. ప్రస్తుత సబ్‌స్క్రిప్షన్ ముగిసేవరకు వారికి ప్రయోజనాలు కొనసాగుతాయి అని జొమాటో అధికార ప్రతినిధి తెలిపారు.

## మార్కెట్‌లోకి రియల్‌మీ కొత్త ప్రొడక్ట్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** రియల్ రోజురోజుకు సరికొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తోంది. ఈ తరుణంలో రియల్ మీ 9ఐ 5జి మరియు రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100ని విడుదల చేసింది. ఒక పక్క రియల్ మీ 9ఐ 5జి అనేది లేజర్ లైట్ డిజైన్‌ని ఫీచర్ చేసింది. అది మీడియా టెక్ డిమెన్సిటీ 810 5జి చిప్సెట్, రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100 అనేవి రియల్ మీ యొక్క అత్యంత సరసమైన స్టెమ్ డిజైన్ ఉన్న టిడబ్ల్యూఎస్ ని పరిచయం చేసింది. రియల్ మీ 9ఐ 5జి అనేది ఆల్ట్రా స్లిమ్ 5జి స్మార్ట్‌ఫోన్ 8.1 ఎంఎం బాడీ ఉంటుంది. అది కేవలం 187 గ్రాముల బరువు ఉంటుంది. ఇది భారీ 5000ఎంఎహెచ్ బ్యాటరీతో కలిసి ఉంటుంది. దానితో పాటు అద్భుతమైన శక్తిని పొదుపు చేసే మోడ్, 50ఎంపి ఎఐ ట్రిపుల్ కెమెరాతో పాటు ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద సెన్సార్ సైజ్ ఉంటుంది. 50ఎంపి ఆల్ట్రా హెచ్‌డి ప్రాథమిక, కెమేరా, నిలువాటి లెన్స్, 4 సెంటీమీటర్ల మ్యాక్రో లెన్స్ ఉంటాయి. ఇకపోతే రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100 మొత్తం 28 గంటల ప్లే బ్యాక్ సమయాన్ని అందిస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No.38,39 Industrial Estate, Ramanjaneyapuram, Kadapa,YSR Dist.516004. Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 64846/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.